



# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 11 సంచిక : 185 పేజీలు :12 సంపాదకులు : గంట్యాడ అప్పారావు ప్రచురణ : ఒంగోలు మంగళవారం 11 మార్చి 2025 వెల : 5/-రూ॥

VOLUME :11 ISSUE : 185 PAGES :12 EDITOR : GANTYADA APPARAO PUBLISHED :ONGOLE TUE 11 MARCH 2025 PRICE : 5/- RS

Simultaneously Published form Ongole, Kakinada,Visakhapatnam, Circulated by Srikakulam,Vizianagaram, Eluru,Vijayawada,Guntur, Nelloru,Chittur,YSR Kadapa, Kurnool, Anantapur



# ఉచిత ఎలక్ట్రిక్ బస్సులు ప్రారంభించిన మంత్రి నారా లోకేశ్

- నారా లోకేశ్ చొరవతో మంగళగిరికి రెండు ఎలక్ట్రిక్ బస్సులు
- సీఎస్ఆర్ నిధుల కింద బస్సులు అందించిన మేఘా ఇంజినీరింగ్
- ఎయిమ్స్ కు ఒకటి, లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి మరొకటి



పెన్ పవర్ డెస్క్:మంగళగిరి నియోజకవర్గ పరిధిలో ఉచిత ఎలక్ట్రిక్ బస్సు సేవలను రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ నేడు ఉండవల్లి నివాసంలో జెండా ఊపి ప్రారంభించారు. సుదూర ప్రాంతాల నుంచి ఎయిమ్స్ హాస్పిటల్, పానకాల లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి వచ్చే ప్రజలు రాకపోకలకు ఇబ్బంది పడుతున్న విషయం మంత్రి లోకేశ్ దృష్టికి వచ్చింది. సీఎస్ఆర్ నిధుల నుంచి బస్సులను సమకూర్చాల్సిందిగా మేఘా ఇంజనీరింగ్ & ఇన్ ఫ్రాస్ట్రక్చర్ (MEIL)ను మంత్రి లోకేశ్ అభ్యర్థించారు. లోకేశ్ విజ్ఞప్తిపై సానుకూలంగా స్పందించిన MEIL ఫౌండేషన్ రూ.2.4 కోట్ల విలువైన రెండు అత్యాధునిక Olectra 7 మీటర్ల ఎలక్ట్రిక్ బస్సులను అందజేసింది. ఈ బస్సుల్లో ఒకటి మంగళగిరి బస్టాండు నుంచి ఎన్ఆర్ఐ జంక్షన్, డీజీపీ ఆఫీసు మీదుగా ఎయిమ్స్ కు నడుస్తుంది. మరొకటి మంగళగిరి బస్టాండు నుంచి ఎన్ఆర్ఐ జంక్షన్ మీదుగా పానకాలస్వామి గుడివరకు నడుస్తుంది. ఎయిమ్స్ కు వెళ్లే బస్సు ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు... పానకాలస్వామి ఆలయానికి వెళ్లే బస్సు ఉదయం 7 నుంచి రాత్రి 8 గంటల వరకు ప్రయాణీకులకు ఉచితంగా సేవలందిస్తుంది. ప్రతి బస్సు 18 మంది ప్రయాణికుల సామర్థ్యంతో సింగిల్ ఛార్జింగ్ తో 150 కి.మీ. వరకు నడుస్తుంది. ఈ బస్సులు డిజిటల్ ఇన్ స్ట్రుమెంట్ ప్యానెళ్లు, ఎలక్ట్రానిక్ హైడ్రాలిక్ పవర్ స్టీరింగ్ (EHPS), రియల్-టైమ్ వెహికల్ ట్రాకింగ్ సిస్టమ్స్ (VTS), రివర్స్ పార్క్ అసిస్ట్ సిస్టమ్స్ (RPAS) వంటి అత్యాధునిక సౌకర్యాలతో భద్రతా ప్రమాణాలు కలిగి ఉంటాయి. ఈ కార్యక్రమంలో ఒలెక్ట్రా గ్రీన్‌టెక్ లిమిటెడ్ ఛైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్ K.V. ప్రదీప్, ఎయిమ్స్ డైరక్టర్ శాంతా సింగ్, డిప్యూటీ డైరక్టర్ శశికాంత్, లక్ష్మీనరసింహస్వామి ఆలయ కార్యనిర్వహణాధికారి ఏ. కోటిరెడ్డి, టీటీడీ బోర్డు మెంబర్ తమ్మిశెట్టి జానకీదేవి, పద్మశాలి కార్పొరేషన్ చైర్మన్ నందం అబద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

## అమరావతిలో భూకేటాయింపులు.. గత విధానాన్నే కొనసాగిస్తాం

- అమరావతిలో సంస్థలకు భూ కేటాయింపులపై మంత్రుల కమిటీ కీలక నిర్ణయాలు
- పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ నేతృత్వంలో మంత్రుల కమిటీ సమావేశం
- అమరావతిలో గతంలో 131 సంస్థలకు భూ కేటాయింపులు
- అందులో 31 సంస్థలకు కేటాయించిన భూములు కొనసాగిస్తామన్న నారాయణ



పెన్ పవర్ డెస్క్:ఏపీ పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ నేతృత్వంలో నేడు మంత్రుల కమిటీ సమావేశమైంది. దీనిపై మంత్రి నారాయణ స్పందిస్తూ... రాజధాని అమరావతిలో సంస్థలకు భూ కేటాయింపులపై నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. గతంలో 131 సంస్థలకు భూ కేటాయింపులు జరిగాయని వెల్లడించారు. అందులో 31 మందికి కేటాయించిన భూములను కొనసాగిస్తామని వివరించారు. రెండు సంస్థలకు కేటాయించిన భూముల

వివరాలు 2లో..

## రూ. 2 లక్షల కోట్ల పన్ను ఎగ్గొట్టిన ఇండియన్స్..

### లోక్ సభ సాక్షిగా వెల్లడైన లెక్కలు..




పెన్ పవర్ డెస్క్:ఈ ఆర్థిక సంవత్సరానికి గాను జనవరి నెల వరకు రూ.1.95 లక్షల కోట్ల పన్ను ఎగవేతలు గుర్తించామని ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి సోమవారం ( మార్చి 10 ) లోక్ సభలో వెల్లడించారు. ఈ ఆర్థిక సంవత్సరానికి గాను జనవరి వరకు.. 25,397 పన్ను ఎగవేత కేసులు నమోదయ్యాయని తెలిపారు మంత్రి. గత ఐదు సంవత్సరాలలో కేంద్ర ప్రభుత్వ అధికారులు గుర్తించిన మొత్తం

వివరాలు 2లో..

## అధికారులు నన్ను ప్రశ్నలతో వేధించారు



- నన్ను కొట్టలేదు కానీ వేధించారన్న రన్యా రావు
- రన్యా రావును వేధింపులకు గురి చేయలేదన్న దర్యాప్తు అధికారి
- వేధించి ఉంటే కోర్టులో పిటిషన్ ఎందుకు వేయలేదని కోర్టు ప్రశ్న

పెన్ పవర్ డెస్క్:డీఆర్ఐ కస్టడీలో తనను అధికారులు ప్రశ్నలతో మానసికంగా వేదనకు గురి చేశారని ప్రముఖ కన్నడ నటి రన్యా రావు తెలిపారు. దుబాయ్ నుండి బంగారాన్ని అక్రమంగా

వివరాలు 2లో..

## శ్రీ చైతన్య కళాశాలల్లో ఐటీ దాడులు



- దేశవ్యాప్తంగా శ్రీ చైతన్య కళాశాలల్లో ఐటీ సోదాలు
- పన్ను ఎగవేత ఆరోపణలపై తనిఖీలు
- నగదు లావాదేవీలపై ఐటీ శాఖ దృష్టి
- ఆంధ్రప్రదేశ్, తెలంగాణతో పాటు ఇతర నగరాల్లో సోదాలు
- కొనసాగనున్న తనిఖీలు

పెన్ పవర్ డెస్క్: దేశవ్యాప్తంగా శ్రీ చైతన్య విద్యాసంస్థల్లో ఆదాయపు పన్ను శాఖ అధికారులు విస్తృత తనిఖీలు చేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలతో పాటు ఢిల్లీ, ముంబై, పూణే, బెంగళూరు నగరాల్లోని శ్రీ చైతన్య కళాశాలల శాఖల్లో ఏకకాలంలో ఈ సోదాలు కొనసా గుతున్నాయి. హైదరాబాద్ కేంద్రంగా కార్యకలాపాలు సాగిస్తున్న ఈ విద్యాసంస్థల్లో అక్రమ లావాదేవీలు జరిగినట్లు ఆరోపణలు రావడంతో ఐటీ అధికారులు

వివరాలు 2లో..

## పిఠాపురం పవన్ కల్యాణ్ అడ్డా... వర్మ వ్యవహారం టీడీపీ అంతర్గత అంశం

- ఎమ్మెల్సీ టికెట్ల కేటాయింపులో వర్మకు నిరాశ
- వర్మ చాలా సీనియర్ రాజకీయవేత్త అన్న నాదెండ్ల
- గత ఎన్నికల్లో పవన్ కు ఎంతో సహకరించారని వెల్లడి
- ఆయనంటే తమకు గౌరవం ఉందని స్పష్టీకరణ
- వర్మకు చెక్ పెట్టేందుకు దొరబాబును పార్టీలోకి తీసుకున్నారన్న వాదన నిజం కాదని వివరణ

వివరాలు 2లో..



## పుష్ప2 లాభాలపై.. హైకోర్టులో పిల్ దాఖలు

- పుష్ప-2 లాభాలను వారికి ఇవ్వాలి: తెలంగాణ హైకోర్టులో పిల్
- రికార్డు స్థాయిలో వసూళ్లు రాబట్టిన పుష్ప-2
- సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం ఆ లాభాలను జానపద కళాకారులకు ఇవ్వాలంటూ పిల్
- పిల్ దాఖలు చేసిన న్యాయవాది నరసింహారావు

పెన్ పవర్ డెస్క్:ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ నటించిన 'పుష్ప 2: ది రూల్' మూవీ ఫుల్ రన్‌లో ప్రపంచవ్యాప్తంగా రూ.1871 కోట్ల గ్రాస్ కలెక్షన్లను దక్కించుకుంది. ఈ క్రమంలో 'పుష్ప2' చిత్రానికి వచ్చిన లాభాలపై

వివరాలు 2లో..




## ఆ పరిస్థితులను అర్థం చేసుకుంటాం

- ఎమ్మెల్సీ దక్కకపోవడంపై ఎస్వీఎస్ఎన్ వర్మ స్పందన
- అసెంబ్లీ ఎన్నికల్లో పవన్ కోసం సీటు త్యాగం చేసిన వర్మ
- ఎమ్మెల్సీ ఖాయమంటూ ప్రచారం
- టీడీపీ ఎమ్మెల్సీ అభ్యర్థుల ప్రకటనతో వర్మకు నిరాశ
- పిఠాపురం టీడీపీ కార్యకర్తలకు సర్దిచెప్పిన వర్మ
- చంద్రబాబు, నారా లోకేశ్ ఆదేశాలే శిరోధార్యమని స్పష్టీకరణ



పెన్ పవర్ డెస్క్:పిఠాపురం అసెంబ్లీ స్థానాన్ని పవన్ కల్యాణ్ కోసం త్యాగం చేసిన టీడీపీ మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మకు ఎమ్మెల్సీ ఖాయమంటూ చాలా కాలంగా ప్రచారం జరుగుతోంది. అయితే, ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ టీడీపీ అభ్యర్థుల జాబితాలో వర్మ పేరు లేదు. ఈ పరిణామంతో వర్మ తీవ్ర అసంతృప్తితో ఉన్నాడంటూ వార్తలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో, వర్మ పిఠాపురంలో కార్యకర్తలతో కీలక సమావేశం నిర్వహించారు. తనకు ఎమ్మెల్సీ దక్కకపోవడంపై కార్యకర్తలకు వివరించారు. టీడీపీతో తన ప్రస్థానం 23 ఏళ్లుగా కొనసాగుతోందని... టీడీపీ చీఫ్, సీఎం చంద్రబాబుతో అనేక అంశాలపై పనిచేశానని తెలిపారు. చంద్రబాబు, నారా లోకేశ్

వివరాలు 2లో..

## దేశంలో మరో రాష్ట్రంలో లిక్కర్ స్కాం

### మాజీ సీఎం ఇంటిపై ఈడీ రైడ్స్

పెన్ పవర్ డెస్క్:ఢిల్లీలో లిక్కర్ స్కాం కథ ముగిసిన వెంటనే ఈడీ ఫోకస్ ఛత్తీస్ గఢ్ పై పడింది. ఛత్తీస్ గఢ్ లో గత ప్రభుత్వ హయాంలో భారీ అవినీతి జరిగిందని ఇప్పటికే విచారణ మొదలు పెట్టిన ఈడీ.. తాజాగా ఆ రాష్ట్ర మాజీ సీఎం భూపేంద్ర భగేల్ ఇంటి తలుపు తట్టింది. లిక్కర్ స్కాం లో ఆయన కుమారుడి

వివరాలు 2లో..



## ఏపీలో నామినేషన్లు దాఖలు చేసిన కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థులు




- ఏపీలో ఐదు ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు
- నామినేషన్లకు నేడు చివరి రోజు
- రిటర్నింగ్ అధికారికి పత్రాలు సమర్పించిన నలుగురు కూటమి అభ్యర్థులు

పెన్ పవర్ డెస్క్:ఏపీలో ఐదు ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు జరగనుండగా, జనసేన అభ్యర్థిగా నాగబాబు ఇప్పటికే నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్లకు చివరి రోజు

వివరాలు 2లో..

## ఆ మాట మాత్రం అడగొద్దు

- పన్నులు తగ్గించాలని కోరవద్దని పరిశ్రమ వర్గాలకు గడ్కరీ సూచన
- పన్నులు తగ్గిస్తే, ఇంకా తగ్గించమని అడుగుతారని వ్యాఖ్య
- పన్నులు తగ్గిస్తే పేదలకు సంక్షేమ పథకాలు అందించడం ఇబ్బంది అవుతుందన్న గడ్కరీ



పెన్ పవర్ డెస్క్:ధనవంతుల నుంచి పన్నులు వసూలు చేసి పేదల అవసరాలకు వినియోగించడమే ప్రభుత్వం దార్శనికత అని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ అన్నారు. జీఎస్టీ,

వివరాలు 2లో..

ఎడిటర్ వ్యూ

# చివరి దశకు కశ్మీర్ వ్యవహారం

కశ్మీర్ వ్యవహారం ఫైనల్ స్టేజ్‌కు చేరుకోబోతుందా..? పరిస్థితులు చూస్తుంటే.. అలాగే కనిపిస్తోంది. త్వరలోనే పాక్ ఆక్రమిత కశ్మీర్‌తో సహా కశ్మీర్ అంశంలో పాకిస్తాన్‌కు భారత్ బుద్ధి చెప్పే తరుణం ఆసన్నమయ్యింది. పాక్ ఆక్యూపైడ్ కశ్మీర్ కేంద్రంగా భారత్‌ను ఇబ్బందిపెట్టడానికి అంతర్జాతీయ వేదికలను పాకిస్తాన్ ఎక్కువగా ఉపయోగిస్తోంది. కశ్మీర్ అంశాన్ని శాంతి చర్చలతో పరిష్కరించాలని పాక్ ప్రధాని ఇటీవల భారత్‌కు పిలుపునిచ్చారు. ఈ తరుణంలో.. అసలు భారత్ ఏమనుకుంటుందో అనే సందేహం పాక్ మెదణ్ని తొలిచేస్తున్నట్లుంది. తాజాగా, భారత విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ లండన్‌లో ఓ కార్యక్రమానికి అటెండ్ అవ్వగా.. అక్కడ ఒక పాకిస్తాన్ జర్నలిస్టు.. మంత్రి జైశంకర్‌ని ఉద్దేశించి ప్రశ్న అడిగారు. అయితే, ఈ ప్రశ్నలో పాక్ జర్నలిస్ట్ విచిత్రమైన వాదన చేశారు. కశ్మీర్‌ను భారత్ చట్టవిరుద్ధంగా ఆక్రమిస్తుందని అన్నారు. అందుకే, కశ్మీరీలు భారత్‌కు వ్యతిరేకంగా ఆందోళనలు చేస్తున్నారని ఆరోపించారు. ఇక, "కశ్మీర్‌పై శాంతి ఒప్పందం కోసం అమెరికా ప్రెసిడెంట్ డొనాల్డ్ ట్రంప్ సహాయం తీసుకుంటారా..? ప్రధాని మోడీ.. ట్రంప్‌కు మంచి స్నేహితుడే కాబట్టి, ఆ దిశాగా ఏదైనా ప్రయత్నాలు జరగొచ్చా..?" అంటూ పాకిస్తాన్ టోన్‌లో సదరు జర్నలిస్ట్ ఆసక్తికర ప్రశ్నను లేవనెత్తారు. అయితే, జర్నలిస్ట్ ఉద్దేశం అర్థమైన మంత్రి జైశంకర్ అంతే స్పష్టంగా ఆన్సర్ ఇచ్చారు. లండన్‌కు చెందిన థింక్ ట్యాంక్ 'చాథమ్ హౌస్'లో జరిగిన ఈ కార్యక్రమంలో.. కశ్మీర్ సమస్యకు పరిష్కారం ఏంటనే అంశంలో మంత్రి జైశంకర్ 'టిట్ ఫర్ ట్యాట్'లా సమాధానం ఇచ్చారు. భారత ప్రభుత్వం ఇప్పటి వరకూ కాశ్మీర్ విషయంలో చాలా మంచి పనులే చేసిందని అన్నారు. అలాగే, కశ్మీర్‌లో ఇప్పటికే చాలా సమస్యలు పరిష్కరించామని తెలిపారు. అందులో మొదటి అడుగు ఆర్టికల్ 370ని తొలగించడమనీ.. కాశ్మీర్‌లో వృద్ధి, ఆర్థిక కార్యకలాపాలు, సామాజిక న్యాయాన్ని పునరుద్ధరించడం రెండవ అడుగనీ.. భారీగా పెరిగిన ఓటింగ్‌తో ఇటీవల ఎన్నికలు నిర్వహించడం మూడవ అడుగని అన్నారు. ఇక, చట్టవిరుద్ధంగా పాకిస్తాన్ ఆక్రమించిన 'కాశ్మీర్‌లోని దొంగిలించిన భాగాన్ని' భారతదేశానికి తిరిగి ఇచ్చిన తర్వాత కాశ్మీర్ సమస్య "పరిష్కరించబడినట్లే" అని జైశంకర్ స్పష్టం చేశారు. జమ్మూ కశ్మీర్, లడఖ్ కేంద్రపాలిత ప్రాంతాలకు సంబంధించిన భారత భూభాగాన్ని పాకిస్తాన్ అక్రమంగా ఆక్రమించుకోవడం మాత్రమే కశ్మీర్ అంశంలో పరిష్కరించాల్సిన ఏకైక సమస్య అని భారత్ పలు సందర్భాల్లో చెప్పింది. జమ్మూ కాశ్మీర్‌లోని దాదాపు 78 వేల చదరపు కిలోమీటర్ల భారత భూభాగాన్ని పాకిస్తాన్ అక్రమంగా ఆక్రమించుకుందన్న మాటను పదే పదే చెబుతోంది. 1994 పార్లమెంటు తీర్మానం కూడా ఏకగ్రీవంగా ఆమోదించారు. ఇందులో భారత్ వైఖరి స్పష్టంగా తెలియజేశారు. "జమ్మూ కశ్మీర్, లడఖ్‌కు సంబంధించినంత వరకూ మొత్తం భూభాగం భారతదేశంలో అంతర్భాగంగా ఉండేవి, ఉన్నాయి, ఉంటాయి అని" పేర్కొన్నారు. అలాగే, "పాకిస్తాన్ చట్టవిరుద్ధంగా, బలవంతంగా ఆక్రమించుకున్న అన్ని ప్రాంతాలను వెంటనే ఖాళీ చేయాలని" ఈ తీర్మానం పిలుపునిచ్చింది. మంత్రి జైశంకర్ లండన్‌లో తాజాగా చేసిన వ్యాఖ్యలకు పాకిస్తాన్ నుండి తీవ్రమైన స్పందన వచ్చింది. పాకిస్తాన్ విదేశాంగ కార్యాలయ ప్రతినిధి షఫ్కత్ అలీ ఖాన్ మాట్లాడుతూ.. "మార్చి 5న భారత విదేశాంగ మంత్రి జమ్మూ కాశ్మీర్‌పై చేసిన వ్యాఖ్యలను పాకిస్తాన్ తిరస్కరిస్తుందని అన్నారు. భారతదేశం గత 77 సంవత్సరాలుగా జమ్మూ కాశ్మీర్‌ను ఆక్రమిస్తుందనీ.. భారత్ ఆక్రమించిన ఆ ప్రాంతంలోని పెద్ద భూభాగాలను ఖాళీ చేయాలని" డిమాండ్ చేశారు. కట్ చేస్తే ఫ్లాష్ బ్యాక్‌లో ఇటీవల.. పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ దీనికి విరుద్ధంగా శాంతి మంత్రం వల్లించారు. కశ్మీర్ అంశం సహా భారత్‌తో ఉన్న అన్ని సమస్యలను సంప్రదింపుల ద్వారా పరిష్కరించుకోవాలని కోరుకుంటున్నట్లు పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ వెల్లడించారు. ఐక్యరాజ్యసమితిలో చేసిన వాగ్దానాలను భారత్ నెరవేర్చి, చర్చలకు ముందుకు రావాలంటూ పిలుపునిచ్చారు. ఫిబ్రవరి ప్రారంభంలో.. "కాశ్మీర్ సంఘీభావ దినోత్సవం" సందర్భంగా పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్ శాసనసభ ప్రత్యేక సమావేశంలో ఈ వ్యాఖ్యలు చేశారు. కశ్మీర్ యావత్తూ భారత భూభాగమని మంత్రి జైశంకర్ చెప్పడం కొత్తేమీ కాదు. పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్ భారతదేశంలో భాగమని? ప్రతి భారతీయ రాజకీయ పార్టీ ఖూఐ భారతదేశానికి తిరిగి వచ్చేలా చర్యలు తీసుకోడానికి కట్టుబడి ఉందని చెప్పారు. ఆ మధ్య, న్యూఢిల్లీలోని ఢిల్లీ విశ్వవిద్యాలయంలో విద్యార్థులతో జరిగిన సంభాషణలో కూడా జైశంకర్ దీన్ని స్పష్టం చేశారు..పాకిస్తాన్ ఆక్రమణలో ఉన్న జమ్మూ కశ్మీర్ భాగాన్ని తిరిగి తీసుకుంటామంటే.. దాన్ని ఎవరు ఆపుతున్నారు? దాన్ని తిరిగి తీసుకోవద్దని కశ్మీర్ ప్రజలు ఎప్పుడైనా చెప్పారా?" అని ముఖ్యమంత్రి రాష్ట్ర అసెంబ్లీలో వెల్లడించారు. కార్గిల్ యుద్ధంలో కూడా భారతదేశానికి పీఓకెను తిరిగి స్వాధీనం చేసుకునే అవకాశం వచ్చిందనీ.. కానీ, అలా చేయడంలో భారత్ ఎందుకు విఫలమైందని అబ్దుల్లా అడిగారు. ఇక, కేంద్రం పీఓకేను తిరిగి స్వాధీనం చేసుకునే క్రమంలోనే.. ప్రస్తుతం చైనా నియంత్రణలో ఉన్న జమ్మూ-కశ్మీర్ భాగాన్ని కూడా తిరిగి స్వాధీనం చేసుకోవాలని ఒమర్ అబ్దుల్లా కోరారు. ఇటీవల చైనాతో భారతదేశ సంబంధం కాస్త మెరుగుపడుతుందని మంత్రి జైశంకర్ వెల్లడించారు. చైనా గురించి, మాట్లాడుతూ? టిబెట్‌లో కైలాస పర్వత తీర్థయాత్ర మార్గం ప్రారంభంతో సహా అక్టోబర్ 2024 నుండి జరిగిన కొన్ని పరిణామాలు చైనా-భారత్ సంబంధాలను మెరుగుపరుస్తున్నాయని అన్నారు. "ప్రపంచంలో రెండు బిలియన్లకు పైగా జనాభా కలిగిన ఏకైక దేశాలుగా చైనాతో మాకు చాలా, చాలా ప్రత్యేకమైన సంబంధం ఉందనీ.. రెండు దేశాల ఆసక్తులను గౌరవించే, సున్నితత్వాలను గుర్తించే, ఇద్దరికీ ఉపయోగకరంగా ఉండే సంబంధాన్ని భారత్ కోరుకుంటుంది" అని అన్నారు. గత దశాబ్ధ కాలంలో భారత్‌కు సరిహద్దు దేశాల వ్యవహారంలో ప్రతికూల పరిస్థితులే ఎదురయ్యాయి. మాల్దీవుల నుండి నేపాల్ వరకూ ఒక రకమైన సమస్య ఉంటే? శ్రీలంక, బంగ్లాదేశ్‌ల నుండీ మరో రకమైన ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఇక, పాకిస్తాన్, చైనాలు సందు దొరికితే భారత్ భూభాగాన్ని ఆక్రమించుకోడానికి సరంజామాలు రెడీ చేసుకుంటూనే ఉన్నాయి. ఆర్థికంగా భారత్ పరుగులు పెడుతుంటే? రక్షణ రంగంలో అభివృద్ధి సాధిస్తుంటే? ఇంకోవైపు నుండీ? చైనా సహాయంతో పాకిస్తాన్ రెచ్చిపోతూనే ఉంది. చైనా నుండి భారీగా ఆయుధాలు కొనుగోలు చేస్తూ భారత్‌నే ఛాలెంజ్ చేస్తోంది. ఇలాంటి పరిస్థితుల్లో భారత్ మాటలు చెప్పడాన్ని దాటి ఏదైనా చేయాలనే కామెంట్లు ఎప్పటి నుండో వినిపిస్తున్నాయి. మరి, భారత్ దీనికి పరిష్కారం ఎలా సాధిస్తుందో చూడాలి.

# రూ. 2 లక్షల కోట్ల పన్ను ఎగ్గొట్టిన ఇండియన్స్..

- మొదటి పేజీ తరువాయి
జీఎస్టీ ఎగవేత కేసుల సంఖ్య 86,711గా ఉందని.. వీటి మొత్తం విలువ రూ.6.79 లక్షల కోట్లకు పైగా ఉందని తెలిపారు మంత్రి. ఈ ఆర్థిక సంవత్సరంలో (జనవరి 2025 వరకు), నమోదైన ఎగవేత కేసుల సంఖ్య 25,397 కాగా.. మొత్తం విలువ రూ.1,94,938 కోట్లుగా ఉందని తెలిపారు మంత్రి. అదే సమయంలో, పన్ను ఎగవేత కేసులలో రూ.21,520 కోట్ల వాలంటరీ డిపాజిట్ అయ్యిందని తెలిపారు. 2024 - 25 ఆర్థిక సంవత్సరంలో మొత్తం ఐటీసీ మోసాల కేసులు 13,018 కాగా.. వీటి మొత్తం విలువ రూ.46,472 కోట్లుగా ఉందని తెలుస్తోంది. వీటిలో రూ.2,211 కోట్ల వాలంటరీ డిపాజిట్ జరిగిందని తెలిపారు మంత్రి పంకజ్ చౌదరి. జీఎస్టీ ఇన్వెస్టిగేషన్ వింగ్ డేటా ప్రకారం, 2023-24 ఆర్థిక సంవత్సరంలో, 20,582 ఎగవేత కేసులు నమోదు కాగా.. వీటి మొత్తం విలువ రూ.2.30 లక్షల కోట్లు అని తెలుస్తోంది. 2022-23 ఆర్థిక సంవత్సరంలో జీఎస్టీ ఎగవేత విలువ రూ. 1.32 లక్షల కోట్లు కాగా.. 2021-22లో రూ. 73,238 కోట్లు, 2020-21లో రూ. 49,384 కోట్లు ఉన్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో జీఎస్టీ పన్ను ఎగవేతలు నివారించడానికి కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు మంత్రి పంకజ్ చౌదరి.

# అధికారులు నన్ను ప్రశ్నలతో వేధించారు

- మొదటి పేజీ తరువాయి
తరలిస్తూ రన్యా రావు అరెస్టయిన విషయం తెలిసిందే. ఈ కేసుకు సంబంధించి బెంగళూరు కోర్టులో విచారణ జరిగింది. డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ (డీఆర్ఐ) అధికారులు కస్టడీలో తనను మాటలతో వేధించారని ఆమె కోర్టుకు తెలిపారు. తనను కొట్టలేదని, కానీ బెదిరించారని తెలిపారు. దీంతో తాను మానసికంగా వేదనకు గురయ్యానని చెప్పారు.
కస్టడీలో రన్యా రావును ఏ రకంగానూ వేధింపులకు గురి చేయలేదని దర్యాప్తు అధికారి కోర్టుకు తెలిపారు. తాము అడిగిన ప్రశ్నలకు ఆమె సమాధానం ఇవ్వడం లేదని, మౌనంగా ఉంటున్నారని చెప్పారు. ఆధారాలు చూపించి అడిగినా, సమాధానం రావడం లేదని తెలిపారు. రన్యా రావు కోర్టు వద్దకు రాగానే ఏం మాట్లాడాలో తన న్యాయవాదులు చెప్పారని, దర్యాప్తు ప్రక్రియను తాము రికార్డు చేశామని కోర్టుకు తెలిపారు. మాటలతో వేధించిన అంశంపై మీ న్యాయవాదులు పిటిషన్ ఎందుకు వేయలేదని కోర్టు రన్యా రావును ప్రశ్నించింది.
దర్యాప్తుకు తాను సహకరిస్తున్నానని, కానీ గుర్తు తెలియని ప్రాంతానికి తీసుకువెళ్లి పేపర్లపై సంతకాలు చేయమని ఒత్తిడి చేస్తున్నారని రన్యా రావు వాపోయారు. భయపడాల్సిన అవసరం లేదని, ఏమైనా ఆందోళనలు ఉంటే మీ లాయర్లతో చెప్పి పిటిషన్ వేయవచ్చునని సూచించారు. విచారణ అనంతరం రన్యా రావుకు 14 రోజుల జ్యుడీషియల్ కస్టడీని విధించారు.

# పుష్ప2 లాభాలపై.. హైకోర్టులో పిల్ దాఖలు

- మొదటి పేజీ తరువాయి
తెలంగాణ హైకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం (పిల్) దాఖలైంది.
న్యాయవాది నరసింహారావు ఈ పిల్ దాఖలు చేశారు. బెనిఫిట్ షోలు, టికెట్ ధరల పెంపు వల్ల.. పుష్ప2 మూవీకి భారీగా ఆదాయం వచ్చిందని.. ఆ డబ్బుని చిన్న చిత్రాల బడ్జెట్ రాయితీకి వినియోగించాలని పేర్కొన్నారు.
అలాగే, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం.. జానపద కళాకారుల సంక్షేమానికి (పింఛను కోసం) పుష్ప 2కు వచ్చిన లాభాలను కేటాయించాలని న్యాయవాది నరసింహారావు తెలిపారు. బెనిఫిట్ షో, టికెట్ ధరలు పెంపునకు హోంశాఖ ప్రత్యేక అనుమతివ్వడానికి గల కారణాలేంటో చెప్పలేదని న్యాయస్థానానికి వివరించారు.
దాంతో ఇప్పటికే బెనిఫిట్ షోలు, టికెట్ల వసూలు ముగిసింది కదా అని హైకోర్టు సీజే ప్రశ్నించారు. దానికి సమాధానంగా హోంశాఖ ప్రత్యేక ఉత్తర్వులు ఇవ్వడం వల్ల పుష్ప 2కి వచ్చిన లాభం గురించే, పిటీషన్ దాఖలు చేశామని న్యాయవాది వెల్లడించారు. అయితే, అందుకు తగిన సుప్రీంకోర్టు తీర్పు కాపీని సమర్పించాలని ఆదేశిస్తూ.. విచారణ 2 వారాలకు వాయిదా వేశారు హైకోర్టు సీజే.

# ఆ మాట మాత్రం అడగొద్దు

- మొదటి పేజీ తరువాయి
ఇతర పన్నులు తగ్గించాలని కోరవద్దని ఆయన పరిశ్రమ వర్గాలకు సూచించారు. అలా తగ్గిస్తే మరింత తగ్గించమని కోరతారని, ఇది మనుషుల తత్వమని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. కాబట్టి పన్నులు తగ్గించాలని కోరవద్దని ఆయన అన్నారు. పేదల సంక్షేమం కోసం పథకాలను అమలు చేయడానికి ప్రభుత్వానికి నిధులు అవసరమని వ్యాఖ్యానించారు. పన్నులు తగ్గించాలని తాము ప్రయత్నిస్తున్నప్పటికీ సాధ్యం కావడం లేదని తెలిపారు. పన్నులు తగ్గిస్తే సంక్షేమ పథకాలు అందించడం ఇబ్బందికరంగా మారుతుందని అన్నారు. దేశంలో లాజిస్టిక్స్ ఖర్చు రెండేళ్లలో తొమ్మిది శాతానికి తగ్గుతుందని పరిశ్రమ వర్గాలకు మంత్రి హామీ ఇచ్చారు.
లాజిస్టిక్స్ ఖర్చు చైనాలో 8 శాతం కాగా, అమెరికా, ఐరోపా దేశాల్లో 12 శాతంగా
ఉందని తెలిపారు. మూలధన పెట్టుబడులను పెంచడం ద్వారా భవిష్యత్తులో దేశంలో మరిన్ని ఉద్యోగాలను సృష్టించవచ్చని వ్యాఖ్యానించారు. భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా మార్చడానికి దిగుమతులను తగ్గించి ఎగుమతులను పెంచాల్సి ఉందని ఆయన అన్నారు.

# దేశంలో మరో రాష్ట్రంలో లిక్కర్ స్కాం

- మొదటి పేజీ తరువాయి
పాత్రపై ఎన్ ఫోర్స్ మెంట్ అధికారులు విచారణకు రంగం సిద్ధం చేశారు. మాజీ సీఎం కుమారుడు చైతన్య లిక్కర్ స్కాంకు పాల్పడ్డాడని, దాదాపు రూ.2161 కోట్ల రూపాయల ఫ్రాడ్ చేశారని ఈడీ ఆరోపిస్తోంది. మొత్తం 4 వేల కోట్ల రూపాయల స్కాం జరిగినట్లు ఈడీ విచారణకు బయలుదేరారు. అందులో భాగంగా సోమవారం (మార్చి 10) దుర్గ్ జిల్లాలోని 14 స్థలలలో సోదాలకు దిగారు అధికారులు. మాజీ సీఎం భూపేష్ భగేల్, ఆయన కుమారుడు చైతన్యతో పాటు కీలక నేతల, అనుమానితుల ఇళ్లపై సోదాలకు దిగారు ఈడీ అధికారులు.
ఈడీ అధికారుల సోదాలపై మాజీ సీఎం కార్యాలయం ఎక్స్ లో ప్రకటన చేసింది. గత ఏడేండ్లుగా తప్పుడు కేసులు పెట్టాలని చేసిన ప్రయత్నాలు కోర్టులో నిలవలేదు. తాజాగా మాజీ సీఎం, ఇతర నాయకుల ఇళ్లపై సోదాలు దిగారని.. తప్పుడు కేసులతో కాంగ్రెస్ ను నిర్వీర్యం చేయాలని చూస్తే అది ఎప్పటికీ జరగదని ప్రకటనలో పేర్కొన్నారు. ఎక్సైజ్ శాఖ మాజీ మంత్రి కవాసి లక్మా అరెస్టుకు నెల రోజుల తర్వాత మాజీ సీఎం కుటుంబంపై ఈడీ రైడ్స్ కు దిగడం చర్చనీయంగా మారింది. లక్మాను జనవరిలో అరెస్టు చేశారు. భగేల్ తో పాటు ఆయన కుటుంబ సభ్యులు, ఆయన సన్నిహితులపై రైడ్స్ నిర్వహిస్తున్నామని, లిక్కర్ స్కాం జరిగినట్లు ఆధారాలు ఉన్నట్లు ఈడీ అధికారి ఒకరు తెలిపారు. రాష్ట్రంలో లిక్కర్ పాలసీ, సేకరణ విధానం సక్రమంగా లేదని, రెండు కంపెనీలు 2018లో హైకోర్టులో పిటిషన్ వేశాయి. దీంతో 2023లో ఈడీ విచారణ ప్రారంభించింది. ఈ వ్యవహారంలో 3 డిస్టిల్లరీ కంపెనీలు, ముగ్గురు డిస్టిబ్యూటర్లు, కొంతమంది ప్రభుత్వ అధికారుల మధ్య జరిగిన ఒప్పందంతో సుమారు రూ.3,800 కోట్లు ప్రభుత్వానికి కష్టం వాటిల్లిందని ఈడీ పేర్కొంది. అయితే ఇందులో మాజీ ముఖ్యమంత్రి భూపేంద్ర భగేల్ తనయుడు చైతన్య పాత్ర కీలకంగా ఉందని ఈడీ అధికారులు అనుమానిస్తున్నారు. అందులో భాగంగా ఇవాళ మాజీ సీఎం ఇళ్లు, సన్నిహితుల ఇళ్లలో సోదాలకు దిగారు.

# శ్రీ చైతన్య కళాశాలల్లో ఐటీ దాడులు

- మొదటి పేజీ తరువాయి
ఈ తనిఖీలు చేపట్టారు. విద్యార్థుల నుంచి నగదు రూపంలో ఫీజులు వసూలు చేసి పన్ను ఎగవేతకు పాల్పడినట్లు శ్రీ చైతన్య విద్యా సంస్థలపై అభియోగాలు ఉన్నాయి. మాదాపూర్‌లోని అయ్యప్ప సొసైటీలో ఉన్న శ్రీ చైతన్య కళాశాల ప్రధాన కార్యాలయంలో కార్పొరేట్ వ్యవహారాలు, విద్యార్థులకు సంబంధించిన లావాదేవీలు జరుగుతున్నాయని సమాచారం. ఇక్కడ సుమారు 20 మంది ఐటీ అధికారులు సోదాలు నిర్వహిస్తున్నారు. సిబ్బంది సహకారంతో అధికారులు గతంలో ఐటీ శాఖకు సమర్పించిన రిటర్న్లను పరిశీలిస్తున్నారు. ఈ సోదాలు ఈరోజుతో పాటు రేపు కూడా కొనసాగే అవకాశం ఉంది. విద్యార్థుల నుంచి నిర్దేశించిన ఫీజులను ఆన్‌లైన్‌లో వసూలు చేయడానికి ఒక సాఫ్ట్‌వేర్‌ను, పన్ను ఎగవేతకు మరో సాఫ్ట్‌వేర్‌ను ఉపయోగిస్తున్నట్లు ఐటీ అధికారులు అనుమానిస్తున్నారు. శ్రీ చైతన్య కళాశాలల్లో విద్యార్థుల నుంచి నగదు రూపంలోనే ఫీజులు వసూలు చేయాలని ఒత్తిడి తెస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. నగదు రూపంలో వసూలు చేసిన ఫీజులను ఐటీ రిటర్న్లలో చూపకుండా పన్ను ఎగవేస్తున్నారని అనుమానిస్తున్నారు. శ్రీ చైతన్య విద్యా సంస్థలు ప్రతి సంవత్సరం విద్యార్థుల నుంచి ఫీజులు, పరీక్ష ఫీజులు, అడ్మిషన్ ఫీజుల రూపంలో వందల కోట్ల రూపాయలు వసూలు చేస్తున్నాయి. ఈ లావాదేవీలు ఎక్కువగా నగదు రూపంలోనే జరుగుతున్నాయని, దీని ద్వారా పన్ను ఎగవేసే అవకాశం ఉందని ఐటీ అధికారులు అనుమానిస్తున్నారు.

## అమరావతిలో భూకేటాయింపులు.. గత విధానాన్నే కొనసాగిస్తాం

- మొదటి పేజీ తరువాయి
లొకేషన్ మార్చామని తెలిపారు. మరో 16 సంస్థలకు కేటాయించిన భూముల లొకేషన్ మార్పు, విస్తరణపై నిర్ణయం తీసుకున్నామని మంత్రి నారాయణ వెల్లడించారు. 13 సంస్థలకు కేటాయించిన భూముల రద్దుకు నిర్ణయించామని అన్నారు. గత ప్రభుత్వం కక్ష సాధింపుతో రాజధాని విషయంలో మూడు ముక్కలాట ఆడిందని నారాయణ విమర్శించారు.

## ఏపీలో నామినేషన్లు దాఖలు చేసిన కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థులు

- మొదటి పేజీ తరువాయి
కావడంతో కూటమికి చెందిన మిగిలి నలుగురు అభ్యర్థులు ఈ మధ్యాహ్నం నామినేషన్లు వేశారు. టీడీపీ అభ్యర్థులు బీదా రవిచంద్ర, కావలి గ్రీష్మ, బీటీ నాయుడు, బీజేపీ అభ్యర్థి సోము వీర్రాజు అసెంబ్లీలో ఎన్నికల రిటర్నింగ్ అధికారికి తమ నామినేషన్ పత్రాలు సమర్పించారు. కాగా, ఏపీలో మార్చి 20న ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికలు జరగనున్నాయి. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరగనుంది. అదే రోజు సాయంత్రం 5 గంటల నుంచి ఓట్ల లెక్కింపు చేపడతారు.

## ఆ పరిస్థితులను అర్థం చేసుకుంటాం

- మొదటి పేజీ తరువాయి
ఆదేశాలే తనకు, తన కుటుంబానికి, పిఠాపురం నియోజకవర్గ టీడీపీ కార్యకర్తలకు శిరోధార్యమని అన్నారు. పార్టీ నిర్ణయానికి కట్టుబడి ఉంటామని వర్మ పేర్కొన్నారు.
రాజకీయాల్లో కొన్ని రకాల ఇబ్బందులు ఉంటాయని... నియోజకవర్గస్థాయిలోనే పదవుల పంపకం అంటే ఎంతో కష్టంతో కూడుకున్న పని అని, అదే రాష్ట్రస్థాయిలో పదవులు పంపకం చేయాలంటే ఎన్ని ఇబ్బందులు ఉంటాయో తనకు తెలుసని అన్నారు. ఆ పరిస్థితులను అర్థం చేసుకున్నానని తెలిపారు.

## పిఠాపురం పవన్ కల్యాణ్ అడ్డా... వర్మ వ్యవహారం టీడీపీ అంతర్గత అంశం

పెన్ పవర్ డెస్క్: పిఠాపురం టీడీపీ మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మకు ఎమ్మెల్సీ టికెట్ దక్కకపోవడం చర్చనీయాంశంగా మారిన నేపథ్యంలో, జనసేన పీఏసీ చైర్మన్, మంత్రి నాదెండ్ల మనోహర్ స్పందించారు. వర్మ గారు చాలా సీనియర్ రాజకీయవేత్త అని వెల్లడించారు. ఆయన కూడా సుదీర్ఘమైన రాజకీయ ప్రయాణం చేశారని, గతంలో ఎన్నో ఇబ్బందులు పడిన విషయం మనందరం చూశామని వివరించారు. అయితే, పదవులు ఎవరికి కేటాయిస్తారనేది ఆయా పార్టీల అధిష్ఠానాలు నిర్ణయం తీసుకుంటాయని నాదెండ్ల స్పష్టం చేశారు. వర్మ విషయం కూడా టీడీపీ అంతర్గత వ్యవహారమని పేర్కొన్నారు. గత ఎన్నికల్లో ఆయన పవన్ కల్యాణ్‌కు ఎంతో సహకరించారని... ఆయనపై తమకు గౌరవం ఉందని, ఆయనకు సముచిత గౌరవం దక్కాలని కోరుకుంటున్నామని తెలిపారు.
పవన్ కల్యాణ్ కూడా... అవకాశం ఉంటే తాను పదవి తీసుకోకుండా ఇతరులకు పదవిని ఇచ్చే వ్యక్తి అని నాదెండ్ల కొనియాడారు.
ఇక పెండెం దొరబాబు ఇటీవల జనసేనలో చేరడంపై ఓ మీడియా ప్రతినిధి అడిగిన ప్రశ్నకు నాదెండ్ల ఆసక్తికర సమాధానం ఇచ్చారు. వర్మకు చెక్ పెట్టడానికే దొరబాబును పార్టీలోకి ఆహ్వానించారా? అని ఆ రిపోర్టర్ ప్రశ్నించగా... అలాంటిదేమీ లేదని నాదెండ్ల మనోహర్ బదులిచ్చారు.
"దొరబాబు గారు ఎన్నికల ముందే పార్టీలోకి వద్దామని అనుకున్నారు. కానీ కొన్ని కారణాల వల్ల రాలేకపోయారు. ఆయన మా కుటుంబంలో ఒకరిగా ఉండే వ్యక్తి... ఎంతో సౌమ్యుడు.... అటువంటి ఆలోచనలేవీ లేవు... చెక్ పెట్టాల్సినంత అవసరం ఏముంది? ఇది పవన్ కల్యాణ్ గారి నియోజకవర్గం... ఇక్కడ ఎవరికి చెక్ పెడతామండీ? కంప్లీట్ గా పిఠాపురం అనేది పవన్ కల్యాణ్ అడ్డా... ఇక దాని గురించి ఆలోచించాల్సిన అవసరంలేదు" అని నాదెండ్ల వివరించారు.

## ఈ అవకాశం ఇచ్చిన ప్రధాని మోదీకి హృదయపూర్వక కృతజ్ఞతలు: సోము వీర్రాజు

**ఏపీలో బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా సోము వీర్రాజుకు చాన్స్**

**ప్రజల సంక్షేమం కోసం, పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తామన్న వీర్రాజు**

**రాష్ట్రంలో బీజేపీ బలోపేతానికి పాటుపడతామని వెల్లడి**



ఏపీలో ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థిగా సోము వీర్రాజు అవకాశం దక్కించుకున్నారు. కూటమి పొత్తులో భాగంగా తమకు లభించిన ఒక ఎమ్మెల్సీ స్థానానికి అభ్యర్థిగా బీజేపీ అధినాయకత్వం సోము వీర్రాజును ప్రకటించింది. ఈ నేపథ్యంలో, పార్టీ అధిష్ఠానానికి సోము వీర్రాజు ధన్యవాదాలు తెలిపారు. "ఏపీ శాసనమండలి ఎన్నికల కోసం నామినేషన్ వేసే అవకాశం కల్పించిన ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్రమంత్రి అమిత్ షా, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, బీజేపీకి హృదయపూర్వక కృతజ్ఞతలు. ఏపీ ప్రజల సంక్షేమం కోసం, పార్టీ ఎదుగుదల కోసం అవిశ్రాంతంగా కృషి చేసేందుకు కట్టుబడి ఉంటాను. పార్టీ కేంద్ర నాయకత్వం మార్గదర్శనంలో ఏపీలో బీజేపీ బలోపేతానికి కృషిని కొనసాగిస్తాం" అని సోము వీర్రాజు వెల్లడించారు.

పెన్ పవర్
ప్రకాశం



# కూటమి కూసాలు కదలాలి

## విద్యార్థులకు మేలు జరగాలి -మార్చి 12న వైకాపా పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఒంగోలులో జరగబోవు యువత పోరును జయప్రదం చేయాలి

## గిద్దలూరు నియోజకవర్గ వైసీపీ ఇంచార్జి కేపీ నాగార్జున రెడ్డి

**గిద్దలూరు పెన్ పవర్ మార్చి 10**

కూటమి ప్రభుత్వ కూసాలు కదిలే రీతిలో యువత పోరును జయప్రదం చేయాలని మార్కాపురం మాజీ ఎమ్మెల్యే, గిద్దలూరు నియోజకవర్గ వైసీపీ ఇంచార్జి కేపీ నాగార్జున రెడ్డి కార్యకర్తలకు, విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల్ని చెల్లించకుండా విద్యార్థులను చదువుకు దూరం చేయాలని చూస్తున్న కూటమి ప్రభుత్వం తక్షణమే కపట నాటకాలు కట్టి పెట్టాలని ఆయన హెచ్చరించారు. లేదంటే విద్యార్థులు తిరగబడడం ద్వారా తలెత్తే పరిణామాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని నాగార్జున రెడ్డి స్పష్టం చేశారు. ఈనెల 12వ తేదీన వైస్సార్సీపీ పార్టీ ఆవిర్భావ దినోత్సవం నాడు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తలపెట్టిన యువత పోరును కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుతూ సోమవారం గిద్దలూరు లోని వైసీపీ కార్యాలయంలో నాగార్జున రెడ్డి ఆధ్వర్యంలో వైసీపీ నేతల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాగార్జున రెడ్డి మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ ఆలస్యం చేయడం వల్ల వారు చదువులు ఆపాల్సి వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. దీని పర్యవసానం సామాన్య, మధ్యతరగతి కుటుంబాలపై తీవ్రమైన ప్రభావం చూపుతుందన్నారు. పిల్లల ఫీజులకు అవసరమైనంత డబ్బులు లేక తల్లిదండ్రులు అప్పులు చేయడం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది మంచి పరిణామం కాదని ఆయన అభిప్రాయపడ్డారు. 2018-19లో అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం బకాయి పెట్టి పోయిన రూ. 1,800 కోట్ల రూపాయలను వైసీపీ ప్రభుత్వమే చెల్లించిన వాస్తవాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. అదే విధంగా 2023-24లో ఎన్నికల కోడ్ కారణంగా ఏర్పడిన బకాయిలు చెల్లించాల్సిన బాధ్యత నుంచి ప్రస్తుత కూటమి ప్రభుత్వం పక్కకు తప్పుకోవడం సమంజసం కాదని ఆయన హితవు పలికారు. ఆ బకాయిలతో కలిపి, ఇప్పటి వరకు రూ. 3,900 కోట్ల రూపాయలను ప్రభుత్వం చెల్లించాల్సి ఉందని కె పి తెలిపారు లక్షల మంది విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు సంబంధించిన ఈ అంశంలో ఇంకా జాప్యం చేయకుండా ఫీజు రీయింబర్స్‌మెంట్, వసతి దీవెన డబ్బులను వెంటనే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఇదే విషయమై మార్చి 12వ తేదీన ఒంగోలులోని కలెక్టర్ కార్యాలయం ముందు డిమాండ్లతో కూడిన వినతి పత్రాలు విద్యార్థులు, వారి తల్లిదండ్రులు కలిసి యువత పోరును జయప్రదం చేయాలని నాగార్జున రెడ్డి పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో నియోజకవర్గ పరిధిలోని ఆరు మండలాల వైసీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# మూతపడిన అంగన్వాడి కేంద్రాలు

## చలో విజయవాడ సమ్మెలో పాల్గొన్న అంగన్వాడీ టీచర్లు. అంగన్వాడి కేంద్రాలకు తాళాలు వేయడంతో ఇబ్బంది పడ్డ చిన్నారులు ,బాలింతలు, గర్భవతులు.

**కొమరోలు పెన్ పవర్ మార్చ్ 10**

కొమరోలు మండలంలోని అంగన్వాడీ కేంద్రాలు సోమవారం మూతపడ్డాయి. దీనితో చిన్నారులు, గర్భవతులు, బాలింతలు అసౌకర్యానికి గురయ్యారు. తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని కోరుతూ, అంగన్వాడీ టీచర్లు సమ్మెబాట పట్టారు. సంఘం నేతల పిలుపు మేరకు సోమవారం చలో విజయవాడ కార్యక్రమంలో పాల్గొనేందుకు అంగన్వాడి టీచర్లు తరలి వెళ్లారు .దీనితో సోమవారం అంగన్వాడీ కేంద్రాలు మూతపడ్డాయి. గత వైసిపి ప్రభుత్వంలో కూడా తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ అనేక పర్యాయాలు వినతి వినతి పత్రాలు సమర్పించామని, అంతేకాక చలో విజయవాడ కార్యక్రమాన్ని కూడా నిర్వహించి అక్కడికి ప్రభుత్వం స్పందించకపోవడంతో సమ్మెబాట పట్టవలసి వచ్చిందని అంగన్వాడి టీచర్లు తెలిపారు .అప్పట్లో ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు కాలేదని, అందువల్ల కూటమి ప్రభుత్వంలోనైనా తమకు న్యాయం జరుగుతుందనే ఆశతో చలో విజయవాడ కార్యక్రమాన్ని తమ సంఘ నేతలు నిర్ణయించారని వారు తెలిపారు. అందువల్ల తాము చలో విజయవాడ కార్యక్రమంలో పాల్గొనేందుకు వెళ్లవలసి రావటంతో ,అంగన్వాడీ కేంద్రాలకు తాళాలు వేయవలసి వచ్చిందని పలువురు అంగన్వాడి కేంద్రాల టీచర్లు తెలిపారు.




# అర్జీల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి

## - జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా





**కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ మార్చి 10**

ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో వచ్చే అర్జీల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి బాధ్యతతో పని చేయాలని జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా, అధికారులను ఆదేశించారు. సోమవారం ఒంగోలు కలెక్టరేట్ లోని మీ కోసం సమావేశ మందిరంలో నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాల క్రిష్ణ, జిల్లా రెవెన్యు అధికారి చిన ఓబులేసు లతో కలసి పాల్గొని ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. వచ్చిన అర్జీలను ఆయా శాఖల అధికారులకు సూచిస్తూ సత్వరం పరిష్కరించేలా ప్రత్యేక శ్రద్ధ చూపాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా మాట్లాడుతూ, ప్రజా సమస్యల పరిష్కార వేది లో వచ్చే అర్జీల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి బాధ్యతతో పని చేయాలన్నారు. ప్రతీ అర్జీకి అర్థవంతమైన సమాధానం ఇస్తూ త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్, అధికారులను ఆదేశించారు. ప్రతీ అర్జీని ఆడిటింగ్ చేయడం జరుగుతుందని, అర్జీల పరిష్కారంలో క్షేత్ర స్థాయిలో అధికారులు సిబ్బందితో సమన్వయం చేసుకుని అర్థవంతమైన సమాధానాలు ఇవ్వాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అందిన అర్జీల పరిష్కార ప్రగతిని ఎప్పటికప్పుడు సమీక్షించడం జరుగుతుందని, అర్జీలు రీ-ఓపెన్ అయినట్లైతే వాటికి గల కారణాలను వివరించాల్సి ఉంటుందన్నారు. గ్రీవెన్స్ లో వచ్చిన అర్జీల పై సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక దృష్టి సారించి సత్వరమే పరిష్కరించేలా చర్యలు చేపట్టాలన్నారు. సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో 237 వినతులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# అసెంబ్లీలో ప్రజావాణి విపించిన ముత్తుముల

## రంగనాయకస్వామి ఆలయ అభివృద్ధికి అటవీ శాఖ అనుమతులివ్వండి

**గిద్దలూరు పెన్ పవర్ మార్చి 10**

రాచర్ల మండలం, నల్లమల అటవీ ప్రాంతంలో వెలసిన స్వయంభుగావెలసిన శ్రీ నెమలిగుండ్ల రంగనాయక స్వామి పవిత్ర పురాతన ఆలయ అభివృద్ధికి అటవీశాఖ అనుమతులు ఇవ్వాలని గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి స్పీకర్ ద్వారా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, అటవీశాఖ మంత్రివర్యులు పవన్ కళ్యాణ్ ని కోరారు. సోమవారం జరిగిన అసెంబ్లీ సమావేశాలలో అశోక్ రెడ్డి మాట్లాడుతూ నెమలిగుండ్ల రంగనాయక స్వామి వారి ఆలయం ఎంతో ప్రాసస్థ్యం ఉన్న పురాతనమైన ఆలయమని, ఇక్కడకు ప్రతి శనివారం, పర్వదినాల్లో వేలాది మంది భక్తులు వస్తుంటారని, ఆలయ ప్రధాన భవనం 2216 యార్డుల విస్తరణలో ఉన్నదని, అందులోనే దార్మిక ఆచారాలు, పూజా విధానాలు, భక్తుల ఆధ్యాత్మిక కార్యక్రమాలు జరుపుకోవలసి వస్తోందని, 1897 మార్చి 7 వ తేదీన ప్రచురితమైన గెజిట్ లో ఆలయ ప్రధాన భవనానికి 6040 యార్డుల స్థలం కేటాయించి ఉన్నారని. ప్రస్తుతం భక్తుల రద్దీ పెరగటం వలన, భక్తులకు అసౌకర్యంగా ఉన్నదని, ఆలయంలో సౌకర్యాల కల్పనకు, సదరు స్థలానికి కొలతలు వేసి మార్కింగ్ వేయాలని అటవీ శాఖ అధికారులను ఎన్ని మార్లు కోరినను మ్యాప్ లభించలేదని, వాయిదా వేస్తూ వచ్చారని. కావున అటవీ శాఖ మంత్రి వెంటనే స్పందించి ఎంతో ప్రాసస్తం కలిగిన శ్రీ నెమలిగుండ్ల రంగనాయక స్వామి వారి ఆలయంలో అభివృద్ధి పనులు చేసుకొనుటకు భక్తులకు సౌకర్యాలు కల్పించుకొనుటకు అటవీశాఖ ద్వారా అనుమతులు ఇప్పించాలని కోరారు. ఈ నెమలి గుండ్ల రంగడు ఈప్రాంత వాసుల ఇలావేల్పు, కొంగుబంగారమని , ఆ ఆలయ అభివృద్ధి ఎంతైనా అవసరమని ప్రతి ఏడాది ఇక్కడ బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతాయని అశోక్ రెడ్డి తెలిపారు . మూడురోజుల పాటుజరిగే ఈ బ్రహోత్సవాలకు మాప్రాంత వాసులే కాకుండా పురుగు ప్రాంతాలనుండి ,ఇతర రాష్ట్రాలనుండి లక్షలాదిగా భక్తులు వస్తారని , కావున ఆలయ అభివృద్ధి అవసమని పేర్కొంటూ అటవీ అనుమతులు మంజూరు అయేలా చూడాలని కోరారు.



## అన్నమయ్య జిల్లా రాయచోటి ఘటనకు నిరసన ర్యాలీ





**దొనకొండ మార్చి 10 పెన్ పవర్**

మండల కేంద్రంలో అంబేద్కర్ బొమ్మ సర్కిల్లో శ్రీ ఆనందాశ్రయంలో ఇటీవల అన్నమయ్య జిల్లా రాయచోటిలో వీరభద్ర స్వామి పారువేట ఊరేగింపు మహోత్సవంపై ఒక వర్గానికి చెందిన వారూ రాళ్లతొదాడి చేయటాన్ని శ్రీ భైరవానంద స్వామి ఖండించారు. మెజార్టీ ప్రజలైన హిందువులపై హిందూ దేవి దేవతలను దూషించడం హిందువుల పండుగలు సందర్భంగా జరిగే ఊరేగింపులకు అటంకాలు కలిగించడం ఆనవాయితుగా మారిందన్నారు. మనం హిందుస్థాన్ లో ఉన్నామా వేరే దేశంలో ఉన్నామా అని అనుమానం ఎత్తమవుతుందనారు. హిందూదేశంలో హిందువులకు రక్షణ కరువైందని దాడి చేసిన వారిని వదిలేసి అన్యాయంగా హిందువులను అరెస్టు చేయటం తగదని ఇప్పటికైనా ప్రభుత్వం హిందువులపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించి హిందువులపై పెట్టిన కేసులను ఎత్తివేయాలని ఇటువంటి దాడులు పునర్వృతం కాకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహించారు ఇర్యాలీలో శ్రీ భైరవానంద స్వామి విశ్వహిందూ పరిషత్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## 12న వైసిపి యువత పోరు

**- పోస్టర్ ఆవిష్కరించిన జెడ్పీ ఛైర్మన్ వెంకాయమ్మ**





**కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు మార్చి 10**

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పిలుపు మేరకు, ఈనెల 12న విద్యార్థుల తల్లిదండ్రులకు మద్దతుగా, విద్యా దీవెన, వసతి దీవెన పథకాలకు నిధులు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ యువత పోరు ధర్నా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ప్రకాశంజిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,దర్శి శాసన సభ్యులు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి తెలిపారు. ఒంగోలు జిల్లా పార్టీ కార్యాలయంలో సోమవారం 'యువత పోరు' పోస్టర్‌ను జిల్లా ప్రజాపరిషత్ ఛైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు నియోజకవర్గ ఇంచార్జ్ చుండూరి రవిబాబు,మాజీ ఎమ్మెల్యే కసుకుర్తి ఆదెన్న, బత్తుల బ్రహ్మానంద రెడ్డి, కుప్పం ప్రసాద్, కె.వి. రమణా రెడ్డి, పిడిసిసి బ్యాంక్ మాజీ చైర్మన్ బన్నీ, జిల్లా యువజన అధ్యక్షులు గొంగటి శ్రీకాంత్ రెడ్డి,జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షులు పల్నాటి రవీంద్ర రెడ్డి, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా సావిత్రిబాయి పూలే గారి 128 వర్థంతి

**యువ ప్రగతి పథం స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో శాఖ గ్రంథాలయంలో**

**గిద్దలూరు పెన్ పవర్ మార్చి 10**

సావిత్రిబాయి పూలే 128 వర్ధంతి కార్యక్రమం గ్రంధాలయంలో సోమవారం ఘనంగా నిర్వహించారు .ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా హాజరై సావిత్రి భాయ్ పూలే చిత్రపటానికి పూల మాలవేసి ఘనంగా నివాలర్పించారు ఈసందర్భం శాఖ గ్రంథాలయ గ్రంధ పాలకురాలు ప్రసన్న కుమారి మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే స్త్రీల విజ్ఞానం కోసం నిరంతరం పోరాటం చేసిన గొప్ప సామాజిక యోదు రాలని చదువులతల్లి సావిత్రిబాయి పూలే అట్టడుగువర్గాల ఆశాజ్యోతి అన్నారు అధ్యక్షులు పగిడి వేణు గోపాల్ మాట్లాడుతు ఉపాధ్యాయురాలుగా విధులు నిర్వర్తిస్తున్న సమయంలో ఎంతో మందికి విజ్ఞానాన్ని అందించిన దివ్య జ్యోతి అన్నారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉపాధ్యాయులు.. బి రామిరెడ్డి యువ ప్రగతి పథం స్వచ్ఛంద సంస్థ సభ్యులు సిద్దయ్య శ్రీనివాసరెడ్డి సమీర్ పాఠకులు పాల్గొన్నారు.



## మురికివాడల సమస్యలపై

# సిపియం యాత్ర బృందం పోరుబాట





**కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు మార్చి 10**

ఒంగోలు శివారు ప్రాంతాలలోని మురికివాడలో పేరుకున్న సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ఒంగోలు నగర సిపిఎం ఆధ్వర్యంలో సోమవారం మురికివాడల ప్రాంతాలను పరిశీలించారు. స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సమస్యలపై తమ నిరసనను వ్యక్తం చేశారు. మోటూరు ఉదయం కాలనీలో పేదలపై ఆర్థిక భారంగా మారిన పెరిగిన కరెంటు చార్జీల బిల్లులు దగ్ధం చేశారు. పోతురాజు కాలువలో నీళ్లు పారుదలకు చెత్త తొలగించి, పూడిక తీయాలని నిరసన వ్యక్తం చేశారు. కరుణా కాలనీలో సామాజిక భవనం నిర్మించాలని, కేశవరాజుకుంట, చినమల్లేశ్వరకాలని, ఉదయంకాలని, బలరాం కాలని, మిలటరీ కాలని, పొనుగుపాటి కాలని, భరత్ కాలని, ఎన్టీఆర్ కాలని, కరుణ కాలని లో సమస్యలు గుర్తించి యాత్ర బృందం ధర్నా నిర్వహించారు. సిపిఎం ప్రజా చైతన్య యాత్రలో భాగంగా మార్చి 10వ తేదీన ఒంగోలు నగరంలోనీ పలు కాలనీలను యాత్ర బృందం పర్యటించింది. ఈ సందర్భంగా ఒంగోలు సిపిఎం నగర కార్యదర్శి చీకటి శ్రీనివాసరావు మాట్లాడుతూ కేశవరాజుకుంట లో సైడ్ కాలువలు లేని కారణంగా ఆ ప్రాంతం మొత్తాన్ని మురుగు ఆక్రమించిందని, కేశవరాజు కుంట నుండి పోతురాజు కాలువ వరకు మెయిన్ డ్రెయిన్ నిర్మించి దానికి కాలనీలోని కాలువలు అనుసంధానం చేయాలని యాత్ర బృందం తరపున ఆయన డిమాండ్ చేశారు. చిన్న మల్లేశ్వర కాలనీ లోని ఎలిమెంటరీ స్కూల్ ఇనుప రేకుల షెడ్డు లో నిర్వహించడం జరుగుతుందని, ప్రహరీ లేదని, ఫ్యాన్లు కూడా తిరగడం లేదని, వేసవి దృష్ట్యా విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని దర్మాకోల్ షీట్ తో సిలింగ్ చేయించాలని కోరారు. నిధులు కేటాయించి శాశ్వత భవనాన్ని నిర్మించాలని డిమాండ్ చేశారు.మోటూరి ఉదయం కాలనీ లో 60 కుటుంబాలు 20 సంవత్సరాల నుండి నివాసం ఉంటున్నారు వారికి రోడ్లు, మంచినీళ్లు ఏర్పాటు చేయాలి, ఇంటి పన్ను వేయాలి, డీకే రికార్డులో వారికి ఇచ్చిన పట్టాను నమోదు చేయాలని డిమాండ్ చేశారు. బలరాం కాలనీ, మిలిటరీ కాలనీ, భరత్ నగర్ లో మురికి కాలువలో పూడిక తీయాలని, దానికి అవుట్ లెట్ లేదని పగలుపూట నీళ్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కరుణా కాలనీ లోని కబేళ స్థలంలో పిచ్చి మొక్కలు తీసివేసి శుభ్రపరిచి ఆ స్థలంలో సామాజిక భవనం నిర్మించాలని డిమాండ్ చేశారు.

యాత్రలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కంకణాల రమాదేవి, కల్పన, నగర పార్టీ నాయకులు జి. రమేష్, తంబి శ్రీనివాసరావు, టీ. మహేష్, హుస్సేన్, జీ, ఆదిలక్ష్మి, వినోద్,సురేష్,విజయమ్మ, టి గోపి తదితరులు పాల్గొన్నారు.

# జనాభా దామాషా మేరకు

## ఎస్సీ వర్గీకరణను అమలు చేయాలి

**- యస్సీ వర్గీకరణకు మూలం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు**

**- ఎంఆర్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు ఉసురుపాటి బ్రహ్మయ్య మాదిగ**



**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ మార్చి 10**

యస్సీ రిజర్వేషన్లు ఏ,బి,సి,డి లుగా వర్గీకరించాలని 1994లో ఉద్యమం ఏర్పడటం జరిగిందని,1996 సంవత్సరంలో చంద్రబాబు ప్రభుత్వం రామచంద్రరాజు కమీషన్ ఏర్పాటు చేశారని, కమీషన్ జనాభా దామాషా ప్రకారం యస్సీలను ఏ,బి,సి,డి లుగా వర్గీకరించాలని నివేదిక సమర్పించడం, రామచంద్రరాజు కమీషన్ ప్రామాణికంగా వర్గీకరణ అమలు కావడం జరిగిందని ఎంఆర్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు ఉసురుపాటి బ్రహ్మయ్య మాదిగ అన్నారు. సోమవారం స్థానిక డా.బి.ఆర్. అంబేద్కర్ భవనంలో బ్రహ్మయ్య మాదిగ విలేఖరుల సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2007లో వేసిన ఉషా మెహరా కమిషన్ జనాభా దామాషా ప్రకారం యస్సీ వర్గీకరణ జరగాలని కేంద్రానికి నివేదిక సమర్పించినదని, ప్రస్తుతం యస్సీ వర్గీకరణను రాష్ట్రాలే అమలు చేసుకోవచ్చని ఆగస్ట్-1,2024న సుప్రీంకోర్టు తీర్పు వెలువడిన తరువాత ఆంధ్రప్రదేశ్లో నియమించిన రాజీవ్ రంజన్ మిశ్రా ఏకసభ్య కమీషను కూడా పై కమీషన్ నివేదికలను దృష్టిలో ఉంచుకొని జనాభా దామాషా ప్రకారం వర్గీకరణ జరపాలని కోరుతూ రాష్ట్ర వ్యాప్తంగా వినతి ప్రతాలు ఇవ్వటం జరిగిందని ఆయన అన్నారు. నాడు యస్సీ జనాభా 1,38,78,078, మాల మాదిగల జనాభా సంఖ్య 1,22,72,853 మంది అని అందులో మాదిగలు 67,02,609, మాలలు 55,70,853 మంది, ఉప కులాలు 1,65,205. మాలలు కన్నా మాదిగలు 11,32,365 మంది ఎక్కువయినా రామచంద్రరాజు కమీషన్ ఆనాటి జనాభా దామాషా ప్రకారం 15 శాతం రిజర్వేషన్లను ఎ1, బి7, సి6, డి1 లుగా కేటాయించడం జరిగిందని తెలిపారు. ఆనాడు ఇదే చంద్రబాబు జిల్లా యూనిట్ వర్గీకరణ అమలుచేసి ఉంటే, ఉమ్మడి రాష్ట్రంలో 23 జిల్లాల్లో 15 జిల్లాల్లో మాదిగలకు 9.11 శాతం వాటా దక్కేదదని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ జనాభా దామాషా ప్రకారం వర్గీకరణకు కట్టుబడిన ప్రభుత్వం నేడు విభజన ఆంధ్రప్రదేశ్లో జిల్లా యూనిట్ అనడం వెనుక ఆంతర్యం ఏమిటో బహిర్గతం చేయాలని బ్రహ్మయ్య కోరారు. నేడు తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం యస్సీ వర్గీకరణ అమలుకోసం వేసిన షమీమ్ అక్తర్ కమీషన్ నివేదికను పరిశీలిస్తే జనాభా దామాషా ప్రకారం బేడబుడగ జంగాల తోపాటు అత్యంత వెనుకబడిన 14 కులాలను కలిపి వారి జనాభా 1,71,625 మందిగా వారికి 1శాతం రిజర్వేషన్ కేటాయించడం జరిగిందని అన్నారు. అలాగే మాదిగలు 32,33,642 కాగా వారితోపాటు మాదిగ ఉప కులాలు 17ను కలిపి వారి జనాభా 32,74,377గా తెలిపి, వారికి 9శాతం రిజర్వేషన్ కేటాయించడం జరిగినదని, మాల, మాల అయ్యవార్లు 15,27,143 మందికాగా, వీరితో ఆది ఆంధ్ర, ఆది ద్రావిడ, మాల సాలె, నేతకాని లతో పాటు 22 కులాలను కలిపి వారి జనాభా 17,71,682 వారికి 5శాతం రిజర్వేషన్లు కేటాయించడం జరిగిందని పేర్కొన్నారు. ప్రస్తుత షమీమ్ అర్ నివేదికను గమనిస్తే తెలంగాణా రాష్ట్రంలో మాదిగ, మాదిగ ఉప కులాలకు 10శాతం రిజర్వేషన్లు దక్కినట్లు మనం గమనించవచ్చని, ఆనాడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో చంద్రబాబు చేసిన వర్గీకరణలో మాకు దక్కింది 7శాతమే కానీ, మేము సామాజిక న్యాయానికి కట్టుబడి అన్ని కులాలకు మేలు జరగాలనే సంకల్పంతో ముందుకు సాగామని అన్నారు. నేడు విభజన ఆంధ్రప్రదేశ్లో యస్సీ జనాభా 84,45,400 అందులో మాలలు 40,43,101 మంది, మాదిగలు 34,68,967 మంది, ఉప కులాలు 9,33,332 మంది ఉన్నారని, వీరి జనాభా దామాషా ప్రకారం మాలలకు 7 శాతం, మాదిగలకు 6శాతం, ఉప కులాలకు 2శాతం వస్తుందని, కానీ నేడు రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రవ్యాప్త జనాభా దామాషా ప్రకారం వర్గీకరణకు తిలోదకాలు ఇచ్చి, నేడు జిల్లా యూనిట్ గా ముందుకు వస్తే, వర్గీకరణ చేసినట్లు చేసి, నాడు నేడు మాదిగలను మభ్యపెట్టినట్లే అని అన్నారు. జిల్లా యూనిట్ ద్వారా వర్గీకరణ చేయాలని చూస్తే, రాజ్యాంగంలోని 371-డి ఆర్టికల్ ను ఉల్లంఘించిన వారు అవుతారని, తద్వారా అనేక రకాల సాంకేతిక సమస్యలు వస్తాయని గుర్తించాలని బ్రహ్మయ్య విజ్ఞప్తి చేశారు, ఏ.పి.లో మాదిగల కంటే, మాలలు ఎక్కువ ఉంటే, వారి వాటా వారికి జనాభా దామాషా ప్రకారం దక్కాలని, మాదిగలు ఎంత ఉంటే అంత వారి వాటా దక్కాల్సిందేనని తెలియజేస్తూ, సామాజిక న్యాయానికి కట్టుబడిన ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ యస్సీల జనాభాకు అనుగుణంగా వారి వారి దామాషా ప్రకారం రాష్ట్ర యూనిట్ వర్గీకరించాలని బ్రహ్మయ్య మాదిగ కోరారు. ఈ సమావేశంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి నాయకులు పాల్గొన్నారు.

## సబ్సిడీ పనిముట్లు ఇప్పిస్తామని రైతులకు మోసం

**- జిల్లా ఎస్పీకి రైతుల ఫిర్యాదు**





**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ మార్చి 10**

జిల్లా ఎస్పీ ఏ.ఆర్ దామోదర్ ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) కె. నాగేశ్వరరావు పోలీస్ అధికారులు సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో "ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమం" (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టమ్) నిర్వహించారు. పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ (మీ కోసం) కార్యక్రమంకు 77 ఫిర్యాదులు అందాయి. ఈ కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదుల్లో కొన్ని.... తనకు, మరికొంత మంది రైతులకు సబ్సిడీ పనిముట్లు ఇప్పిస్తామని దర్శికి చెందిన ఒక వ్యక్తి రూ.16,82,000/- డబ్బులు తీసుకోని రెండు సంవత్సరాలు గడుస్తున్న వస్తువులు కానీ, డబ్బులు ఇవ్వటం లేదని దర్శికి చెందిన రైతులు ఫిర్యాదు చేశారు. తన కుమారుడుకి కరెంటు ఆఫీస్ లో ఉద్యోగం ఇప్పించమని తన వద్ద నుండి ఆరు లక్షల రూపాయలు డబ్బులు ఒంగోలు చెందిన ముగ్గురు వ్యక్తులు తీసుకోని ఉద్యోగం ఇప్పించకపోగా డబ్బులు అడుగుతుంటే బెదిరిస్తున్నారని ఒంగోలు చెందిన ఒక వ్యక్తి ఫిర్యాదు. ఈ కార్యక్రమంలో సింగరాయకొండ సీఐ హాజరత్తయ్య, సిసిఎస్ సీఐ జగదీష్, ఒంగోలు ట్రాఫిక్ సీఐ పాండు రంగారావు, ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఎస్సైలు రజియా సుల్తాన, ప్రభాకర్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి ఉగాది కవి సమ్మేళనం నిర్వహించాలి

**కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు మార్చి 10**

తెలుగు భాషకి, తెలుగు సంస్కృతికి ప్రభుత్వం ప్రాధాన్యమిస్తున్న తరుణంలో ప్రకాశం జిల్లా యంత్రాంగం 30వ తేదీ, విశ్వా వసు తెలుగు నామ సంవత్సర సందర్భంగా జిల్లా స్థాయి కవి సమ్మేళనం నిర్వహించాలని సాహితీవేత్త నెమ్మాని సీతారామమూర్తి ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. గతంలో జిల్లా స్థాయి ఉగాది పురస్కారాలు కూడా ఉండేవని, వాటిని పునరుద్ధరించాలని కోరారు. దీనివల్ల నేటి తరానికి తెలుగు భాష పట్ల మమకారము మక్కువ ఏర్పడుతుందన్నారు.

# విద్యాభివృద్ధితోనే సమాజాభివృద్ధి సాధ్యం

## రాష్ట్ర తెలుగుదేశం కార్యదర్శి భాస్కర్ స్పష్టం





**పొదిలి, పెన్ పవర్ మార్చి 10**

విద్యాభివృద్ధితోనే సమాజాభివృద్ధి అన్ని విధాల సాధ్యపడుతుందని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి గునుపూడి భాస్కర్ చెప్పారు సోమవారం నాడు పట్టణంలోని మాంటిసోరి ఇంగ్లీష్ మీడియం పాఠశాల నూతన భవన ప్రారంభోత్సవం జరిగింది ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో భాస్కర్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించడం ద్వారా ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు మండల విద్యాశాఖ అధికారి ఎం శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత స్థానాలకు చేరుకునేందుకు ప్రాథమిక విద్యతోనే పునాదులు వేసుకోవాలన్నారు క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించి సమాజం గర్వించే ఉత్తమ పౌరులుగా ఎదగాలని, తల్లిదండ్రులు పెట్టుకున్న ఆశలు ఆశయాలను సఫలం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారిడ2 నాగలక్ష్మి, పాఠశాల కరస్పాండెంట్ యు శ్రీనివాసరావు, లక్ష్మీ దంపతులు విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీనారాయణస్వామి ఆదాయం రూ. 1,24,925



**చంద్రశేఖరపురం పెన్ పవర్ మార్చి 10**

మండల పరిధిలోని మిట్టపాలెం లో వెలిసియున్న శ్రీ నారాయణ స్వామి వారికి ఆదివారం భక్తులు నుండి వివిధ రూపాల ద్వారా రూ.1,24,925 ఆదాయం వచ్చినట్లు ఆలయ కార్యనిర్వాహణాధికారి గిరిరాజు నరసింహ బాబు తెలిపారు టికెట్లు అమ్మకం ద్వారా ఆదాయం రూ.57,830/-, లడ్డు ప్రసాదం అమ్మకం ద్వారా ఆదాయం రూ.22,550/- , అన్నదానం విరాళముల ద్వారా ఆదాయం రూ.30,029/- పంచామృత అభిషేకమునకు విరాళముల ద్వారా ఆదాయం రూ.5,516/- ఇతర విరాళముల ద్వారా రూ.9,000 ఆదాయం వచ్చినట్లు తెలిపారు అన్నదానమునకు విరాళం ను బెంగళూరు వాస్తవ్యులు ఎస్ రామచంద్ర పుష్పా రూ.10,001 లు అందజేసినట్లు తెలిపారు.

## మునిసిపల్ స్థలంలోని ఆక్రమణలు తొలగించాలి



**కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు మార్చి 10**

స్థానిక నెల్లూరు బస్టాండ్ లోగల మున్సిపల్ కళాప్రాంగణంలో ఏర్పాటుచేసిన ప్రముఖ రంగస్థల కళాకారులు దివంగత బండారు రామారావు విగ్రహం వద్ద ఆక్రమలు చోటుచేసుకున్నాయని వెంటనే ఆక్రమణలను తొలగించాలని ఒంగోలు మునిసిపల్ అసిస్టెంట్ కమిషనర్ కు శ్రీరామ నాట్యమండలి వ్యవస్థాపక బృందం వినతి పత్రం అందజేశారు. సోమవారం స్థానిక మునిసిపల్ కార్యాలయంలో శ్రీరామ నాట్యమండలి వ్యవస్థాపక బృందం అధ్యక్షులు శ్రీపతి ప్రకాశం అధ్యక్షతన అసిస్టెంట్ కమిషనర్ ను కలిశారు. 1982 లో అప్పటి నుంచి మున్సిపల్ చైర్మన్ రెండు సెంట్లు భూమిని కేటాయించి విగ్రహం చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.బండారు రామారావు విగ్రహ దాత దివంగత మాజీ శాసనసభ్యులు వేమా ఎల్లయ్య విగ్రహాన్ని కూడా ఏర్పాటు చేశామని విగ్రహం చుట్టుపక్కల షాపులు వెలసి ఉన్నాయని వాటిని తొలగించాలని విజ్ఞప్తి చేశారు. సానుకూలంగా స్పందించి త్వరలో చర్యలు తీసుకుంటామని తెలిపారు. మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ ని కలిసిన వారిలో శ్రీరామ నాట్యమండలి ఉపాధ్యక్షులు వేమా శ్రీనివాసరావు,కండే శ్రీనివాసులు,ప్రధాన కార్యదర్శి యాదాల రాజశేఖర్,యు ప్రభుదాసు,మల్లికార్జున, పాలేటి కోటేశ్వరరావు,గడ్డం కృష్ణయ్య,బత్తుల శేషయ్య తదితరులు పాల్గొన్నారు. త్వరలో దివంగత బండారు రామారావు కాంస్య విగ్రహం ఏర్పాటు చేస్తామని శ్రీరామ నాట్యమండలి సభ్యులు తెలిపారు.

## ప్రాంగణ ఎంపికలలో 206 మంది శ్రీ హర్షిణి విద్యార్థులు ఎంపిక




**కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు మార్చి 10**

శ్రీహర్షిణి డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో ప్రాంగణ ఎంపికలు జరిగాయి. ఈ ఎంపికలలో మొత్తం 206 మంది విద్యార్థులు ఎంపికయ్యారు. చెన్నై కు చెందిన సిఎట్ కంపెనీకి 116 మంది విద్యార్థులు ఎంపికయ్యారు. వీరి సంవత్సర వేతనం 2.64 లక్షలు, చెన్నైకు చెందిన వ్యాబ్ కో కంపెనీకి 84 మంది విద్యార్థులు ఎంపికయ్యారు. వీరి సంవత్సర వేతనం 2.16 లక్షలు,ఒంగోలుకు చెందిన చోలాస్ కంపెనీకి ఆరుగురు విద్యార్థులు ఎంపికయ్యారు. వీరి సంవత్సర వేతనం 3 లక్షలు. ఈ సందర్భంగా జరిగిన అభినందన కార్యక్రమంలో కళాశాల చైర్మన్ శ్రీ గోరంట్ల రవికుమార్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం కేవలం డిగ్రీ మాత్రమే కాకుండా డిగ్రీతో పాటు క్యాంపస్ ప్లేస్మెంట్స్ ను కూడా నిర్వహిస్తున్న ఏకైక విద్యాసంస్థ శ్రీ హర్షిణి అని తెలియజేశారు. దీనికి కారణం కళాశాల స్థాపించిన మొదటి సంవత్సరం నుండి కేవలం డిగ్రీ మాత్రమే కాకుండా డిగ్రీ చేరిన విద్యార్థికి కాంపిటేటివ్ ఎగ్జామ్స్ దృష్టిలో ఉంచుకొని క్యాంపస్ ప్లేస్మెంట్స్ కు కావలసిన అర్థమెటిక్, రీజనింగ్, సాఫ్ట్ స్కిల్స్ మొదటి సంవత్సరం నుండి డిగ్రీ విద్యార్థులకు ఉచితంగా నేర్పించడం జరుగుతుంది అని తెలియజేశారు.ఎంపిక కాబడిన విద్యార్థినీ విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు.ఇంకా ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ గోరంట్ల కవిత, ప్రిన్సిపల్ దాది ఆంజనేయులు, పీజీ కోఆర్డినేటర్ శ్రీనివాస రెడ్డి, ఏవో యాంకర్ శ్రీనివాసరావు, క్యాంపస్ ఇంచార్జ్ ధీరేష్ , ఇతర అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది పాల్గొని విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు.

## నల్లమడుగుల పాఠశాల అభివృద్ధికి రూ 40,000 చేయూత

### దాతలను అభినందించిన ఉపాధ్యాయులు




**చంద్రశేఖరపురం పెన్ పవర్ మార్చి 10**

చంద్రశేఖరపురం మండలం నల్లమడుగుల గ్రామం లో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల అభివృద్ధి కొరకు పాతురి వెంకటరెడ్డి సుశీల చేయూత నిచ్చారు ఈ సందర్భంగా నల్లమడుగుల పాఠశాల అభివృద్ధి కోసం టాయిలెట్స్ నిర్వహణ లో భాగంగా ఓవర్ హెడ్ ట్యాంక్ మరియు మోటార్ హ్యాండ్ వాష్ నిర్మాణము కోసం తమ సొంత నిధులు దాదాపు 40 వేల రూపాయల తో ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో భాగంగా వారికి మండల పరిషత్ ఎంఈఓ జె ప్రసాదరావు వారిని అభినందించారు అలాగే గ్రామస్తులు అందరూ కలిసి పాఠశాల అభివృద్ధి కి సహకరించాలని కోరారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు హమ్మద్ ఉపాధ్యాయురాలు అనురాధ సి ఆర్ పి మహేష్ మరియు పాఠశాల సిబ్బంది గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదికకు మూడు అర్జీలు

**భూ సమస్యలు పరిష్కరించాలంటూ**

**అర్జీలు.దాఖలు చేసినా రైతులు.**

**అర్జీలను పరిశీలించి**

**సమస్యల పరిష్కారానికి చర్యలు .**



**కొమరోలు పెన్ పవర్ మార్చి 10.**

రైతులు సమర్పించిన అర్జీలను పరిశీలించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని కొమరోలు తాసిల్దార్ డి భాగ్యలక్ష్మి తెలిపారు.సోమవారం కొమరోలు తాసిల్దార్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక మీకోసం కార్యక్రమానికి మూడు అర్జీలు అందాయని అని ఆమె చెప్పారు. ఎర్రపల్లి గ్రామానికి చెందిన నాగిరెడ్డి వెంకట్ రెడ్డి తన పొలానికి దారి సౌకర్యం కల్పించాలని కోరుతూ అర్జీ అందజేశారు .దద్దవాడ గ్రామానికి చెందిన బైళ్ల చంద్రశేఖర్ తనకు అలసందలపల్లి గ్రామంలో పొలమున్నదని ఆ పొలానికి పట్టా పాస్ పుస్తకాలు మంజూరు చేయాలని అర్జీ సమర్పించారు. రాజుపాలెం గ్రామానికి చెందిన బివి నారాయణరెడ్డి తన పొలాన్ని ఆన్లైన్ చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. మూడు అర్జీలను పరిశీలించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తాసిల్దార్ చెప్పారు. ఆ కార్యక్రమంలో ఎంపీడీవో సయ్యద్ మస్తాన్ వలి, హౌసింగ్ ఏఈ జీ కృష్ణారెడ్డి, విద్యుత్ శాఖ లైన్ ఇన్స్పెక్టర్ ఖాదర్ బాషా, వ్యవసాయ శాఖ అధికారిని రాజశ్రీ తో పాటు పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

## త్వరలోనే పశ్చిమ ప్రకాశంలో పేదలకు నాణ్యమైన ఉచిత వైద్య సేవలు అందించాలి




**గిద్దలూరు పెన్ పవర్ మార్చి 10**

గిద్దలూరు మండలం సంజీవ రావు పేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మెడికల్ ఆఫీసర్ విధులు నిర్వహిస్తున్న డాక్టర్ షేక్ .సుమయ కు మాస్టర్ ఆఫ్ సర్జరీ ( ప్రసూతి – గైనకాలజీ) విభాగంలో ఉన్నత చదువులు చదవడానికి వెళ్తున్న సందర్భంగా మహిళ దినోత్సవంను పురస్కరించుకొని ఆమెను గిద్దలూరు శాసన సభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి డాక్టర్ ను అభినందించారు. ఈ సందర్భంగా గతంలో మండలంలో వైద్యరంగంలో ఆమె చేసిన సేవలు మరువలేనివనికొనియా డారు. పశ్చిమ ప్రకాశం ప్రాంతం చాలా వెనుకబడిందని ఉన్నత చదువులు చదివిన అనంతరం రానున్న కాలంలో పేద మహిళలకు ఉచితంగా నాణ్యమైన వైద్య సేవలు అందించాలని , మహిళలు కుడా అన్ని రంగాలలో ముందుకు దూసుకుని వెళ్తున్నారని ఒకప్పుడు మహిళలు ఇంట్లో నుంచి బయటకు వచ్చే పరిస్థితి కాదు అని ప్రస్తుతం మహిళలందరూ స్వేచ్ఛగా పురుషులతో సమానంగా ఉద్యోగాలు చేసే అవకాశాలు కూడా ఏర్పడ్డాయని ఎదుగుతున్న మహా వృక్షాలు మహిళామూర్తులని ఈ ప్రపంచంలో విజయాలు సాధిస్తున్న ప్రతి మహిళకు నా అభినందనలు ఎమ్మెల్యే అన్నారు.

**డాక్టరమ్మకు మాజీ ఎమ్మెల్యే సాయి కల్పన అభినందనలు**

సంజీవ పేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉన్నటువంటి మెడికల్ ఆఫీసర్ గా విధులు నిర్వహిస్తున్న డాక్టర్.సుమయ మాస్టర్ ఆఫ్ సర్జరీ (ప్రసూతి గైనకాలజీ ) విభాగంలో ఉన్నత చదువు చదవడానికి వెళ్తున్న సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పిడతల సాయి కల్పనా రెడ్డి అభినందలు తెలియజేశారు.

# విగ్రహ ప్రాణ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు

కొమరోలు మండలం ఎడమకల్లు గ్రామంలో గల
కళ్యాణ రామ పట్టాభి రామస్వామి ఆలయ
జీర్ణోద్ధరణ ధ్వజ శిఖర కలశ విగ్రహ
ప్రాణ ప్రతిష్ట మహోత్సవ వేడుకలు.
ఆరవ తేదీ నుంచి 10వ తేదీ వరకు
ఘనంగా నిర్వహించిన వేడుకలు
సోమవారం నిర్వహించిన ధ్వజ శిఖర కలశ విగ్రహ
ప్రాణ ప్రతిష్ట కార్యక్రమాల సందర్భంగా నిర్వహించిన
ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న అన్నా రాంబాబు
కొమరోలు మండల వైసీపీ నేతలు.
మేళతాళాలతో ఘన స్వాగతం పలికిన గ్రామ ప్రజలు
ఆలయనిర్వాహకులు వైసిపి నేతలు కార్యకర్తలు.









**కొమరోలు పెన్ పవర్ మార్చి 10**

కొమరోలు మండలం ఎడమకల్లు గ్రామంలోని కళ్యాణ రామ పట్టాభి రామస్వామి ఆలయ జీర్ణోదారణ ధ్వజ శిఖర కలశ విగ్రహ ప్రాణ ప్రతిష్ట మహోత్సవ వేడుకలు సోమవారంతో ఘనంగా ముగిశాయి. ఆలయంలో ధ్వజ, శిఖర కలశ విగ్రహ ప్రాణ ప్రతిష్ట మహోత్సవ వేడుకలు ఈనెల ఆరవ తేదీ నుంచి ప్రారంభమయ్యాయి. ఆ సందర్భంగా ఐదు రోజులుగా ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు, హోమాలు నిర్వహించారు .ఆరో తేదీ భరతనాట్యం ,ఏడవ తేదీన చెక్క భజన నిర్వహించగా, 8వ తేదీన బండలాగుడు పందెం పోటీలు నిర్వహించి విజేతలుగా నిలిచిన ఎద్దుల యజమానులకు బహుమతులు అందించారు. తొమ్మిదవ తేదీన పాటకచేరి కార్యక్రమాన్ని నిర్వహించారు .కాగా కార్యక్రమాల ముగింపు రోజైనా సోమవారం స్వామి వారి కళ్యాణ మహోత్సవం వేడుకగా నిర్వహించారు. ఆ కార్యక్రమానికి గిద్దలూరు మాజీ శాసనసభ్యులు, మార్కాపురం నియోజకవర్గ వైసీపీ ఇన్చార్జి అన్నా రాంబాబు, కొమరోలు జడ్పిటిసి సభ్యులు సారే వెంకట నాయుడు ,కొమరోలు మండల సీనియర్ వైసీపీ నేత నాదెళ్ల వెంగయ్య చౌదరి ,మండల పరిషత్ ఉపాధ్యక్షుడు షేక్ మౌలాలి ,ఎంపీటీ సభ్యులు షేక్ మహబూబ్ సుభాని ఎన్ తిరుపతి రాజు తదితరులు హాజరై ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వాదాలు అందుకున్నారు .అంతకుముందు అన్న రాంబాబు తోపాటు జడ్పిటిసి సభ్యులు సారే వెంకట నాయుడు, వైసీపీ నేత వెంగయ్య చౌదరి, తదితర నేతలకు గ్రామ పెద్దలు ఆలయ నిర్వహకులు వైసీపీ నేతలు కార్యకర్తలు ఘన స్వాగతం పలికి మేళతాళాలతో ఆలయం వద్దకు ర్యాలీగా తరలించారు .ఆ కార్యక్రమంలో ఎడమకళ్ళు సర్పంచ్ హరియపరాజు నాగరత్నమ్మ, ఎంపిటిసి సభ్యులు కాసా రామలక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు సాయంత్రం గ్రామంలో గ్రామోత్సవం నిర్వహించారు.

## జిల్లా గ్రంథాలయంలో సావిత్రి భాయి పూలే 128వ జయంతి



**కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు మార్చి 10**

జిల్లా కేంద్ర గ్రంథాలయం ఒంగోలులో భారతీయ సంఘ సంస్కర్త, ఉపాధ్యాయిని, రచయిత్రి, ఉద్యమ శీలి, నిమ్న వర్గాల అభ్యున్నతికి కృషి చేసి కులమత భేదాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన సావిత్రి భాయి పూలే 128వ జయంతిని సోమవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమం సందర్భంగా ఉప గ్రంథ పాలకురాలు బొమ్మల కోటేశ్వరి, గ్రంథాలయ సిబ్బంది, పాఠకులు సావిత్రి భాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది కె.సంపూర్ణమ్మ, పి.ఇమ్మానుయేలు, యస్. అనిల్ బాబు, కార్యాలయ సిబ్బంది టి. కృష్ణ వేణి, వై. మృదుల్ కుమార్, పాఠకులు పాల్గొన్నారు.

## 25 మంది గర్భవతులకు వైద్య పరీక్షలు





**గుడ్లూరు, పెన్ పవర్, మార్చి 10:**

జాతీయ ఆరోగ్య కార్యక్రమం పీ.ఎం.ఎస్.ఎమ్.ఏ (ప్రధాన మంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్) గర్భవతులకు పరీక్షల కార్యక్రమం సోమవారం జరిగినది. స్థానిక వైద్యాధికారి డాక్టర్: సాయి ప్రియాంక మొత్తం 25 మంది గర్భవతులకు ఆరోగ్య పరీక్షలు జరిపి, మందులను అందజేశారు. అనంతరం గర్భవతులను సమావేశ పరచి వారికి ఆరోగ్య సలహాలు, సూచనలను ఇచ్చారు. గర్భవతులు అందరూ పోషకాహారమును గర్భకాలంలో తీసుకోవాల్సి ఉంటుందని, కాన్పులు హాస్పిటల్స్ నందు మాత్రమే జరగాలని, ఇంటి వద్ద కాన్పులు జరగ కూడదని, అది తల్లి, బిడ్డకు ప్రమాదకరమని డాక్టర్ సాయి ప్రియాంక గర్భవతులకు అవగాహన కల్పించారు. అనంతరం గర్భవతులకు అరటిపండ్లు, వేరుశనగ ముద్దలు, బిస్కెట్ పాకెట్స్ ఇవ్వడం జరిగినదన్నారు. ఈ కార్యక్రమంలో సీ.హెచ్.ఓ భాస్కరరావు, పీ.హెచ్ ఎన్ వరలక్ష్మి, ఆశా కార్యకర్తలు, ఏ.ఎన్.ఎం లు, ఎం.ఎల్.హెచ్.పీ లు, వైద్యశాల సిబ్బంది పాల్గొన్నారు.

## ఎడమ కళ్ళు ఆలయంలో పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న టిడిపి మాజీ ఎంపీటీసీ సభ్యులు ముత్తుముల సంజీవరెడ్డి



**కొమరోలు పెన్ పవర్ మార్చి 10**

కొమరోలు మండలం ఎడమకల్లు గ్రామంలోని కళ్యాణ రామ పట్టాభి రామస్వామి ఆలయ జీర్ణోదరణ ధ్వజ శిఖర కలశ విగ్రహ ప్రాణ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమాలను సందర్భంగా సోమవారం నిర్వహించిన కళ్యాణ మహోత్సవ కార్యక్రమానికి కొమరోలు మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ సభ్యులు ముత్తుముల సంజీవరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని పూజ నిర్వహించారు.పట్టాభి రామస్వామి ఆలయంలో ఈనెల ఆరవ తేదీ నుంచి 10వ తేదీ వరకు పలు రకాల పూజా కార్యక్రమాలు నిర్వహించారు .సోమవారం ధ్వజ శిఖర కలశ విగ్రహ ప్రాణ ప్రతిష్ట కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు.ఆ సందర్భంగా స్వామివారి కల్యాణ మహోత్సవం రంగ రంగ వైభవంగా నిర్వహించారు.ఆ కార్యక్రమానికి మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు తెలుగుదేశం పార్టీ మండల ఇన్చార్జి ముత్తుముల సంజీవరెడ్డి తదితరులు హాజరై పూజా కార్యక్రమాలు నిర్వహించారు .ఆ సందర్భంగా వేద పండితులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికి తీర్థప్రసాదాలు అందించి ఆశీర్వదించారు .పట్టాభి రామస్వామి ఆశీర్వాదాలు, చల్లని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించాలని సంజీవరెడ్డి ప్రార్థించారు.ఆ కార్యక్రమంలో ఆ గ్రామ పెద్దలు, ఆలయ నిర్వాహకులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, కొమరోలు తెలుగుదేశం పార్టీ పట్టణ ఇన్చార్జి బిజ్జాల తిరుమలరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## హిందూ ధార్మిక కార్యక్రమాలపై దాడులను ఖండించండి

### - విశ్వహిందూ పరిషత్ నిరసన ధర్నా



**కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ మార్చి 10**

రాయచోటి లో వీరభద్ర స్వామి వారోత్సవాలలో భాగంగా స్వామివారిని మేడ తాళాలతో బాజా బజంత్రీలతో ఊరేగింపుగా నగరోత్సవం నిర్వహిస్తున్న సందర్భంగా దారిలో కొందరు దుండగులు రాళ్లతో దాడి చేయడం దారుణం అని విశ్వహిందూ పరిషత్ జిల్లా కార్యదర్శి ఈమని బలరాం అన్నారు. విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యములో సోమవారం ఒంగోలు కలెక్టర్ కార్యాలయం ధర్నాస్థలి వద్ద నిరసన ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా బలరాం మాట్లాడుతూ వీరభద్ర స్వామి కార్యక్రమంలో జైశ్రీరామ్ అంటూ నినాదాలు చేసి మరో వర్గాన్ని రెచ్చగొట్టారని ఏఎస్ఐ తెలపడాన్ని ఆయన ఆక్షేపించారు.అరెస్టు చేయబడ్డ హిందువులను వెంటనే విడుదల చేయాలని కోరారు.అలా కానిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఛలో రాయచోటి కార్యక్రమానికి సిద్ధంగా ఉన్నామన్నారు. అనంతరం విశ్వహిందూ పరిషత్ బాధ్యులు ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రికి జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా ద్వారా వినతిపత్రం సమర్పించారు. జాయింట్ కలెక్టర్ రోణంకి గోపాలకృష్ణ ద్వారా హిందూ చైతన్య వేదిక వినతి పత్రం సమర్పించారు. కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు తూనుగుంట మల్లిఖార్జునరావు, విభాగ్ విశేష సంపర్క ప్రముఖ ఇనమనమెళ్లూరి సీతారామయ్య, త్రిపుర భైరవానంద స్వామి, పసుమర్తి వెంకటేశ్వర్లు, సాధు శ్రీనివాస్ గుప్తా, వేమూరి చక్రధర పెరుమాళ్ళు, పబ్బిశెట్టి హరిబాబు, ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు శివాజీ, సింగోతు ఏడుకోండలు, వెంకటేశ్వర రెడ్డి, విభాగ్ ప్రచారఖ్ చంద్రశేఖర్, మనోజ్, భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు సెగ్గెం శ్రీనివాసరావు, నిడమానూరి కళ్యాణ్ చక్రవర్తి, పివి కృష్ణారెడ్డి, బొద్దులూరి ఆంజనేయులు, బి విజయ రావు, తీగల సత్యవతి, తానికొండ సురేష్, ధనిశెట్టి రామునాయుడు, విహెచ్పి జిల్లా ప్రచార ప్రముఖ రాధా రమణ గుప్తా జంధ్యం, హిందూ చైతన్య వేదిక కన్వీనర్ దగ్గుమాటి వెంకారెడ్డి, గొలిమి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీలపై రాష్ట్ర ప్రభుత్వం నిర్బంధం ఆపాలి.

### డిప్యూటీ తహసీల్దార్ విజయ భాస్కర్ కు వినతి పత్రం అందజేత.



**గుడ్లూరు, పెన్ పవర్, మార్చి10:**

అంగన్వాడీల సమస్యలు పరిష్కారం చేయాలని కోరుతూ సీఐటీయూ, అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు, విజయవాడలో మహాధర్నాకు, రాష్ట్ర ప్రభుత్వం ఎన్ని ఆటంకాలు కలిగించిన కూడా వేలాదిమంది విజయవాడ చేరుకొని మహా ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు ఆటంకం కలిగించిన రాష్ట్ర ప్రభుత్వ చర్యలను నిరసిస్తూ, గుడ్లూరు మండల తహసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా సోమవారం జరిగింది. అంగన్వాడి లీడర్లు, పద్మజ, అమర గీత మాట్లాడుతూ గత ఎన్నికల్లో అంగన్వాడీ సమస్యలు పరిష్కారం చేస్తానని, హామీ ఇచ్చారని, హామీలు అమలు చేయమని చలో విజయవాడ ప్రోగ్రాంని, భగ్నం చేయడానికి అనేక ఆటంకాలు కల్పించడం సరైనది కాదని వాళ్లు అన్నారు. పెరిగిన ధరల కనుగుణంగా మా యొక్క జీతాలు పెంచి మాకు న్యాయం చేయాలని ఈ సందర్భంగా వాళ్ల ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం డిప్యూటీ తహసీల్దార్ విజయ భాస్కర్ కు పది డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. కనీస వేతనం 26,000 రూపాయలు ఇవ్వాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటిని పెంచి ఇవ్వాలని, మినీలను మెయిన్ వర్కర్లుగా మార్చి జీవో విడుదల చేయాలని, అన్ని యాప్ లు కలిపి ఒకే యాప్ గా చేయాలని, గత బకాయిలు వెంటనే చెల్లించాలని, వేతనంతో కూడిన మెడికల్ లీవ్లు ఇవ్వాలని, ఐదు సంవత్సరాలు లోపు పిల్లలను విధిగా అంగన్వాడి సెంటర్ లోనే ఉండాలని జీవో విడుదల చేయాలని, సాధికారిక సర్వేలో, ప్రభుత్వ ఉద్యోగులు, నెలకు రూ:12000 జీతం అనే పదాలను తొలగించి, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అంగన్వాడీలకు వర్తింపజేయాలని తదితర డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి జి వెంకటేశ్వర్లు, సిఐటియు మండల కార్యదర్శి కొట్టే వెంకయ్య,, ఎన్ నిర్మల, శివ లీల, మాంచాలి, వీరనారాయణమ్మ, భూలక్ష్మి, సుధా, ఆర్ జ్యోతి, ధనలక్ష్మి, మరియా, శ్రీదేవి, రాధా భారతి, సునీత, దయమ్మ, వసంత, విజయలక్ష్మి, ఎస్కే . ఖజాభి తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా సమస్యలు పరిష్కరించాలి

### సమస్యలు పరిష్కరించడంలో పాలకులు అధికారులు తీవ్ర నిర్లక్ష్యం

### ప్రజా చైతన్య యాత్రలో సిపిఎం నేత సయ్యద్ హనీఫ్



**చంద్రశేఖరపురం పెన్ పవర్ మార్చి 10**

ప్రజల సమస్యలు పరిష్కరించడంలో పాలకులు, అధికారులు తీవ్ర నిర్లక్ష్యం చేస్తున్నారని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సయ్యద్ హనీఫ్ ఆరోపించారు. ప్రజల సమస్యలు తెలుసుకుని వారిని చైతన్యపరిచేందుకు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రజా చైతన్య యాత్రలు కార్యక్రమం సోమవారం స్థానిక రహమత్ నగర్ లో జరిగింది. కాలనీ వాసులు తమ సమస్యలను సిపిఎం పార్టీ బృందానికి ఏకరువు పెట్టారు. కాలనీలో సైడ్ కాలువలు లేక ఇబ్బంది పడుతున్నామని, విద్యుత్ బిల్లులు అధికంగా వస్తున్నాయని వాటిని కట్టలేక అవస్థలు పడుతున్నామని, గ్యాస్ కు నగదు చెల్లిస్తున్నామని తిరిగి ఆ నగదు తన అకౌంట్లో జమ కావడం లేదని, మద్యం ఎక్కువగా ఉండటం వల్ల తమ కాలనీ లోని యువకులు మద్యానికి బానిసలై పోతున్నారని, తాము డబ్బులు పెట్టి కొనుక్కున్న స్థలంలో 70 వేలు పెట్టి బేస్మెంట్లు నిర్మించుకుంటే ప్రస్తుత కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆ బేస్మెంట్లను కూల్చివేశారని కాలనీవాసులు వాపోయారు. ఈ సందర్భంగా హనీఫ్ మాట్లాడుతూ ప్రజల బాగోగులు చూడాల్సిన ప్రభుత్వాలే వారిని ఇబ్బందులు పాలు చేయడం సరికాదన్నారు. అధికారులు స్పందించి ప్రజల సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల అధ్యక్షురాలు ఊసా రాజ్యలక్ష్మి, ఎస్ తిరుపతి రెడ్డి, ఊసా వెంకటేశ్వర్లు, గుర్రం లక్ష్మయ్య, పి నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## చోరీకి గురైనఆటో గుర్తించిన రాచర్ల పోలీసులు



**గిద్దలూరు పెన్ పవర్ మార్చి10**

రాచర్ల కస్తూరిబా గాంధీ విద్యాలయం వద్ద ఆదివారం చోరీకి గురైన ఆటోను సోమవారం ఎస్సై కోటేశ్వరరావు గుర్తించినట్లుగా తెలిపారు. కంభంకు చెందిన ఓ వ్యక్తి ఆటోని చోరీ చేసి తీసుకువెళ్తుండగా అన్నంపల్లె వద్ద సాంకేతిక పరిజ్ఞానంతో గుర్తించినట్లు తెలిపారు. నిందితుడిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేశామని తెలిపారు. నిన్న కస్తూరిబా గాంధీ పాఠశాలలో తన కూతుర్ని పలకరించేందుకు

# శీలంవారిపల్లి కె.వి.యన్.యల్

# పాఠశాల అభివృద్ధికి చేయూత

## దాతల సహకారం అభినందనీయం -దాతలను సన్మానించిన ఉపాధ్యాయులు







**చంద్రశేఖరపురం పెన్ పవర్ మార్చి 10**

చంద్రశేఖరపురం మండలం శీలంవారిపల్లి గ్రామంలోని కదిరి వెంకటనరసయ్య లక్ష్మమ్మ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్లస్ లో పదవ తరగతి పరీక్షలు వ్రాసే 32 మంది విద్యార్థిని విద్యార్థులకు పూర్వ విద్యార్థి ముత్యాల నరేష్ రెడ్డి పరీక్ష అట్టలు పెన్నులు బహుకరించారు అలాగే ఎస్ఎంసి చైర్మన్ మూరం మస్తాన్ రెడ్డి సూచనలతో రామ సాయి శాండిల్ ప్రాజెక్ట్ అధినేతలు కేత రాఘవరావు మరియు శ్రీనివాసరావు వేసవి కాలం ఎండలకు పాఠశాలలోని చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు దాహం తీర్చుటకు వేసవి సెలవుల వరకు ఉచితముగా మజ్జిగ అందించుటకు మరియు చెట్లు ఏర్పాటు చేయుటకు 100 ట్రీ గార్డులు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు పాఠశాల ఎస్ఎంసి మాజీ చైర్మన్ మునగల సుధాకర్ రెడ్డి పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు తన సొంత ఖర్చులతో ఉచితముగా మినరల్ వాటర్ పంపిణీ చేస్తున్నారు అలాగే గ్రామస్తులు పిడుగు సత్యనారాయణ మరియు సుంకరి వీరాంజనేయులు స్కూలు ఆవరణలో విద్యార్థిని విద్యార్థులు కూర్చోవడానికి బల్లాలు ఏర్పాటు చేయుటకు హామీ ఇచ్చారు ఈ సందర్భంగా వారిని పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ మూరం మస్తానయ్య పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగినేని తిరుపతయ్య పాఠశాల అధ్యాపకులు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలిపారు ఈ సందర్భంగా దాతలను సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు గ్రామస్తులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి పేదవానికి ఇంటి స్థలాలు ఇవ్వాలని ధర్నా






**చంద్రశేఖరపురం పెన్ పవర్ మార్చి 10**

ఇల్లు లేని ప్రతి ఒక్కరికి ఇళ్ల స్థలాలు ఇవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఊసా వెంకటేశ్వర్లు కోరారు. ఇల్లు లేని వారికి ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరుతూ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మండలంలోని గుంత చెన్నంపల్లి, ఉప్పలపాడు, మిట్టపాలెం గ్రామాలకు చెందిన దళితులు సోమవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఊసా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మండలంలోని అనేక గ్రామాలలో పేద ప్రజలకు నివాస గృహాలు లేక తీవ్ర ఇబ్బంది పడుతున్నారన్నారు. గత వైసిపి ప్రభుత్వం లో గ్రామాలకు వెలుపల ప్రజలకు అనుకూలంగా లేని చోటా లే ఔట్ లు వేశారన్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం ఏర్పడి తొమ్మిది నెలలు గడిచినా పేదలకు ఇంటి స్థలాల విషయం గురించి పట్టించుకోలేదన్నారు. ఇంటి స్థలం ఉన్న వారికే కాలనీ మంజూరు చేస్తామని, ఆ విధంగా దరఖాస్తు చేసుకోవాలంటున్నారని స్థలం లేని పేదలు కు గృహాలు అక్కర్లేదా అని ఆయన ప్రశ్నించారు. ప్రభుత్వం స్థలాలు ఇవ్వకుండా పేదలకు ఇంటి స్థలం ఎలా వస్తుందని అన్నారు. పేదలు తమ సొంత ఇంటి నిర్మాణం కల నెరవేరే అవకాశం లేక ఆందోళన చెందుతున్నారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం, అధికారులు స్పందించి ఇల్లు లేని ప్రతి ఒక్కరికి ఇంటి స్థలాలు ఇవ్వాలని ఆయన కోరారు. తహసిల్దార్ డి మంజునాథ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఊస రాజ్యలక్ష్మి, బి జె రత్నం, గుర్రం లక్ష్మయ్య, పి నరసింహులు, ఎస్ తిరుపతి రెడ్డి, బక్క ఏసురత్నం, పి థామస్, గుంత చెన్నంపల్లి, ఉప్పలపాడు, మిట్టపాలెం గ్రామాల దళిత మహిళలు పాల్గొన్నారు.

## మొండి బకాయిలు అరికట్టే చర్యలపై మాగుంట ప్రశ్న



**కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ మార్చి 10**

దేశంలో సూక్ష్మ రుణ సంస్థల (మైక్రో ఫైనాన్సు సంస్థలు) మొండి బకాయిలు పెరుగుదల, వాటి పెరుగుదల అరికట్టే చర్యలు, ప్రస్తుత సంస్థల వివరాల, సహాయ చర్యల గురించి ఒంగోలు పార్లమెంటు సభ్యులు, మాగుంట శ్రీనివాసులురెడ్డి ప్రస్తుత పార్లమెంటు సమావేశాలలో ప్రశ్న లేవనెత్తారు. కేంద్ర ఆర్థిక శాఖ సహాయక మంత్రి, పంకజ్ చౌదరి మాగుంట ప్రశ్న కు సమాధానం ఇచ్చారు. దేశంలోని సూక్ర్మ రుణ సంస్థల (మైక్రో ఫైనాన్సు సంస్థలు) కార్యకాలాపలను మరియు ప్రదర్శనలను రిజర్వు బ్యాంకు నిరంతరం పర్యవేక్షిస్తుందని, మొండి బకాయిలను మాఫీ చేయడం అనేది రుణాల గడచిన కాల పరిమితి, పెట్టిన హామీ విలువ తదితర అంశాలపై ఆధారపడి ఉంటుందని తెలిపారు. 2020, 2021, 2022, 2023, 2024 సంవత్సరాలలో చిన్న బ్యాంకులు రూ. 7,57,754 అప్పులు ఇవ్వగా, రూ. 28,780 కోట్లు మొండి బకాయిలు కాగా, రూ. 13,741 కోట్లు అప్పులు మాఫీ చేయబడ్డాయని తెలిపారు. నాన్ బ్యాంకింగ్ ఆర్థిక సంస్థలకు సంబందించి, రూ. 4,40,056 కోట్లు అప్పులు ఇవ్వగా, రూ. 14,150 కోట్లు మొండి బకాయిల కాగా, మాఫీ చేయబడ్డ అప్పుల వివరాలు అందవలసివున్నదని తెలిపారు. దేశంలో మొండి బకాయిల పెరుగుదల అరికట్టడానికి అన్ని బ్యాంకులు మరియు సంస్థలకు రిజర్వు బ్యాంకు వారు ఎప్పటికప్పుడు మార్గదర్శకాలు ఇస్తుందని కేంద్ర మంత్రి తెలిపారు.


# పాలధారల్లో విషపు చుక్కలు

**ఆహారం మనిషికి ప్రాణాధారం -పట్ట పగ్గాలు లేకుండా విస్తరిస్తున్న కల్తీ పరిశ్రమ.**

**మన చట్టాలోల పదును లేదు. తనిఖీ యంత్రాంగము లేదు. పరీక్షా కేంద్రాలు కరువు.**

**ఉన్నవాటిలో నాణ్యతా ప్రమాణాలకు దిక్కులేదు -మార్కెట్లో నకిలీ, కల్తీలు జోడు గుర్రాలపై పరుగులు పెడుతున్నాయి.**

**కల్తీ నివారణలో అధికారులకు చిత్తశుద్ధి లేదు -జన విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు స్వరూప రెడ్డి.**



**గిద్దలూరు పెన్ పవర్ మార్చి 10**

కొందరు శాఖాహారాన్ని ఇష్టపడతారు. మరికొందరు మాంసాహార పదార్థాలను ఇష్టపడతారు. కొన్ని రాష్ట్రాలలో వరి అన్నం తింటే, మరికొన్ని రాష్ట్రాలలో గోధుమ రొట్టెలు తింటారు. ఇలా ఎవరు ఏమి తిన్నప్పటికీ, అన్ని ప్రాంతాల వారిలో అత్యధికులు పాలు, టీ, కాఫీలను ప్రతిరోజు తాగుతారు. పెరుగు, మజ్జిగలను నిత్యము తీసుకోవడంతోపాటు పాల పదార్థాలతో తయారయ్యే మిఠాయిలను తరచుగా కొనుగోలు చేస్తూ ఉంటారు. గత సంవత్సరము విడుదలైన గృహ వినియోగ వ్యయ సర్వే నివేదిక ప్రకారం పప్పులు, తృణ ధాన్యాలపై భారతీయులు ఎంత వెచ్చిస్తున్నారో, అంతకు మించిన డబ్బులు పాల కోసం ఖర్చు చేస్తున్నారని జనవిజ్ఞాన వేదిక రాష్ట్రనాయకులు పి స్వరూపరెడ్డి పేర్కొన్నారు సోమవారం జనవిజ్ఞాన వేదికలో ఆహారపదార్థాల కల్తీపై జరిగిన చర్చలో ఆయన పాల్గొని ప్రసంగించారు సంపూర్ణ ఆహారమైన పాల కోసం అంత సొమ్ము ధారపోస్తున్న ప్రజానీకానికి దక్కుతున్నది ఏంటి? మురికి నీళ్లు, సబ్బు ద్రావకము, యూరియా, గంజి పొడి, ఫార్మలిన్, ఇతర రసాయనాలతో పాలను కల్తీ చేస్తున్న కర్కోటకుల వల్ల కోట్ల మంది కడుపులోకి విషము చేరిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. నెయ్యి, పన్నీర్, కోవా తదితరాలను అలాగే మలినము చేసి విక్రయిస్తూ కాసులు కొల్లకొడుతున్న దుర్మార్గులతో జనుల ఆరోగ్యము జబ్బుల పాలవుతున్నారని. చిక్కగా ఉండి కాస్త తక్కువ రేటుకు వచ్చే పాలు అంటే చాలామంది వెంటనే కొనేస్తారని. ఆ బలహీనతనే కల్తీ దందాసురులు సొమ్ము చేసుకుంటున్నారన్నారుకొంచెం పాలపొడి కి ఎసిటిక్ యాసిడ్, గ్లూకోస్ ద్రావణం, రవ్వ, పామ్ ఆయిల్ వంటివి కలిపి నకిలీ పాలు తయారుచేసి అమ్ముతున్న ఒక ముఠా బాగోతం నాలుగు నెలల కిందట హైదరాబాదులో బయటపడిందని. ప్రమాదకర మాల్టో డెక్ట్రిన్, పామాయిల్ ను పేస్టులా చేసి పాలల్లో కలిపి అమ్మేస్తున్న పాపిష్టి వ్యాపారుల గుట్టు ఇటీవల అనంతపురం, కర్నూలు జిల్లాలలో బయటపడిందన్నారు. నకిలీ నాణ్యత ధ్రువపత్రాలతో కల్తీ పాలను దేశ విదేశాలలో అమ్ముతున్న మధ్యప్రదేశ్ కంపెనీపై ఈడీ జనవరిలో దాడి చేసిందని,. రాజస్థాన్లో ఇటీవల సేకరించిన పాల నమూనాలో 97 శాతం కల్తీమయమైందని తేలిందన్నారు. మహారాష్ట్ర మార్కెట్లోకి వస్తున్న పాలల్లో నాణ్యత ప్రమాణాలకు అనుగుణమైనవి 21 శాతం అని వెల్లడయిందని. అన్ని రాష్ట్రాలలో ఇదే దారుణ వ్యవస్థ నెలకొనిఉందన్నారు. పిల్లల్లో ఎదుగుదల లోపాల నుంచి క్యాన్సర్ వరకు అనేక వ్యాధులకు కారణమవుతున్న పాల కల్తీ ని అరికట్టడంలో వైఫల్యాలు కొనసాగుతూనే ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. పాలకల్తీ మూలంగా భావితరాల ఆరోగ్యం దుర్బలమవుతున్నాయని. మన పాడి పరిశ్రమలో అధిక భాగము అసంఘటిత రంగంలో ఉందని. దాంతో కల్తీలు విచ్చలవిడిగా సాగుతున్నాయన్నారు. రైతుల నుంచి పాలను సేకరిస్తున్న దళారులు మధ్యలో వాటిని కల్తీ చేసి డైరీలకు పంపుతున్న దారుణాలు వెలుగు చూస్తున్నాయన్నారు. బలహీన చట్టాలతో కల్తీ రక్కసి కోరలు పదునెక్కుతున్న నేపథ్యంలో మన ఆరోగ్యము మన బాధ్యత అన్న స్పృహ అందరిలో పెరగాలన్నారు. ఆహార వినిమయ వస్తువుల్లో అడ్డు అదుపు లేకుండా జరుగుతున్న కల్తీ వినియోగదారు పాలిట శాపంగా మారుతుందన్నారు. అనారోగ్యంతో పాటు జేబుకు చిల్లు పడుతున్న ఉన్నతాధికారులు కల్తీ నిరోధానికి తీసుకుంటున్న చర్యలు శూన్యమని ఆవేదన వ్యక్తంచేశారు. కాదేది కల్తీ కనహర్హం అన్నట్లు మారిందన్నారుల పిల్లి గుడ్డిదైతే ఎలుక ఎకసెక్కలాడిందనే చందంగా ఉంది కల్తీ మాఫియని, ఆహార భద్రత ప్రమాణాల్లో తెలంగాణ హైకోర్టు ఒక యాక్షన్ ప్లాన్ కావాలంటుందని. కల్తీ నివారణలో అధికారులకు చిత్తశుద్ధి లేదని, వ్యాపారస్తులకు లాభాపేక్ష తప్ప ప్రజా ఆరోగ్యం పట్టదని, చైతన్య కార్యక్రమాలు చేపడుతున్నామని ప్రభుత్వము చెబితే సరిపోదని ఇంకా ఏదో చేయాలని మార్గ నిర్దేశం చేసిందని. మార్కెట్లో నకిలీ, కల్తీలు జోడు గుర్రాలపై పరుగులు పెడుతున్నాయని,. వినియోగదారుల పట్ల శాపంగా మారిన ఈ కల్తీ లపై మరింత జాగ్రత్తగా ఉండవలసిన అవసరం ఎంతయినా ఉందన్నారు. కలుషితమైన ఆహారానికి మనము దూరంగా ఉండాలని. ప్రభుత్వాలు కూడా మార్కెట్లో అమ్మే వివిధ రకాల పదార్థాలపై సరైన పర్యవేక్షణ చేయాలని. వీటిపై ప్రజలకు అవగాహన కల్పించాలని.స్వరూపరెడ్డి పేర్కొన్నారు.

## శభాష్ రాచర్ల ఎస్సై-పోలీస్



**గిద్దలూరు పెన్ పవర్ మార్చి 10**

రాచర్ల ఎస్సై కోటేశ్వరరావు ఆత్మహత్య చేసుకోబోతున్న ఓ వ్యక్తిని రక్షించారు. కంభం మండలానికి చెందిన వ్యక్తి ఆత్మహత్య చేసుకోబోతున్నాడని కంభం పోలీసులకు ఆ వ్యక్తి కుటుంబ సభ్యులు సమాచారం ఇచ్చారు. మొబైల్ లొకేషన్ రాచర్లలో చూపిస్తుండడంతో రాచర్ల పోలీసులకు కంభం పోలీసులు సమాచారం అందించారు. లొకేషన్ ట్రేస్ చేస్తూ ఆ వ్యక్తిని బేస్తవారిపేట మండలం జే బి కె పురం రైల్వే ట్రాక్ పై ఉన్న విషయాన్ని ఎస్సై కోటేశ్వరరావు గుర్తించి కౌన్సిలింగ్ ఇచ్చి కుటుంబ సభ్యులకు అప్పగించారు.

# ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ ఐపీఎస్ కు ధన్యవాదాలు తెలుపుతున్న కొమరోలు మండల ప్రజలు

గుంటూరు జిల్లాకు చెందిన నాగరాజును
కొమరోలు ఎస్సైగా నియమిస్తూ ఉత్తర్వులు
జారీచేసిన ప్రకాశం
జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్.
కొమరోలు ఎస్సైగా సోమవారం
విధులలో చేరిన నాగరాజు.
నూతన ఎస్ఐ నాగరాజుకు
స్వాగతం పలికి సన్మానించిన ఏఎస్ఐ పవన్
కుమార్ స్టేషన్ సిబ్బంది.




**కొమరోలు పెన్ పవర్ మార్చి 10**

కొమరోలు పోలీస్ స్టేషన్ కు త్వరలో నూతన ఎస్సైని నియమిస్తానని ఇచ్చిన హామీ మేరకు కొమరోలు పోలీస్ స్టేషన్ కు నూతన ఎస్సైగా జే నాగరాజును నియమించడం పట్ల ప్రకాశం జిల్లా ఎస్పీ ఈ ఆర్ దామోదర్ ఐపీఎస్ కు కొమరోలు మండల ప్రజలు ధన్యవాదాలు తెలుపుతున్నారు. కొమరోలు ఎస్సైగా పనిచేస్తున్న వెంకటేశ్వర్లు నాయక్ గత డిసెంబర్లో మెడికల్ లీవ్ పై వెళ్లారు. ఆ తర్వాత ఆయనను ఒంగోలు వన్ టౌన్ ఎస్సైగా నియమించారు. దీనితో కొమరోలు పోలీస్ స్టేషన్లో ఎస్సై పోస్టు ఖాళీ ఏర్పడింది .కొంతకాలం రాచర్ల ఎస్సై కోటేశ్వరరావు కుకొమరోలు ఇన్చార్జి బాధితులు అప్పగించారు .అయితే పరిపాలన సౌలభ్యం కోసం కొమరోలు ఏ ఎస్ ఐ పవన్ కుమార్ కు పోలీస్ స్టేషన్ ఇన్చార్జి బాధ్యతలు అప్పగించడంతో గత రెండు మాసాలుగా ఆయన స్టేషన్ ఇన్చార్జి హౌస్ ఆఫీసర్గా విధులు నిర్వహిస్తున్నారు. కాగా గత నెలలో జిల్లాలోని పోలీస్ స్టేషన్ల తనిఖీ నిమిత్తం చేపట్టిన కార్యక్రమంలో భాగంగా కొమరోలు పోలీస్ స్టేషన్ తనిఖీ నిమిత్తం వచ్చిన ప్రకాశం జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ కు కొమరోలు పోలీస్ స్టేషన్ లో ఖాళీలు ఏర్పడిన ఎస్ ఐ ,ఏ ఎస్ ఐ, రైటర్ పోస్టుల గురించి పాత్రికేయులు వివరించారు. అందుకు స్పందించిన ఎస్పీ దామోదర్ త్వరలో ఎస్సై పోస్టును భర్తీ చేస్తామని హామీ ఇచ్చారు. అందులో భాగంగా గుంటూరు జిల్లాకు చెందిన నాగరాజును ప్రకాశం జిల్లాకు కేటాయించడంతో ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ నాగరాజును కొమరోలు పోలీస్ స్టేషన్ కు ఎస్సై గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఆమేరకు నాగరాజు సోమవారం కొమరోలు పోలీస్ స్టేషన్ ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం గిద్దలూరు సీఐ రామకోటయ్యను, మార్కాపురం డిఎస్పి నాగరాజును మర్యాదపూర్వకంగా కలిసేందుకు వెళ్లిన ఎస్ఐ నాగరాజు సోమవారం సాయంత్రానికి కొమరోలు పోలీస్ స్టేషన్కు చేరుకున్నారు అనంతరం ఆయన కొమరోలు పట్టణంలో ట్రాఫిక్ పర్యవేక్షణ పై పర్యవేక్షించారు.

## కందుకూరు పోలీస్ స్టేషన్‌కు శ్రీ ప్రతిభ మహిళా కళాశాల విరాళం



**కందుకూరు పెన్ పవర్ మార్చి 10**

పట్టణ ప్రజల భద్రతా చర్యలలో భాగంగా శ్రీ ప్రతిభ మహిళా కళాశాల, కందుకూరు పోలీస్ స్టేషన్‌కు రూ.18,000 విలువైన సీసీ కెమెరా విరాళంగా అందజేసారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ సి. వి. సుబ్రహ్మణ్యం , సీఐ కె. వెంకటేశ్వరరావు, టౌన్ ఎస్ఐ వి. సాంబశివయ్య పాల్గొన్నారు.శ్రీ ప్రతిభ గ్రూప్స్ సీఈఓ నల్లూరి జయప్రకాశ్ నారాయణ మాట్లాడుతూ, "ప్రజా సేవలో భాగంగా మన బాధ్యతగా భావించి ఈ విరాళాన్ని అందజేశారు. సీసీ కెమెరాలు పోలీస్ విభాగానికి ఉపయోగపడటమే కాకుండా, ప్రజలకు మరింత భద్రతను అందించేలా ఉంటాయి. భవిష్యత్తులో కూడా మేము సమాజానికి సేవ చేసేందుకు సిద్ధంగా ఉన్నాం" అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ ముప్పరాజు హారిక మాట్లాడుతూ, మహిళల భద్రత, ప్రజల రక్షణ కోసం పోలీస్ విభాగానికి మా వంతు సహాయంగా ఈ విరాళాన్ని అందించాం. భద్రతాపరమైన చర్యల్లో ఇది ఉపయోగపడాలని ఆశిస్తున్నాం అన్నారు.ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు, కళాశాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## విధ్యార్ధుల నిరుధ్యోగుల కోసం యువత పోరు

చంద్రబాబు సర్కారుకు నిరసన గళం

విజయవంతం చేయండి ఎమ్మెల్యే తాటిపర్తి పిలుపు



**ఆర్ సి ఇన్ చార్జ్ యర్రగొండపాలెం పెన్ పవర్ మార్చి10**

నిరుధ్యోగరక్కసి నిప్పులకౌగిలిలో నలిగిపోతున్న నిరుధ్యోగ యువతను ఆదుకొవడం కొసం ,విధ్యార్ధుల చదువులు కోనసాగడంకొసం ఫీజు రి అంబర్స్ మెంట్ ,వసతిదీవెన ల ఫీజులు చెల్లించాలని కోరుతు వైయస్సార్ సిపి యువతపోరు కార్యక్రమం చేపట్టిందని అందరు విజయవంతం చేయాలని రాష్ట్ర అధికార ప్రతినిధి ఎమ్మెల్యే తాటిపర్తిచంద్రశేఖర్ అన్నారు.సోమవారం క్యాంపు కార్యలయంలొ పోరుబాట పోస్టర్ ను ఆయన ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ప్రకాశం జిల్లా ఒంగోలులో 12వ తేదీన తలపెట్టే యువత పోరు కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, నిరుద్యోగ యువత అందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. కూటమి ప్రభుత్వం అనేక హామీలను ఇచ్చి అధికారం చేపట్టి ఇప్పటికే సుమారుగా 10 నెలలు పూర్తి కావస్తున్నప్పటికీ కూడా రాష్ట్రంలో ఇచ్చిన మాటను నిలబెట్టుకునే పరిస్థితి లేదని, ఉద్యోగాల కల్పన లేకుండా, నిరుద్యోగ భృతి ఇవ్వకుండా యువతను అలానే ఫీజు రీయింబర్స్‌మెంట్, విద్యా దీవెన, వసతి దీవెనల బకాయిలు చెల్లించకుండా కల్లబోల్లి మాటలు చెప్పడం సిగ్గుచేటని అన్నారు. వైద్య విద్యను ప్రైవేటీకరిస్తూ విద్యార్థులను నిలువునా మోసగించిన కూటమి ప్రభుత్వంపై ,ఒత్తిడి తీసుకువచ్చి బకాయిలు చెల్లించేలా అన్ని జిల్లా కేంద్రాల్లో ఈనెల 12వ తేదీన యువత పోరు కార్యక్రమం చేపట్టాలని వైయస్ఆర్ కాంగ్రెస్‌ార్టీ రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఇచ్చిన పిలుపుమేరకు ప్రకాశం జిల్లా ఒంగోలులో 12వ తేదీన భారీ నిరసన కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున నిరుద్యోగ యువతీ యువకులను, విద్యార్థుల తల్లిదండ్రులను భాగస్వాములను చేయలన్నారు.ఈ కార్యక్రమంలో అయిదు మండాలాల నాయకులు కార్యకర్తలు పాల్గోన్నారు.

## పొగాకు కిలో 280 రూపాయలు

**పొన్నలూరు పెన్ పవర్ మార్చి 10**

కందుకూరు 26వ వేలం కేంద్రంలో సోమవారం పొగాకు కొనుగోలు ప్రారంభించారు. పొగాకు వేలాన్ని సెక్రటరీ దివి వేణుగోపాల్ పరిశీలించారు. మొదటగా వేలం కేంద్రంలో మండలంలోని తిమ్మాపాలెం గ్రామం నుంచి సోమవారం 18 బేళ్లు కొనుగోలుకు రాగా వాటిలో కిలో కనీష్టంగా పొగాకు ధర 280 రూపాయలు పలికిందని వేలం అధికారులు తెలిపారు. వేలం వచ్చిన వాటిలో 18 బెల్లు కొనుగోలు చేశారు. 280 రూపాయల సరాసరి ధర పలికినట్లు వేలం నిర్వహణ అధికారి ఎమ్. కిరణ్ తెలియజేశారు.





# ఎవడబ్బసొమ్మని దోపిడి చేస్తారు

దమ్ముంటే నీళ్ల ట్యాంకర్లు పెట్టి గ్రామాల్లో దాహం తీర్చు

నేను తలుచుకుంటే అక్రమార్కుల ఆటలు సాగవు ..ఎమ్మెల్యే తాటిపర్తి

ముఖ్యమంత్రి వెలుగొండ ప్రాజెక్టును సందర్శించడానికి ఎందుకు భయపడ్డారు.

వెలుగొండ ప్రాజెక్టును వంచించిన తెలుగుదేశం పార్టీ సిగ్గు పడాలి

**ఆర్ సి ఇన్ చార్జ్ యర్రగొండపాలెం పెన్ పవర్ మార్చి 10**

యర్రగొండపాలెం శాసనసభ ఎన్నికల్లో ఓటమి పాలైన, రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిందని అధికార మధంతో నియోజకవర్గంలో అవినీతికి, దోపిడికి పాల్పడుతున్నారని, ఎవడబ్బా సొమ్మని అక్రమాలు చేస్తుదోచుకుంటున్నారని రాష్ట్ర వైసిపి రాష్ట్ర అధికార ప్రతినిధి ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ మండి పడ్డారు. సోమవారం క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు ,నియోజకవర్యంలో ఓటమి పాలై ఇంచార్జి పదవిని అడ్డం పెట్టుకొని అవాకులు చావాకులు కూస్తున్న నువ్వు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు వెలుగొండ ప్రాజెక్టు పై ఎందుకు మాట్లాడలేదు అని అన్నారు. ఎవరైనా ఇంటి నిర్మాణం కోసం ఇసుక లారీ తెప్పించుకుంటే పోలీసులను అడ్డం పెట్టి లారీలను ఆపి వారి నుండి నీ సుంకం వసూలు చేసుకోవడం నిజం కాదా,నియోజకవర్గంలో దళారి వ్యవస్థను ప్రోత్సాహిస్తు మట్టి మాఫియా, రేషన్ మాఫియా, లిక్కర్ మాఫియా ల నుండి కమిషన్ దండుకుంటున్నావని మీ పాత్ర లేకపోతే ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. ఎవరైనా విలువలతో కూడిన రాజకీయం చేయాలి గాని వ్యక్తిగత ఆరోపణలు చేయడం రాజకీయ పరిజ్ఞానం లేని వ్యక్తి చేసేపని అని అన్నారు .నియోజకవర్గంలో జరుగుతున్న అంతులేని అవినీతిని అరికట్టడానికి అందరు ఉన్నారని నేను తలుచుకుంటే నియోజకవర్గంలో నీ అవినీతి, నీ అక్రమార్కుల ఆటలు సాగవని హెచ్చరించారు. ఎమ్మెల్యేగా గెలిచిన తాను ప్రోటోకాల్ గురించి మాట్లాడడం నా హక్కు అని అన్నారు. గ్రామాలలో రాజకీయ పార్టీల మధ్య చిచ్చు పెట్టి రాక్షస ఆనందం పొందడం వాటి ద్వారా లబ్ధిపొందేందుకు ప్రయత్నించడం, అక్రమ కేసులు పెట్టించడం సిగ్గుచేటని, అధికారం పేరు చెప్పుకొని నువ్వు సంపాదించుకుంటున్నావని సంపాదించుకునిపారి పోతావని, నేను ప్రజలకు మంచి చేసేందుకు కోసం వచ్చిన వాడిని అని అన్నారు. ఎవడయ్యా నిన్ను ప్రోటోకాల్



గురించి అడిగింది అని ప్రశ్నించారు ముఖ్యమంత్రి హోదాలో మార్కాపురం పర్యటించిన మీ ముఖ్యమంత్రికి వెలుగొండ ప్రాజెక్టు సందర్శించే దమ్ము లేక ,ఉంగర జ్యోష్యం ,కాలక్షేప కార్యక్రమాలు నిర్వహించి వెను తిరిగారని ,మార్కాపురం జిల్లా కేంద్రంగా ప్రకటించి మార్కాపురం వస్తానని చెప్పిన మీ చంద్రబాబు పశ్చిమ ప్రకాశానికి మోసం చేశారని అన్నారు. చంద్రబాబు నాయుడు 9 సంవత్సరాలలో వెలుగొండ ప్రాజెక్టు కోసం ?90 పైసలు కూడా ఖర్చు పెట్టలేదని, దమ్ముంటే తాను చర్చలకు సిద్ధమని అన్నారు. వెలిగొండ ప్రాజెక్టు విషయంలో తెలుగుదేశం పార్టీ సిగ్గు పడాలని జిల్లాలోని టిడిపి ఎమ్మెల్యేలు మంత్రులు ఆదిశగా ప్రాజెక్టు కోసం నిధులు రాబట్టలేక నిద్రపోతున్నారు అని అన్నారు. ప్రాజెక్టు విషయంలో మీ ముఖ్యమంత్రి దాగా చేశారని బడ్జెట్ లో నామమాత్రపు నిధులు కేటాయించడం ఉదాహరణ అని అన్నారు. ప్రాజెక్టు నిర్మాణంకోసం కనీసం 1000 కోట్ల కేటాయించ లేకపోతే ఎలా పూర్తి అవుతుందని, పశ్చిమ ప్రాంతం ఎడారిగా మారుతుందని రైతులు ఆత్మహత్య చేసుకుకతప్పదని ఆయన వివర్శించారు. పశ్చీమ ప్రకాశం కరువు కోరలతో చిక్కిఉందని ప్రపంచంలోని అనేక జాతీయ సంస్థలు వ్యవస్థలు ఈ ప్రాంతాన్ని కరువు ప్రాంతంగా గుర్తించారని, ఈ ప్రాంత నీటి సమస్య కరువు పోవాలంటే ప్రాజెక్టు నిర్మాణం చేయడమే శరణ్యమని అన్నారు. వెలుగొండ ప్రాజెక్టుకు చంద్రబాబు వేసిన శిలాఫలకం సమాధి రాయిగా మిగిలిపోతే ,ప్రజానేత వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రాజెక్టును ప్రారంభించారని, ఆ తర్వాత వైయస్ జగన్మోహన్ రెడ్డి 14 కిలో మీటర్లు పూర్తి చేశారుని అన్నారు. ?465 కోట్ల రూపాయలుఅటవిశాఖ అనుమతులకు ఖర్చు పెట్టి ప్రాజెక్టు పనులు చురుకుగా చేపట్టి చర్యలు తీసుకున్నారని అన్నారు. రాష్ట్రంలో విద్యా వ్యవస్థను కూటమి ప్రభుత్వ అభాసుపాలు చేసిందని,ఈ విధానంపై ఈ నెల 12వ తేదీన పోరుబాట కార్యక్రమాన్ని వైఎస్ఆర్సిపి చే పట్టిందని ,విద్యార్థులకు ఫీజు రి అంబర్స్ మెంట్ వసతి దేవెన ,నిరుద్యోగులకు ఉపాధి కల్పన, నిరుద్యోగ బృతి ఇవ్వాలనే ప్రతిపక్షం డిమాండ్ చేస్తుందని అన్నారు. మూడు త్రై మాసికాలు పూర్తయి విద్యా వ్యవస్థ ముగిస్తున్నప్పటికీ ప్రైవేటు కళాశాలలో చదువుకుంటున్నా విద్యార్థుల భవిష్యత్తు ఆగమ్య గోచరంగా మారిందని, సందర్భంలో వైఎస్ఆర్సిపి ఉధ్యమబాట చేపట్టింది అని అన్నారు .40 సంవత్సరాల ఇండస్ట్రీ అని చెప్పుకుంటున్నా మీ చంద్రబాబు నాయుడు మోసమే తన ఆయుధంగా కొనసాగుతున్నాడని 3 లక్షల 20,వేల బడ్జెట్ లో విద్య వైద్యం వ్యవసాయానికి నామ మాత్ర కేటయింపులు చేసారనితెలిపారు.వైయస్సాఆర్ సిపి ప్రభుత్వంలో మంజూరైన మెడికల్ కళాశాలను కూటమి ప్రభుత్వం మెయింటింగ్ చేయలేము అని చెప్పడం సిగ్గు చేటని, మెడికల్ కాలేజీల గుత్తే దారులు కూటమి ప్రభుత్వ దెబ్బకు పారిపోతున్నారని అన్నారు .రాష్ట్రంలో మెడికల్ కాలేజీలను నిర్వహించలేమని ప్రైవేట్ పరం చేయడానికి సిద్ధపడుతున్నామని వైద్యాశాఖ మంత్రి చెప్పడం సిగ్గుటని ,చేత కాకపోతే రాజీనామా చేయండి మళ్లీ ఎన్నికలకు పోదాం లేదా రాష్ట్ర పతి పాలన పెట్టిద్దామన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కొమరోలు నూతన ఎస్సైగా జక్కుల నాగరాజ బాధ్యతలు స్వీకరణ

మండల ప్రజలందరూ సంతోషంగా ఉండాలి అందులో మనం ఉండాలి.

శాంతి భద్రతల పరిరక్షణకు ప్రజల సహకారం అవసరం.

సీసీ కెమెరాలు డ్రోన్ కెమెరా ఏర్పాటుకు దాతలు సహకరించాలి.

జూదాలు అసాంఘి కార్యక్రమాలు సమాచారం అందించి తోడ్పాటు అందించాలి.

**కొమరోలు పెన్ పవర్ మార్చ్ 10**





మండలంలోని ప్రజలందరూ సంతోషంగా ఉండాలని ,అందులో మనం కూడా ఉండాలని కొమరోలు నూతన ఎస్సై జక్కుల నాగరాజు పేర్కొన్నారు .గుంటూరు జిల్లా లో ఎస్సైగా పనిచేస్తున్న నాగరాజును ఇటీవల ప్రకాశం జిల్లాకు బదిలీ చేశారు. ఆ మేరకు ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ నాగరాజును కొమరోలు పోలీస్ స్టేషన్ కు కేటాయించారు. సోమవారం నాగరాజు కొమరోలు ఎస్సైగా బాధ్యతలు స్వీకరించారు. ఆ సందర్భంగా ఆయనను కలిసిన పాత్రికేయులతో నాగరాజు మాట్లాడుతూ, మండలంలోని ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని అన్నారు. మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు, జూదాలు, నాటు సారా తయారీ, తదితర అసాంఘిక కార్యకలాపాలను నివారించేందుకు శక్తివంచన లేకుండా తమ సిబ్బందితో కలిసి కృషి చేస్తానని అన్నారు. అయితే ప్రజలు కూడా తమ వంతు సహకారం అందించాలని కోరారు. గ్రామాలలో జరుగుతున్న అసాంఘిక కార్యక్రమాలు, జూదాలు తదితర వాటి గురించి తమకు సమాచారం అందించాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. గతంలో ఎస్ఐగా పనిచేసిన ఎం వెంకటేశ్వర్లు నాయక్ దాతలు ప్రజల సహకారంతో పోలీస్ స్టేషన్ ను అధునాతనంగా తీర్చిదిద్దారని ,అంతేగాక కొమరోలు పట్టణంలో 16 సీసీ కెమెరాలు, తాటిచెర్ల మోటు ప్రాంతంలో మరో 10 సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లుగా పాత్రికేయులు నాగరాజుకు తెలియజేయగా, ఎస్సై నాగరాజుకు అందుకు ఆయన సంతోషం వ్యక్తం చేశారు .తన వంతుగా కూడా కొమరోలు పోలీస్ స్టేషన్ అభివృద్ధికి కృషి చేస్తానని అంటూ , కొమరోలు మండలం హైవేపై ఉన్నందువల్ల రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరిగే అవకాశాలు ఉన్నాయని ,అందువల్ల ఇంకా అనేక సీసీ కెమెరాలు ఏర్పాటు చేయవలసి ఉన్నదని ,అంతేగా అవసరమైన గ్రామాలలో కూడా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయవలసి ఉన్నదని ఆయన చెప్పారు .తాను త్వరలో మండలంలో అన్ని గ్రామాలలో పర్యటించి పరిస్థితులను సమీక్షిస్తానన్నారు .సిసి కెమెరాలు ఏర్పాటుకు ,డ్రోన్ కెమెరా ఏర్పాటుకు దాతలు ప్రజలు తమ వంతు సహకారం అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఆ కార్యక్రమంలో కొమరోలు ఏఎస్ఐ పవన్ కుమార్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు .

## పొదిలిలో పొగాకు అమ్మకాలు ప్రారంభం



**పొదిలి, పెన్ పవర్ మార్చి 10**

పొదిలిలో పొగాకు విక్రయాలు సోమవారం నుండి ప్రారంభమయ్యాయి స్థానిక పొగాకు బోర్డు లోని వేలం కేంద్రంలో పొగాకు విక్రయాలను లాంఛనంగా ప్రారంభించారు ముందుగా పొగాకు బోర్డు సూపరింటెండెంట్ గిరిరాజ్ తదితరులు పూజా కార్యక్రమాలు నిర్వర్తించి, పొగాకు విగ్రహాలను ప్రారంభించారు మొదటి రోజు మండలంలోని ఆముదాలపల్లి, వాగి మడుగు, కలగొట్ల తదితర గ్రామాల నుండి రైతులు విక్రయించుకునేందుకు 27 బేళ్లను తీసుకుని వచ్చారు ఆయా పొగాకు బేళ్ళ కు విక్రయాలు జరిగాయి మొదటి రోజు పొగాకు గరిష్ట ధర 250 రూపాయలు పలికింది ఈ కార్యక్రమంలో పొగాకు బోర్డు కేంద్ర కార్యాలయం కు చెందిన సూపరింటెండెంట్ జె సురేఖ, విస్తరణాధికారి వై పార్వతి తోపాటు పొగాకు బోర్డు సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## బీసీల అభ్యున్నతే తెలుగుదేశం పార్టీ లక్ష్యం-నందికనుమ బ్రహ్మయ్య

**పొన్నలూరు,పెన్ పవర్ మార్చి 10:**

బడుగు బలహీన వర్గాలకు చెందిన బీద రవిచంద్ర, బీటి నాయుడు, కావలి గ్రీష్మ ఎమ్మెల్సీలుగా ఎంపిక చేయడం ఇది నిదర్శనం అని బి సి సెల్ అధ్యక్షులు నందికనుమ బ్రహ్మయ్య అన్నారు. ప్రకాశం జిల్లా తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు నందికనము బ్రహ్మయ్య సోమవారం మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక మొట్టమొదటి నామినేటెడ్ పదవి (పొల్యూషన్ కంట్రోల్ బోర్డు) బీసీ వర్గానికి చెందిన వ్యక్తికి (పి.కృష్ణయ్య) కేటాయించింది.బీసీ అభ్యున్నతికి ఎన్టీఆర్ ఎనలేని కృషి చేశారు. ఆయనను స్ఫూర్తిగా తీసుకుని అదే బాటలో సీఎం చంద్రబాబు గారు కూడా బీసీలకు అత్యంత ప్రాధాన్యత నిస్తున్నారు.నా బీసీలు అంటూ అధికారంలోకి వచ్చి బీసీలను జగన్ రెడ్డి ఊచకోత కోస్తే బడుగు, బలహీనవర్గాలు కూడా ఆర్థికంగా, రాజకీయంగా బలోపేతం అవ్వాలని చంద్రబాబు గారు కృషి చేస్తున్నారని అన్నారు. బీసీల పై దాడులు, హత్యలు, అక్రమ కేసులు, వేధింపులే అజెండాగా పెట్టుకుని గత ప్రభుత్వం పాలించింది. జగన్ రెడ్డి తన సామాజికవర్గానికి చెందిన వారినే అన్ని నామినేటెడ్ పదవులను భర్తీ చేసుకున్నాడు. నేడు కూటమి ప్రభుత్వం సామాజిక న్యాయం పాటిస్తూ అన్ని నామినేటెడ్ పదవుల్లో బీసీలకు ఏ ప్రభుత్వం ఇవ్వని ప్రాధాన్యతను ఇస్తోంది. బీసీలకు కేటాయించిన కీలక పదవులు.ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీలుగా 2 బీసీలు, ఒక్కరు దళిత మహిళకు కేటాయించి.. బడుగు, బలహీనవర్గాల బంధువుగా చంద్రన్న నిలిచారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా బీసీ అధికారి కె.విజయానంద్‌కు అవకాశం కల్పించారు. ఉమ్మడి ఏపీలో గాని, నవ్యాంధ్రలో గాని ఇప్పటి వరకు బీసీలకు సీఎస్ పోస్టు దక్కలేదు. తొలిసారిగా బీసీ అధికారికి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా అవకాశం కల్పించిన ఘనత సీఎం చంద్రబాబుదే.అత్యంత ప్రాధాన్యత





కలిగిన టీటీడీ ఈఓగా బీసీ వర్గానికి చెందిన శ్యామల రావును నియమించారు.గత డీజీపీ ద్వారకా తిరుమలరావు బీసేనే, టీడీపీ రాష్ట్ర పార్టీ అధ్యక్షునిగా బీసీ నేత పల్లా శ్రీనివాస్.అసెంబ్లీ స్పీకర్‌గా సీనియర్ నేత, బీసీ వర్గానికి చెందిన వారు చింతకాయల అయ్యన్న పాత్రుడుకు అవకాశం.ముఖ్యమంత్రి ముఖ్య కార్యదర్శిగా మరో బీసీ ముద్దాడ రవిచంద్రను అలాగే పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ చైర్మన్‌గా మాజీ ఐఏఎస్ అధికారి పీ. కృష్ణయ్యను నియమించారు.బీసీల సంక్షేమానికి తెలుగుదేశం కృషి రాష్ట్రంలోని మద్యం షాపుల్లో బీసీలకు 10 శాతం షాపులను కేటాయించారు. బీసీలకు గౌరవప్రదమైన జీవనం అందించడమే లక్ష్యంగా బీసీ రక్షణ చట్టాన్ని ప్రవేశపెట్టారు. జగన్ రెడ్డి హయాంలో రద్దు చేసిన ఆదరణ లాంటి పథకాలు కూటమి ప్రభుత్వంలో మళ్లీ అందుబాటులోకి వచ్చాయి. 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రూ.1000 కోట్లు కేటాయించారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా బీసీల సంక్షేమానికి 2024-25 ఆర్థిక సంవత్సర బడ్జెట్లో రూ.39,007 కోట్లు, 2025-26 ఆర్థిక సంవత్సర బడ్జెట్‌లో రూ.47,000 కోట్లు నిధులను ప్రభుత్వం కేటాయించింది. టీడీపీ పాలనలో బీసీ కార్పొరేషన్లు, ఉపాధి అవకాశాలు, విద్య, ఉద్యోగుల్లో రిజర్వేషన్లు కల్పించి బీసీల ఎదుగుదలకు రెడ్ కార్పెట్ వేసింది. వైసీపీ పాలనలో బీసీలపై వివక్ష జగన్ అధికారంలోకి రాక ముందు నా బీసీలు అని గొంతు చించుకొని చెప్పి ఓట్లు వేయించుకొని ఆ తర్వాత రంగులు మార్చారు.స్థానిక సంస్థల్లో జగన్ రెడ్డి 34 శాతం నుంచి 24 శాతానికి బీసీలకు రిజర్వేషన్ కోత వేశారు. దీంతో 16,600 మంది బీసీలు పదవులకు దూరమయ్యారు. బీసీ కార్పొరేషన్ నిధుల నుండి రూ.3,432 కోట్లను జీవో నెం.6 ద్వారా దారి మళ్లించేశారు. వైసీపీ పాలనలో బీసీలకు నిధులు కేటాయించడంలో అసమర్థత, అవకాశాల కోత, రాజకీయంగా పక్కన పెట్టడం వంటివి చేసి వంచనకు గురి చేశారు.వైసీపీ ప్రభుత్వ హయాంలో సీఎస్, డీజీపీ సహా అన్ని కీలక స్థానాల్లో తన సామాజికవర్గానికి చెందిన వాళ్లనే జగన్ రెడ్డి నియమించారని వాపోయారు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com

# వేసవి కాలం దృష్టిలో ఉంచుకొని నీటిని పొదుపుగా వాడుకోవాలి

## మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని మీడియా సమావేశం..

**పెన్ పవర్ చిలకలూరిపేట మార్చి 10:**

చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి మార్చి 10 : పట్టణంలోని స్థానిక మున్సిపల్ కార్యాలయంలో సోమవారం నాడు మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిలకలూరిపేటకు సంబంధించి 52 ఎకరాలలోని ఎన్టీఆర్ నగర్ వద్ద ఉన్న రెండూ మంచినీటి చెరువులలో సరిపడ మంచినీరు ఉన్నప్పటికీ వేసవికాలం రిత్యా ప్రజలందరూ మంచినీటిని పొదుపుగా వాడుకోవాలనీ అన్నారు. అయితే ఈ వేసవికాలం పట్టణ ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ఈ వేసవి కాలంలో నీరు అందించే విధంగా మన స్థానిక ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు కృషి చేస్తున్నారు అని అన్నారు. పట్టణంలో నీరు వృధా కాకుండా అంటే లీకులు లేకుండా చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు, ఇంకా ఎక్కడైనా లీకులు ఉంటే వాటిని అక్కడికక్కడే పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు.

**120 మైక్రాన్లు కంటే తక్కువ ఉన్న ప్లాస్టిక్ వాడకూడదు...**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం స్వచ్ఛ భారత్ సంబంధంగా ప్లాస్టిక్ నిషేధం పై తగు చర్యలు తీసుకుంది. నెలలో మూడో శనివారం ఈ ప్లాస్టిక్ గురించి ప్రజలకు విస్తృతంగా ప్రచారం చేసి వాటిని అరికట్టాలి అని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. 120 మైక్రాన్లు సంబంధించి దానికన్నా తక్కువ పరిమాణం కలిగి ఉన్న ప్లాస్టిక్ ని వాడకూడదు. అని ఏదైనా ప్లాస్టిక్



ఒకసారి ఉపయోగించే అంటే కూరగాయలు తీసుకువెయ్యటం ఏవైనా సరుకులు తీసుకెళ్లే 120 మైక్రాన్లు కంటే తక్కువ ఉన్న ప్లాస్టిక్ వాడకూడదు. వాటిని ఒక్కసారి ఉపయోగించె వాటిని అసలు వాడకూడదు. ఈ విషయంలో వర్తకులు పట్టణ ప్రజలు సహకరించాలి అని కోరారు. ఈ ప్లాస్టిక్ ఉపయోగించడం ప్రజలు అనేక వ్యాధులు బారిన పడతారని ముఖ్యంగా క్యాన్సర్ వ్యాధి వచ్చే సూచనలు ఉన్నాయన్నారు. భావితరాల వాళ్ళు భవిష్యత్తు బంగారంగా ఉండాలంటే మనం ఇప్పటినుండి ఈ ప్లాస్టిక్ పై వాడకం తగ్గిస్తే చాలా చక్కగా ఉంటుందని తెలిపారు. అనంతరం జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలలో చిలకలూరిపేట మున్సిపాలిటీ పట్టణ ప్రజలు 90% టాక్స్ చెల్లిస్తారని ఆయన అన్నారు. ఈ సంవత్సరం కూడా పట్టణ ప్రజలు సకాలంలో టాక్స్ చెల్లించి మున్సిపల్ అభివృద్ధి తోడ్పడాలి అని ఆయన కోరారు.

**ఇఫ్తార్ విందు కు సహకరించిన ముస్లిం పెద్దలందరికీ ప్రత్యేక ధన్యవాదాలు..**

మార్చి నెల రంజాన్ మాసం కావడంతో చిలకలూరిపేట పట్నంలో నా ఆధ్వర్యంలో పలుచోట్ల ఇఫ్తార్ ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు. ఈ ఇఫ్తార్ సహకరించిన ముస్లిం పెద్దలందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ ఇఫ్తార్ విందు సమయంలో చిలకలూరిపేట పట్టణంలోని పలు ప్రాంతాలలో పురుషోత్తపట్నం సుభాని నగర్ ఎన్టీఆర్ కాలని, కుమ్మరి కాలని, గుర్రాల చావిడి మొదలగు ముస్లింలు ఉన్న ప్రాంతాలలో కొన్ని సమస్యలు ఆయా ప్రాంత ప్రజలు తన దృష్టికి తీసుకొచ్చిన ముస్లింల మైనార్టీ అన్ని సమస్యలను వినతిపత్ర రూపంలో ఎమ్మెల్యే పుల్లారావు కు పట్టణ అధ్యక్షులు మైనార్టీ నాయకులు అందరం కలిసి వినతి పత్రం అందించి ఆ సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తామని తెలిపారు. ఈ మీడియా సమావేశంలో టిడిపి పట్టణ అధ్యక్షులు పఠాన్ సమద్ ఖాన్, నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ జానీ భాష, పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షులు అల్లా బక్షు, టిడిపి మైనార్టీ సెల్ జిల్లా నాయకులు అబ్దుల్ మజీద్, రసూల్, ముల్లా కరిముల్లా, సర్దార్, సుభాని, టిడిపి నాయకులు షేక్ అజారుద్దీన్, బీడింగ్ కరిముల్లా, షేక్ బాజీ తదితరులు పాల్గొన్నారు.

# మార్చి 31 నాటికి 100%శాతం అన్ని రకాల పన్నులు వసూలు చేయాలని ఆదేశాలు

**పన్నుల వసూళ్ళ వేగవంతం చేసిన రెవిన్యూ అధికారులు.**

**మొండి బకాయి దారులు పన్నులు చెల్లించని వారిపై చట్ట రీత్యా తగు చర్యలు.: పి.సుబ్బారావు.**



**పెన్ పవర్ చిలకలూరిపేట మార్చి 10**

చిలకలూరిపేట : స్థానిక పురపాలక సంఘం పరిధిలో 2024-2025 ఆర్థిక సంవత్సరం లో మార్చి 31 నాటికి 100%శాతం అన్ని రకాల పన్నులు వసూలు చేయాలని ఆదేశాలు మేరకు, రెవిన్యూ అధికారులు ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 7 గంటల వరకు పట్టణంలోనీ అన్ని వార్డుల పరిధిలో రెవిన్యూ అధికారి పి.సుబ్బారావు, రెవిన్యూ ఇన్స్పెక్టర్లు ,అబ్దుల్ ఖాదర్ , గిరి, సచివాలయం సెక్రటరీ లు రెవిన్యూ సిబ్బంది ప్రజల సహకారంతో పన్ను వసూళ్ల వేగవంతం చేశారు. సోమవారం నాడు 29 వ సచివాలయం పరిధిలో సుమారు 1లక్ష 12 వేల రూపాయలు పన్నుకు సంబంధించిన చెక్కును మున్సిపల్ పట్టణ రెవెన్యూ ఆఫీసర్ పి.సుబ్బారావు. రెవిన్యూ ఇనస్పెక్టర్ అబ్దుల్ ఖాదర్ లు 29వ సచివాలయంలో గృహ యజమాని చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా రెవిన్యూ ఆఫీసర్ పి.సుబ్బారావు మాట్లాడుతూ ఇంటి పన్ను బకాయి ఉన్న ఇంటి యజమానులు అలాగే నివేశతర భవన యజమానులు పన్ను బకాయిలు వెంటనే చెల్లించలవలసిందిగా విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా మొండి బకాయి దారులు పన్నులు చెల్లించగలిగి చెల్లించని వారిపై లీగల్ నోటీసులు జారీ చేసి చట్టరీత్యా తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఇప్పటి వరకు పన్నులు చెల్లించి పురపాలక సంఘం అభివృద్ధికి తోడ్పాటును అందించిన పట్టణ ప్రజలకు పురపాలక సంఘము తరుపున ధన్య వాదములు తెలిపారు. అదే విధంగా లీగల్ నోటీసులు అందుకున్న వారు పన్నులు చెల్లించినందుకు వారికి కూడా పురపాలక సంఘము తరుపున ధన్య వాదములు తెలిపారు. ఇప్పటి వరకు సుమారు 60 %శాతం పన్నులు వసూలు చేయడం జరిగిందని వారు తెలిపారు. మార్చి 31 నాటికి 100%పన్నుల వసూళ్లే లక్ష్యంగా రెవిన్యూ ఇనస్పెక్టర్ లు, సచివాలయాల సెక్రటరీలు, రెవిన్యూ సిబ్బంది ప్రణాళిక ప్రకారం విధులు నిర్వహిస్తున్నారని వారు తెలిపారు. ప్రతి రోజూ మున్సిపల్ కమిషనర్ శ్రీహరి బాబు పన్నుల వసూళ్లు పై సమీక్షిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సెక్రటరీ మాధవి, తదితర రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

## రైతుల సమస్యలను పరిష్కరించాలి

**అవినీతికి పాల్పడిన రెవిన్యూ సిబ్బందిపై చర్యలు తీసుకోవాలి**

**ఆర్డీవో కార్యాలయంలో అర్జీ అందజేసిన**

**మండల రైతు సంఘం మరియు రైతులు**




**చంద్రశేఖరపురం పెన్ పవర్ మార్చి 10**

చంద్రశేఖరపురం తహసిల్దార్ కార్యాలయంలో రైతుల సమస్యలను పరిష్కరించడంలో తీవ్ర నిర్లక్ష్యం వహిస్తూ అవినీతికి అక్రమాలకు పాల్పడుతున్నారని కనిగిరి డివిజనల్ కార్యాలయంలో సిఎస్పురం మండలం రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులు నిరసన తెలియజేసి అర్జీ సమర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆన్లైన్ లో రైతుల భూములు ఇతర పేర్ల మీద మార్చడం రాజకీయ నాయకుల ఒత్తిడికి తలొగ్గి రైతులను ఇబ్బంది పెట్టడం దౌర్జన్యం చేయడం కేసులు పెడతానని బెదిరించడం లాంటి చర్యలకు పాల్పడుతున్నారు భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం ఇప్పించడంలో జాప్యం చేస్తున్నారు కావున అక్రమాలకు అవినీతికి పాల్పడుతున్న సిబ్బందిపై తగిన చర్యలు తీసుకోవాలని కోరారు సిఎస్పురం గ్రామమునకు చెందిన సంగిశెట్టి ఓబులమ్మ పొలమును రిజిస్ట్రేషన్ చేసుకొని రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లు ముటేషన్ కోసం దరఖాస్తు చేసి 4 నెలలు అయినా సిఎస్పురం వీఆర్వో కాశయ్య తిప్పుకుంటున్నారని తెలిపారు అలాగే ముళ్లపాడు గ్రామంనకు చెందిన మాదాల వెంకట కొండయ్య చిన్న సన్నకారు రైతు ధ్రువీకరణ పత్రము కోసం అర్జీ పెట్టి సుమారు రెండు నెలలు అయినా వీఆర్వో మాల్యాద్రి ఇంతవరకు ఇవ్వలేదని అన్నారు రేగులచెలక గ్రామమునకు చెందిన యారవ వెంకటసుబ్బయ్య పొలమును ఇతరుల పేరు మీద ఆన్లైన్లో నమోదు చేశారని తెలిపారు సిఎస్పురం గ్రామమునకు చెందిన సంగిశెట్టి కిషోర్ సమాచార హక్కు చట్టం లో ఐదు నెలలు అర్జీ ఇచ్చిన సమాచారం ఇప్పటివరకు ఇవ్వలేదని అన్నారు ఇవి కాక మండలంలోని అనేక గ్రామాలలో సమస్యలు ఉన్నాయని పరిష్కరించాలని నిరసన తెలియజేసి అర్జీ సమర్పించారు ఈ కార్యక్రమంలో రైతు సంఘం మాజీ మండల కార్యదర్శి యు వెంకటేశ్వర్లు మండల కమిటీ సభ్యులు పామూరి నారాయణ బి రత్నం వై వెంకటసుబ్బయ్య ఎస్ అల్లూరయ్య వెంకటరత్నం పాల్గొన్నారు.

# పేటలో యువత పోరు పోస్టర్లు ఆవిష్కరణ

**పెన్ పవర్ చిలకలూరిపేట మార్చి 10:**


చిలకలూరిపేట : విద్యార్థులు, నిరుద్యోగుల పక్షాన నిలుస్తూ ఈనెల 12వ తేదీన నర్సరావుపేట లో వైఎస్ఆర్సీపీ ఆధ్వర్యంలో 'యువత పోరు'వైసీపీ కార్యాలయంలో ప్రజాప్రతినిధులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి పోస్టర్లు ఆవిష్కరించిన మాజీ మంత్రి వర్యులు విడదల రజిని ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూకూటమి ప్రభుత్వంలో మోసపోతున్న విద్యార్థులు, యువతకు తోడుగా వైఎస్ఆర్సీపీ నిలుస్తుంది. ఈనెల 12వ తేదీ ఉదయం 10 గంటలకు నర్సరావుపేట లోని వైస్సార్సీపీ జిల్లా కార్యాలయం నుంచి 'యువత పోరు' ర్యాలీ ప్రారంభం అయ్యి కలెక్టరేట్‌కు చేరుకుని జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తాం. విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, నిరుద్యోగ యువత పెద్ద ఎత్తున తరలివచ్చి ఈ ప్రభుత్వం చేస్తున్న మోసంపై గళం విప్పుదాంరాష్ట్రంలో టీడీపీ, బీజేపీ, జనసేన కలిసి కూటమి ప్రభుత్వం ఏర్పడి 9 నెలలైంది. ఇప్పటి వరకు ఒక్క హామీని కూడా అమలు చేయలేదు. ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్‌లోనూ సరైన కేటాయింపులు చేయలేదు. చంద్రబాబు రాష్ట్ర ప్రజలను దారుణంగా మోసం చేశారు.



వైయస్ రాజశేఖరరెడ్డి సీఎంగా ఉన్నప్పుడు ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని తెచ్చారు. ఈ పథకం ద్వారా ఎంతో మంది పేదలు ఉన్నత చదువులు అభ్యసించారు. డాక్టర్లు, ఇంజినీర్లుగా స్థిరపడ్డారు. వైయస్ జగన్ సీఎం అయ్యాక మరో అడుగు ముందుకు వేసి వసతిదీవెన పథకం కింద హాస్టల్ ఖర్చులు అందజేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకానికి తూట్లు పొడుస్తోంది. తక్షణం రూ.4,600 కోట్ల బకాయిలు చెల్లించాలి. ఫీజుల కోసం కళాశాలల యాజమాన్యాలు విద్యార్థులపై ఒత్తిడి తెస్తున్నారు. ఎన్నికల్లో రూ.3 వేల నిరుద్యోగ భృతి, 20 లక్షల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చారు. కానీ బడ్జెట్‌లో ఎక్కడా దీని ప్రస్తావన లేదు. వైయస్ జగన్ పాలనలో 17 మెడికల్ కాలేజీలకు శ్రీకారం చుడితే ఈ ప్రభుత్వం వాటిని ప్రైవేట్ పరం చేయడానికి సిద్ధమవుతోంది. కూటమి ప్రభుత్వ చర్యలను నిరసిస్తూ చేస్తున్న 'యువత పోరు'లో అందరూ భాగస్వాములు కావాలి. 'యువత పోరు'లో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, విద్యార్థులు, నిరుద్యోగ యువత పెద్ద ఎత్తున తరలిరావాలని కోరుతున్నాం. ఈ కార్యక్రమం లో యువజన విభాగం పల్నాడు జిల్లా అధ్యక్షులు కందుల శ్రీకాంత్, నాదెండ్ల జడ్పీటీసీ కాట్రగడ్డ మస్తానరావు, చిలకలూరిపేట ఎంపీపీ దేవినేని శంకర రావు, యడ్లపాడు మండల కన్వీనర్ జాలాది శంకర్, మాజీ ఎంపీపీ మద్దూరి భాస్కర రెడ్డి, మైనార్టీ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ షేక్ దరియవాలి, వైస్సార్సీపీ సీనియర్ నాయకులు కొప్పురావూరి పటేల్, సింగారెడ్డి కోటిరెడ్డి, మంగు ఏడుకొండలు మరియు పలువురు వైస్సార్సీపీ నాయకులు పాల్గొన్నారు .

## అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి






**చీరాల, పెన్ పవర్, మార్చి 10**

చీరాల నియోజకవర్గంలో అర్హులైన పేదలకు వెంటనే ఇళ్ల స్థలాలను మంజూరు చేయాలని దళిత బహుజన పార్టీ రాష్ట్ర కార్యదర్శి షేక్ జిలానిఅన్నారు. సందర్భంగా చీరాల తహసీల్దార్ కార్యాలయం వద్ద సోమవారం దళిత బహుజన పార్టీ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం చేపట్టారు. కూటమి ప్రభుత్వాన్ని ప్రజలు విశ్వసించి భారీ స్థాయిలో మెజార్టీతో గెలిపించాలని. అయితే ప్రభుత్వం కూడా పేదలకు ఇచ్చిన హామీలను కచ్చితంగా నెరవేర్చాల్సిన అవసరం ఉందన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదికలో 62 అర్జీలు

**అర్జీలను స్వీకరించిన జిల్లా కలెక్టర్ పి. అరుణ్ బాబు**



**పెన్ పవర్ చిలకలూరిపేట మార్చి 10:**

ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చే అర్జీల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి బాధ్యతతో పని చేయాలని జిల్లా కలెక్టర్ పి. అరుణ్ బాబు ఆదేశించారు. కలెక్టరేట్ లో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రెసెల్ సిస్టం) కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొని ప్రజల నుంచి 62 అర్జీలను స్వీకరించారు. జిల్లా కలెక్టర్ తో పాటు ప్రజల నుంచి అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్, డిఆర్ఓ, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు ఉన్నారు. వచ్చిన అర్జీలను ఆయా శాఖల అధికారులు సత్వరం పరిష్కరించేలా ప్రత్యేక శ్రద్ధ చూపాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 'ప్రజా సమస్యల పరి ష్కార వేదిక'లో వచ్చే ప్రతి అర్జీకి అర్థవంతమైన సమాధానం ఇస్తూ త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. మండలాల్లో జి ఎస్ డబ్ల్యూ ఎస్ సర్వేలు, పి4 సర్వేను పర్యవేక్షించాలని, మరియు ఎం ఎస్ ఎం ఈ సర్వే పురోగతిని కూడా పర్యవేక్షించాలని తెలిపారు.

## ధాన్యం వెంటనే కొనుగోలు ప్రారంభించాలి

**చీరాల, పెన్ పవర్, మార్చ్ 10 :**

చీరాల మండలం ఈపురుపాలెం పంచాయతీలోని రైతులను చీరాల నియోజకవర్గం వైయస్సార్ రైతు విభాగం అధ్యక్షుడు కావూరి రమణారెడ్డి రైతులను ధాన్యం కల్లాల్లో కలిసి వారితో మాట్లాడారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ ధాన్యం రెడీగా ఉన్న అధికారులు కొనుగోలు చేయడం లేదని తెలిపారు. ముందు పంట నమోదు రబీలో చేయించుకోమన్నారని ప్రస్తుతం రబీ కి ప్రభుత్వం అనుమతి ఇవ్వలేదు ఇక ఇవ్వలేరు అని అంటున్నారని తెలిపారు. ప్రభుత్వం ధర బస్తాకు 1750 రూపాయలు ఉండగా ప్రైవేట్ వ్యాపారస్తులు 1400 రూపాయలకు కొంటాం అంటున్నారని తెలిపారు . ఒక్క బస్తాకు 350 రూపాయలు రైతులకు నష్టం వస్తుందని వాపోయారు. ఈ సందర్భంగా రమణారెడ్డి మాట్లాడుతూ రబీ ధాన్యం కొనుగోలు వెంటనే ప్రారంభించాలని గతంలో ఫిబ్రవరిలోనే ప్రారంభించే వాళ్ళు ఇప్పుడు మార్చి 10వ తారీకు వచ్చిన ప్రారంభం కాలేదని, పందిళ్ళపల్లి, వేటపాలెం, చీరాల నగర్, ఈపురుపాలెం పంచాయతీలోని రైతులందరూ రబీలోనే అధికారులు పంట నమోదు చేయించినారు కనుక రైతులు దిగుబడులు రాక బాధపడుతుంటే ప్రభుత్వం కొనుగోలు మొదలు పెట్టకపోతే రైతులు బాగా నష్టపోతారని వెంటనే రబి కొనుగోలు ప్రారంభించాలని తెలిపారు.



# నిర్ణీత సమయంలో అర్జీలను పరిష్కరిస్తాం

## తాహసిల్దార్ వెంకటేశ్వర్లు నాయక్

**పెన్ పవర్ కారంపూడి మార్చి 10:-**

కారంపూడి మండల తహశీల్దార్ కార్యాలయంలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ఆర్. వెంకటేశ్వర్లు నాయక్ తో పాటు పలు శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలం లోని వివిధ గ్రామాల నుండి ప్రజలు వచ్చి మూడు అర్జీలు అందించారని తాహసిల్దార్ తెలిపారు . ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో అర్జీదారుల నుంచి వచ్చిన ప్రతి వినతిపత్రాన్ని పరిష్కరిస్తామని తహశీల్దార్ తెలిపారు. ప్రతి సోమవారం జరిగే ప్రజా సమస్య పరిష్కార వేదికను మండలంలోని ప్రజలందరూ వినియోగించుకోవాలని కోరారు.



పెన్ పవర్
గుంటూరు । బాపట్ల । పల్నాడు

## నేటి మహిళా సమాజానికి - స్ఫూర్తిదాయకం సావిత్రిబాయి పూలే



**పెన్ పవర్ బ్యూరో బాపట్ల మార్చి 10:**

నేటి మహిళా సమాజానికి స్ఫూర్తిదాయకము సావిత్రిబాయి పూలేనని కర్లపాలెం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఇనకొల్లు పోలీసు రావు అన్నారు. సోమవారం సావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగా మహిళా ఉపాధ్యాయులు, బాలికలు కలిసి ఆమె చిత్రపటానికి పూలమాలయేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ బాలిక విద్యను ప్రోత్సహించుటలోనూ, బాలికా పాఠశాల స్థాపించడంలోనూ సావిత్రిబాయి పూలే కృషి వెనలేనిది అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా ఉపాధ్యాయులు ఇందుమతి మాట్లాడుతూ మగువ లోకానికి మణిహారం సావిత్రిబాయి పూలే అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేస్తున్న బాలికలు.

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న మాజీమంత్రి ప్రత్తిపాటి







**పెన్ పవర్ చిలకలూరిపేట మార్చి 10:**

చిలకలూరిపేట : మున్సిపల్ చైర్మన్ షేక్ రఫానీ రంజాన్ మాసం సందర్భంగా ఆదివారం రాత్రి పట్టణంలోని 10 వ వార్డు, గుర్రాల చావిడి వద్ద ముస్లిం సోదరులకు ఇచ్చిన్న ఇఫ్తార్ విందులో మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరసోదరీమణులకు శుభాకాంక్షలు తెలిపిన ఆయన స్వయంగా వారికి ఆహార పదార్థాలు వడ్డించి, వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. విందు అనంతరం ముస్లింలు చేసిన ప్రత్యేక ప్రార్థనల్లో పుల్లారావు పాల్గొన్నారు. అల్లాహ్ దయతో రాష్ట్రప్రజలందరూ సుఖసంతోషాలతో జీవించాలని, కూటమిప్రభుత్వం మరో 15 ఏళ్లు అధికారంలో ఉండాలని పుల్లారావు ఆకాంక్షించారు. కార్యక్రమంలో జనసేన ఇంచార్జి తోట రాజా రమేష్, టీడీపీ నాయకులు షేక్ టీడీపీ కరిముల్లా, పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు పఠాన్ సమద్ ఖాన్, మధుమాల రవి, అల్లబక్షు, జానీ భాష, అబ్దుల్లా భాష, సయ్యద్ రఫీ, అబ్దుల్ రెహమాన్, ముల్లా కరిముల్లా, బేరింగ్ మౌలాలి, అబ్దుల్ రజాక్, అబ్దుల్ మజీద్, బిడింగ్ కరీముల్లా, షేక్ అజహర్ ముస్లిం మత పెద్దలు, నాయకులు, కార్యకర్తలు తదితులున్నారు.

# ప్రజా సమస్యలు పరిష్కార వేదిక కార్యక్రమంలో ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తున్న సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్

**పెన్ పవర్ బ్యూరో బాపట్ల మార్చి 10:**

బాపట్ల, జిల్లాలో ప్రజా సమస్యల పరిష్కారం వేదికలో వచ్చిన అర్జీల పై ప్రజలు సంతృప్తి చెందే విధంగా పరిష్క రించాలని జాయింట్ కలెక్టర్ ప్రఖర్ జైన్ అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ లో జాయింట్ కలెక్టర్ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో వచ్చిన అర్జీలను ప్రభుత్వం విధించిన గడువు లోగా పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులకు సూచించారు. రెవిన్యూ సదస్సుల్లో ప్రజల నుండి వచ్చిన అర్జీలను వారంలోగా పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు. జిల్లాలో వ్యవసాయ పంటల కోతలు పూర్తయి నందున జిల్లాలో నీటి పన్ను వసూలు చేయడానికి చర్యలు తీసుకోవాలని అధికారులకు చెప్పారు. జిల్లాలో పి4 సర్వేను వేగవంతంగా పూర్తి చేయడానికి చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు. పిఆర్ కోడ్ ప్రతి ఒక్కరు స్కాన్ చేసి సంబంధిత వివరాలను పూర్తి చేయాలని ఆయన చెప్పారు. క్యూఆర్ కోడ్ సంబంధించి జిల్లా అధికారులు గ్రామస్థాయిలో సచివాలయ సిబ్బంది అందరు కూడా కార్యాలయనికి వచ్చే ప్రజలతో క్యూఆర్ స్కాన్ చేయించి వివరాలను నమోదు చేయాలని ఆయన చెప్పారు. బాపట్ల జిల్లాలో 19వేల మంది సిబ్బంది ఉన్నారని అందరిచేత క్యూఆర్ కోడ్ స్కాన్ చేయించా లని ఆయన చెప్పారు. జిల్లాలో 2 లక్షల మంది ప్రజలతో క్యూఆర్ కోడ్ స్కాన్ చేయించ వలసిన లక్ష్యం ఉందని ఆయన చెప్పారు. హౌస్ హోల్డ్ సర్వే డేటా మిస్సింగ్ ఎంప్లాయిస్ డేటా వెంటనే అప్లోడ్ చేయాలని ఆయన అధికారులకు సూచించారు. ప్రభుత్వ సర్వేల నమోదులో వేటపాలెం మండలం వెనుకబడి ఉందని ఆయన అధికారులకు చెప్పారు. ప్రభుత్వ దాతల ప్రజల భాగస్వామ్యం పి4తో ప్రతి ఇంటికి అభివృద్ధి జీవితానికి ప్రగతి అనే వాల్ పోస్టర్లను జాయింట్ కలెక్టర్ ఆవిష్కరించారు. ఈసందర్భంగా జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ స్వయం సహాయక సంఘాల ద్వారా సైనిక వెల్ఫేర్ ఫండ్ కోసం సేకరించిన 10.30 లక్షల రూపాయల చెక్కును జాయింట్ కలెక్టర్ కు అందజేశారు. సైనిక్ వెల్ఫేర్ ఫండ్ కోసం కృషి చేసిన డిఆర్డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ ను ఏపీఎంలు ఏసీలను జాయింట్ కలెక్టర్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి జి. గంగాధర్ గౌడ్, బాపట్ల రెవెన్యూ డివిజనల్ అధికారి పి.గ్లోరియా, సర్వ శిక్ష అభియాన్ ప్రాజెక్ట్ ఆఫీసర్ నాగిరెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్, డి.ఆర్.డి.ఏ





ప్రాజెక్ట్ డైరెక్టర్ పద్మజ, డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ విజయలక్ష్మి , జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ విజయమ్మ, జిల్లా రవాణాశాఖ అధికారి పరంధామ రెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రామకృష్ణ, జిల్లా



సాంఘిక సంక్షేమ శాఖ అధికారి రాజ్ దిబోరా, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి శివలీల, తదితరులు పాల్గొన్నారు.

# స్వేచ్ఛగా తమ సమస్యలను విన్నవించుకున్న 89 మంది అర్జీదారులు

### చట్టపరిధిలో విచారించి పరిష్కరిస్తామని భరోసా ఇచ్చిన జిల్లా ఎస్పీ.



**పెన్ పవర్ బ్యూరో బాపట్ల మార్చి 10:**

నిర్దిష్ట గడువులోపు చట్ట పరిధిలో అర్జీలను పరిష్కరించాలని జిల్లా ఎస్పీ తుషార్ డూడి జిల్లా పోలీస్ అధికారులను ఆదేశించారు. "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పిజిఆర్ఎస్) కార్యక్రమాన్ని జిల్లా ఎస్పి సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో నిర్వహించారు. జిల్లా ఎస్పీ నిర్వహించిన పిజిఆర్ఎస్ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుండి వచ్చిన ఫిర్యాదీదారులు వారి వ్రాతపూర్వకమైన అర్జీలను అందజేసి స్వేచ్ఛగా తమ సమస్యలను విన్నవించుకున్నారు. ఫిర్యాదీదారులు ఇచ్చిన అర్జీలను స్వయంగా స్వీకరించి, వారి అర్జీలను పరిశీలించి, చట్ట పరిధిలో సమస్యలను పరిష్కరిస్తామని అర్జీదారులకు జిల్లా ఎస్పీ భరోసా కల్పించారు. సంబంధిత పోలీస్ అధికారులకు ఫోన్ చేసి "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమం ద్వారా వచ్చే అర్జీలను నిర్ణీత గడువు లోపు చట్ట పరిధిలో విచారించి పరిష్కరించాలన్నారు. పోలీస్ స్టేషన్ లకు, కార్యాలయాలకు వివిధ సమస్యలపై వచ్చే అర్జీదారుల పట్ల మర్యాదపూర్వకంగా వ్యవహరించాలన్నారు. అర్జీలు పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారం చూపాలని పోలీసు అధికారులను ఆదేశించారు. అర్జీల పరిష్కారం కోసం తీసుకున్న చర్యలకు సంబంధించిన నివేదికను పోలీస్ ప్రధాన కార్యాలయంలోని పిజిఆర్ఎస్ సెల్ కు పంపాలన్నారు. ప్రజా సమస్యలను పరిష్కరించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఉపేక్షించబోమని హెచ్చరించారు. జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమానికి ఈ రోజు కుటుంబ కలహాలు, అత్తారింటి వేధింపులు, ఆస్థి తగాదాలు, భూ వివాదాలు, ఆర్థిక లావాదేవీ మోసాలు, ఇతర పలు సమస్యలతో మొత్తం 89 అర్జీలు వచ్చాయి. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటు బాపట్ల డిఎస్పి రామాంజనేయులు, పిజిఆర్ఎస్ సెల్ ఎస్ఐ శ్రీనివాస్ ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.



# అవయవ దానం పై అవగాహన అవసరం

### అవయవ దానం పై అవగాహనతో ముగ్గురి ప్రాణాలు నిలబెట్టిన వరలక్ష్మి



**పెన్ పవర్ బ్యూరో బాపట్ల మార్చి 10:**

మరణం లోను జీవించే ఉంటారని, అటువంటి మహిళ బాపట్ల ప్రాంత వాసి కావటం గర్వకారణం గా ఉందని శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు అన్నారు. బ్రెయిన్ డెడ్ అయిన బాపట్ల వివేకానంద కాలనీకి చెందిన మహిళ కొపనాతి వరలక్ష్మి మృత్యువుతో పోరాడి అలసిపోయారు. బతికే అవకాశం లేని విషాదకరమైన సమయంలో వరలక్ష్మి కుటుంబం తీసుకున్న సాహసోపేతమైన అవయవదానం ముగ్గురి ప్రాణాలు నిలబెట్టడం ఎంతో సంతోషంగా ఉన్నా, వరలక్ష్మి కన్నుమూయటం కలచి వేస్తుందని ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు అన్నారు. అచేతనావస్థలో ఉన్నా మరొకరి ప్రాణాలు నిలబెట్టగలిగితే అంతకంటే గొప్ప విషయం మరొకటి ఉండదన్నారు. చనిపోయినా మరొకరిలో జీవించే వరాన్ని ప్రసాదించటం కొద్ది మందికి మాత్రమే అటువంటి అవకాశం దక్కుతుందన్నారు. మరణం నుంచి జననంలోకి వచ్చి ఎందరికో పునర్జన్మనివ్వటం ఒక మహా సంకల్పంగా నిలిచిపోతుందని నరేంద్ర వర్మ అన్నారు. ఇటువంటి మహా దానమైన అవయవదానంలో వరలక్ష్మి కుటుంబం తీసుకున్న ఈ నిర్ణయం ప్రతి ఒక్కరిలో స్ఫూర్తి నింపాలని అన్నారు. అవయవ దానం పై అవగాహన;పెరగాలన్నారు.

# హోళి నుంచి అమరావతి పనులు...

**అమరావతి, మార్చి 10 పెన్ పవర్:** అమరావతి రాజధానినిర్మాణానికి సంబంధించి కీలక పరిణామం. పనుల ప్రారంభానికి సంబంధించి ప్రభుత్వం ముహూర్తం సిద్ధం చేసింది. ఈనెల 12 నుంచి 15 మధ్య రాజధాని పునర్నిర్మాణ పనులు ప్రారంభించేందుకు ఖచ్చితమైన ముహూర్తాన్ని ఎంపిక చేయనున్నారు. ఈ మేరకు మంత్రి నారాయణ కీలక ప్రకటన చేశారు. దీంతో అమరావతి రాజధాని నిర్మాణ పనులు శరవేగంగా జరిగే పరిస్థితి కనిపిస్తోంది. గత అనుభవాల దృష్ట్యా మూడు సంవత్సరాల్లో పనులు పూర్తి చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేక వ్యూహాన్ని రూపొందించింది. అన్ని విధాలా అమరావతి రాజధానిని అందుబాటులోకి తేవాలన్నది సీఎం చంద్రబాబు ప్రత్యేక ప్రణాళిక.కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత అమరావతి రాజధాని విషయంలో కదలిక వచ్చింది. 2014లో టిడిపి అధికారంలోకి వచ్చిన తరువాత అమరావతి రాజధాని ఎంపిక జరిగింది. అందరి ఆమోదంతో ఏకాభిప్రాయంతో అమరావతిని ఎంపిక చేశారు. రాజధాని నిర్మాణ పనులు కూడా ప్రారంభం అయ్యాయి. అయితే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత సీన్ మారింది. అమరావతి రాజధాని స్థానంలో మూడు రాజధానుల అంశం తెరపైకి వచ్చింది. అయితే మూడు రాజధానుల నిర్మాణం పూర్తి చేయడంలో వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం అయింది. ఇప్పుడు మళ్లీ కూటమి అధికారంలోకి రావడంతో అమరావతి రాజధానిని శరవేగంగా పూర్తి చేయాలని సంకల్పంగా పెట్టుకుంది.కేంద్ర ప్రభుత్వం సైతం అమరావతి రాజధాని నిర్మాణానికి అన్ని విధాల సహకారం అందిస్తోంది. ఇప్పటికే 15 వేల కోట్ల రూపాయల సాయం ప్రకటించింది. మరోవైపు వివిధ సంస్థల ద్వారా పెట్టుబడి సేకరణ కూడా జరిగింది. అమరావతి రాజధాని నిర్మాణానికి దాదాపు 40 వేల కోట్ల రూపాయలు సమీకరించింది కూటమి ప్రభుత్వం. మరోవైపు వివిధ సంస్థలు సైతం తమ కార్యకలాపాలు ప్రారంభించేందుకు ముందుకు వచ్చాయి. ఒకవైపు ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణం.. ఇంకోవైపు ప్రైవేటు సంస్థల భవనాల నిర్మాణం కూడా ప్రారంభం కానుంది. గత అనుభవాల దృష్ట్యా 2028 నాటికి అమరావతి రాజధాని నిర్మాణం పూర్తి చేయాలని బలమైన సంకల్పంతో ముందుకు అడుగు వేస్తోంది రాష్ట్ర ప్రభుత్వం.2029 లో ఎన్నికలు జరగనున్నాయి. ఆ సమయానికి రాజధాని నిర్మాణం పూర్తి చేయాలన్నది కూటమి ప్రభుత్వం లక్ష్యం. తద్వారా రాజధాని నిర్మాణం పూర్తి చేశామని.. తమను ఆశీర్వదించాలని ప్రజల వద్దకు వెళ్లేందుకు కూటమి ఆలోచనగా తెలుస్తోంది. మున్సిపల్ శాఖ మంత్రి



నారాయణ అమరావతి రాజధాని నిర్మాణ పనులను పర్యవేక్షిస్తున్నారు. తమ సొంత శాఖ కంటే రాజధాని నిర్మాణానికి ఆయన అత్యంత ప్రాధాన్యమిస్తున్నారు. విలువైన సమయాన్ని కేటాయిస్తున్నారు.

**2029 కోసం ప్రణాళిక...**

ఏపీ సీఎం చంద్రబాబు మరోసారి అధికారంలోకి వచ్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. అందుకే ప్రజల్లోకి బలంగా వెళ్లాలని నిర్ణయించారు. అయితే అది బిజెపి, జనసేన లతో స్ట్రాంగ్ బంధానికే ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నారు. ముఖ్యంగా ప్రధాని మోదీ జపం పఠిస్తున్నారు. దీనికి కారణాలు లేకపోలేదు. చంద్రబాబు ఎక్కువగా సేఫ్ జోన్ చూస్తుంటారు. సేఫ్ గేమ్ ఆడేందుకు ప్రయత్నిస్తారు. ఎన్నికల సమయంలో లాభనష్టాలు బేరీజు వేసుకొని అడుగులు వేస్తుంటారు. అందుకే 2024లో హిట్ అయిన కాంబినేషన్ కొనసాగాలని కోరుకుంటున్నారు. మూడు పార్టీల కలయిక సూపర్ హిట్ కావడంతోనే చంద్రబాబు.. 2029 లోను ఇదే రిపీట్ చేయాలని భావిస్తున్నారు.2018లో ఎన్డీఏనుంచి బయటకు వచ్చిన చంద్రబాబు మూల్యం చెల్లించుకున్నారు. మోడీ ఆగ్రహానికి గురై అధికారానికి దూరమయ్యారు. గత ఐదేళ్లలో రాజకీయంగా ఇబ్బంది పడ్డారు. అందుకే మళ్ళీ అలాంటి తప్పు చేయకూడదని భావిస్తున్నారు. అందుకే జాతీయస్థాయిలో ప్రధాని మోదీని అనుసరిస్తున్నారు. వాస్తవానికి మోడీ చంద్రబాబు కంటే జూనియర్. ఈ విషయాన్ని చంద్రబాబు చాలా సార్లు చెప్పుకొచ్చారు కూడా. అయితే ఇప్పుడున్న రాష్ట్ర రాజకీయ సంక్లిష్ట పరిస్థితి దృష్ట్యా కేంద్రంతో ముందుకెళ్లాల్సిన అనివార్య పరిస్థితి చంద్రబాబుకి ఏర్పడింది. కేంద్ర ప్రభుత్వాన్ని ఏ విషయంలో కూడా చంద్రబాబు ప్రశ్నించడం లేదు. వీలైనంతవరకు విధేయత ప్రదర్శిస్తూ వస్తున్నారు. హిందీని రాష్ట్రాల మీద రుద్దేందుకు కేంద్రం ప్రయత్నిస్తుండడం పై విపక్షాలు ఆగ్రహంతో ఉన్నాయి. మరోవైపు జనాభా ప్రాతిపదికన డీ లిమిటేషన్ చేస్తే దక్షిణాది రాష్ట్రాలకు తీరని అన్యాయం జరుగుతోందని ఆందోళన వ్యక్తం అవుతోంది. అయితే ఎన్డీఏలో కీలక భాగస్వామిగా ఉన్న చంద్రబాబు ఈ విషయంలో నోరు మెదపడం లేదు.ఏపీలో పవన్ కళ్యాణ్ విషయంలో చంద్రబాబు ఎన్నడూ చూపని రాజకీయ ఉదారత చూపిస్తున్నారు. పవన్ కళ్యాణ్ కు ఏపీ డిప్యూటీ సీఎం పదవి ఇచ్చారు. ఏపీలో అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ఆయన ఫోటో పెట్టించారు. నాగబాబును ఎమ్మెల్సీ చేసి మంత్రిగా అవకాశం ఇస్తున్నారు. అయితే ఇక్కడే ఒక రకమైన పరిస్థితి కనిపిస్తోంది. కేంద్రంలో మోదీని, రాష్ట్రంలో పవన్ కళ్యాణ్ను ప్రాధాన్యం ఇస్తే సరిపోతుందా.. తమ పరిస్థితి ఏంటని టిడిపి శ్రేణులు ప్రశ్నిస్తున్నాయి. ముఖ్యంగా 21 మంది ఎమ్మెల్యేలు ఉన్న జనసేనకు నాలుగు మంత్రి పదవులు ఇస్తే.. ఏంటనేది ఇప్పుడు ప్రశ్న. ఇంకోవైపు బిజెపి సైతం తమకు మరో మంత్రి పదవి కావాలని కోరుకుంటుంది. అయితే చంద్రబాబుకు ఇవేవీ కనిపించడం లేదు.. ఇవేవీ వినిపించడం లేదు. ఆయన దృష్టి అంత 2029 ఎన్నికలపైనే ఉంది.

# ఇంట గెలవని... జగన్..రచ్చ గెలుస్తాడా



**విజయవాడ, మార్చి 10, పెన్ పవర్:** ఇంట గెలచి రచ్చ గెలవమన్నారు పెద్దలు. వైసీపీ అధినేత వైఎస్ జగన్ మాత్రం ఇంట గెలవలేకపోతున్నారు. ఆయన కుటుంబసభ్యులే దూరమయ్యారు. రాజకీయాల్లో జగన్ కు ఇది చాలా ఇబ్బంది కరమైన పరిణామం. ఎందుకంటే .. కుటుంబ సభ్యుల మద్దతు లేని జగన్ ఇక జనం సపోర్టు ఎలా పొందుతారన్న ప్రశ్నకు వారి వద్ద నుంచి సమాధానం బహుశా రాకపోవచ్చు. 2019 ఎన్నికలకు ముందు వరకూ ఒక్కటిగా ఉండే వైఎస్ కుటుంబం వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత విడిపోయారు. కారణాలు బయటకు ఏవైనా చెప్పొచ్చు. ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకోవచ్చు. కానీ సామాన్య ప్రజలకు మాత్రం వైఎస్ కుటుంబంలోని విభేదాలే బయటకు కనిపిస్తాయి. గత ఎన్నికలలో వైసీపీ ఘోర ఓటమికి ఇది కూడా కారణమని చెప్పడంలో ఎంతమాత్రం అతిశయోక్తి లేదు. వైఎస్ జగన్ సొంత పార్టీ పెట్టుకుని తాను రాజకీయంగా ఎదిగి ఉండవచ్చు. కానీ 2014కు ముందు నుంచే జగన్ కు తల్లి విజయమ్మ, సోదరి వైఎస్ షర్మిల మద్దతు రాజకీయంగా పుష్కలంగా లభించేది. ఇద్దరూ అలుపెరగకుండా జగన్ విజయం కోసం పనిచేశారు.షర్మిల అయితే జగన్ జైలులో ఉన్న సమయంలో సుదీర్ఘ పాదయాత్ర చేసి సోదరుడికి అండగా నిలిచారు. విజయమ్మ కూడా రేయింబవళ్లూ జగన్ ను గెలిపించాలంటూ ఊరూ వాడ తిరిగి ప్రచారాన్ని నిర్వహించారు. ఫలితంగా 2019 ఎన్నికల్లో జగన్ అధికారంలోకి రాగలిగారు. వంద శాతం వీరి వల్లనే కాకపోయినా ముప్పయి శాతం మాత్రం వైసీపీ విజయంలో వీరిద్దరి పాత్ర ఉందన్నది ఎవరూ కాదనలేరు అదే 2024 ఎన్నికలకు వచ్చేసరికి జగన్ కు అంతా దూరమయ్యారు. తల్లి విజయమ్మ కూడా కుమారుడికి మద్దతుగా నిలవడం లేదు. అప్పుడప్పుడూ ఇడుపులపాయకు వచ్చినప్పుడు మినహా జగన్ ను ఆమె కలవడం లేదు. జగన్ వెళ్లి ఆమెను కలసి మాట్లాడింది. దీంతో పాటు ఆస్తుల తగాదాలు ఇప్పుడు మరింత దూరాన్నిపెంచాయి. న్యాయస్థానాలను ఆశ్రయిస్తుండంతో కుటుంబ సభ్యుల రచ్చ రాజకీయంగా జగన్ కే ఎక్కువ నష్టం చేకూరుస్తుందన్నది విశ్లేషకుల అభిప్రాయం. వైఎస్ షర్మిలకు పోయేదేమీ లేదు. ఆమె అధికారంలోకి వస్తానని ఊహించుకోవడం లేదు. అలాగే కాంగ్రెస్ పార్టీ పవర్ లోకి వచ్చే అవకాశం లేదు. దీంతో ఏదైనా నష్టం జరిగితే అది జగన్ కే జరుగుతుంది. ప్రతి కుటుంబంలో రక్త సంబంధీకుల మధ్య వైరుధ్యాలు,ఆస్తి తగాదాలున్నప్పటికీ రాజకీయాల్లో మాత్రం వాటికి దూరంగా ఉండాలి. ప్రజాజీవితంలో ఉన్నప్పుడు జనం వాటిని గమనిస్తారు. ద సొంత తల్లిని, చెల్లిని జగన్ మోసం చేస్తే ఇక జనాన్ని ఎందుకు మోసం చేయరంటూ గత ఎన్నికల నుంచి టీడీపీ, జనసేన నేతలు పెద్దయెత్తు చేసిన విమర్శలు జనంలోకి బాగా చొచ్చుకు వెళ్లాయి. కానీ జగన్ మాత్రం పట్టించుకోలేదు. దీనికితోడు వైఎస్ వివేకాహత్య కూడా జగన్ గెలుపుకు ఆటంకంగా మారింది. ఇటు కుటుంబంలో ఎవరి మద్దతు లేకపోవడంతో పాటు పైగా విమర్శలు కూడా వారి నుంచి జోరుగా వస్తుండటం జగన్ కు రాజకీయంగా ఇబ్బందులే తప్ప భవిష్యత్ లోనూ ఇవి ఏమాత్రం సరికాదన్న కామెంట్స్ వైసీపీ నేతలే అంటుండటం విశేషం.

# శ్రీశైలానికి భూగర్భ మార్గం

**కర్నూలు మార్చి 10, పెన్ పవర్:** ఏపీ, తెలంగాణ రాష్ట్రాల మధ్య రాకపోకలు సాగించే ప్రధాన మార్గాల్లో హైదరాబాద్ ? శ్రీశైలం జాతీయ రహదారి ఒకటి. ఈ రహదారి నిత్యం రద్దీగా ఉంటుంది. రాయలసీమ ప్రాంతాలకు వెళ్లేవారు చాలామంది ఈ రహదారి ద్వారానే ప్రయాణిస్తుంటారు. అయితే, పెరుగుతున్న ట్రాఫిక్ సమస్యకు చెక్ పెట్టేందుకు తద్వారా వాహనదారుల ఇబ్బందులను తొలగించేందుకు ఈ జాతీయ రహదారి విస్తరణకు కేంద్రం రెడీ అయింది. అయితే, ఈ మార్గంలో అమ్రాబాద్ టైగర్ రిజర్వు ఫారెస్ట్ ఉండటంతో 30 అడుగుల ఎత్తులో 62.5 కిలో మీటర్లు మేర ఎలివేటెడ్ కారిడార్ నిర్మించాలని నిర్ణయించారు. ఇందుకోసం కొద్ది నెలల క్రితం అధ్యయనం కూడా చేశారు. తాజాగా.. ఎలివేటెడ్ కారిడార్ కాకుండా భూగర్భం గుండా రహదారి నిర్మించే అవకాశాన్ని పరిశీలిస్తున్నట్లు సమాచారం.అమ్రాబాద్ టైగర్ రిజర్వు పారెస్టులో ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి అటవీశాఖ అనుమతులతోపాటు ఎన్టీసీఏ (జాతీయ పులుల సంరక్షణ మండలి) అనుమతులు కూడా అవసరం ఉంటుంది. ప్రస్తుతం ఈ ప్రాంతంలో రాత్రి 9 నుంచి ఉదయం 6గంటల వరకు రాకపోకలకు నిషేధం ఉంది. పెద్ద పులులు, ఇతర వన్యప్రాణుల సంచారం రాత్రివేళ ఎక్కువగా ఉండటమే ఇందుకు కారణం. అయితే, తాజాగా.. ఎలివేటెడ్ కారిడార్ నిర్మిస్తే వన్య ప్రాణులపై ప్రభావం పడుతుందని నిపుణులు అంటున్నారు. మార్గంమధ్యలో ఫర్హాబాద్ గేటు వద్ద ఇరువైపులా ర్యాంపుల నిర్మాణానికి జాతీయ ఉపరితల రవాణాశాఖ అధికారులు ప్రతిపాదించగా అటవీశాఖ తిరస్కరించింది. మార్గంమధ్యలో ఎక్కడా ర్యాంపులు ఉండొద్దని స్పష్టం చేసింది.అటవీశాఖ అనుమతులు రావడం కష్టంగా మారడంతో హైదరాబాద్ ? శ్రీశైలం రహదారి విస్తరణకు ఎలివేటెడ్ కారిడార్ కు బదులుగా భూగర్భమార్గంపై కేంద్రం దృష్టిసారించింది. భూగర్భ రహదారి నిర్మిస్తే అటవీ, ఎన్టీసీఏ అనుమతుల సమస్య ఉండదు. ఈ నేపథ్యంలోనే ఈ ప్రతిపాదనపై కేంద్రం ఆలోచన చేస్తోంది. ఈ మేరకు అధ్యయనం చేయాలని అధికారులకు ఆదేశాలు వెళ్లాయి. కొద్దివారాల్లో అధ్యయనం ప్రక్రియను మొదలుపెట్టే అవకాశం ఉంది.ఎలివేటెడ్ కారిడార్ అంచనా వ్యయం రూ. 7వేల కోట్లు. అదే భూగర్భ మార్గమైతే కిలో మీటర్ కు రూ.200 కోట్ల చొప్పున రూ.10వేల కోట్ల వరకు ఖర్చు అయ్యే అవకాశం ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ప్రస్తుతం రహదారి అనేక మలుపులతో ఉంది. భూగర్భమార్గం ద్వారా అయితే నేరుగా ఉంటుంది. అయితే, భూగర్భ మార్గంపై అధ్యయనం చేసిన తరువాత హైదరాబాద్ ? శ్రీశైలం జాతీయ రహదారి విస్తరణలో కేంద్రం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో వేచి చూడాల్సిందే.

# తండ్రా బాటలోనే మెచ్యూర్డ్.. రాటు దేలుతున్న లోకేష్

**గుంటూరు, మార్చి 10, పెన్ పవర్:** నారా లోకేశ్.. తెలుగు రాష్ట్రాల రాజకీయాల్లో పరిచయం అక్కరలేని నేత. టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయకుడు వారసుడిగా రాజకీయాల్లోకి వచ్చాడు. అయితే ఇంగ్లిష్ మీడియం చదువులు, రాజకీయ అనుభం లేకపోవడంతో మొన్నటి వరకు ఇబ్బంది పడ్డారు. కానీ, ఇప్పుడు బాగా రాటుదేలుతున్నారు. మెచ్యూర్డ్ రాజకీయాలు చేస్తున్నారు.టీపీపీ అధినేత నారా చంద్రబాబు నాయకుడు రాజకీయ వారసుడు నారా లోకేశ్ తండ్రి విజనరీ. భవిష్యత్‌ను అంచనా వేసి పనులు చేయగల నేర్పరి. అయితే ఆయన వారసుడిగా వచ్చిన లోకేష్ తండ్రి వ్యూహాలను అందుకోగలరా అన్న డౌట్లు చాలా మందిలో ఉన్నాయి. టీడీపీలోనూ ఈ విషయంలో అనుమానాలు ఉన్నాయి. అయితే.. అందతా గతం అంటున్నారు లోకేశ్‌ను దగ్గరి నుంచి గమనిస్తున్నవారు. లోకేశ్ ఇప్పుడు బాగా రాటుదేలుతున్నారు. గడిచిన ఐదేళ్లు విపక్షంలో ఉన్న సమయంలో లోకేష్ తనలోని నాయకత్వ ప్రతిభకు పదును పెట్టారు. యువగళంపేరుతో ఆయన చేపట్టిన పాదయాత్ర లోకేశ్‌తోపాటు పార్టీకి మంచి మైలేజీ తెచ్చింది. ఇప్పుడు టీడీపీ వ్యవహారాలను మొత్తం తానే చూసుకుంటున్నాడు. అదే సమయంలో మిత్రపక్షం జనసేనతో బంధం మరింత బలోపతం చేస్తున్నారు. జన సేనాని పవన్ కళ్యాణ్‌ను పవనన్న అని పిలుస్తూ మెచ్యూర్డ్‌గా పాలిటిక్స్ చేస్తున్నారు. ఏ చిన్న అవకాశం వచ్చినా వదలకుండా పవన్‌ను కలుపుకుపోతున్నారు. ఇటీవల పవన్ కళ్యాణ్‌ను ఉద్దేశించి మాజీ సీఎం జగన్ కార్పొరేటర్‌కు ఎక్కువ.. ఎమ్మెల్యేకు తక్కువ అని సెటైర్లు వేశారు. దానిపైనా లోకేశ్ రియాక్ట్ అయ్యారు. పవన్ జోలికి వస్తే కబడ్దార్ అని వైసీపీ అధినేతకు మాస్ వార్నింగ్ ఇచ్చారు. పవన్ సత్తా ఏమిటో ఆయన స్థాయి ఏమిటో లోకేశ్ వివరించిన తీరు జనసైనికులను సైతం ఆకట్టుకుంది. మరో అంశంలో కూడా లోకేశ్ జన సేనానిని మనసారా అభినందించారు.ఇక జనసేన తరఫున ఎమ్మెల్సీగా నామినేషన్ వేయడానికి వచ్చిన నాగబాబుతరఫున లోకేశ్ కూడా వచ్చారు. నాగబాబుతో కలిసి అడుగులు వేశారు. ఆయన నామినేషన్ దాఖలుచేసినంతసేపు ఆయన వెంటే ఉన్నారు. నాగబాబుతో కరచాలనం చేసి స్వాగతం పలికారు. ఇవన్నీ లోకేష్ పొలిటికల్ మెచ్యూరిటీకి నిదర్శనం అంటున్నారు రాజకీయ విశ్లేషకులు. ఇక పవన్‌ను? నారా లోకేశ్ పవనన్నా అని వేదికల మీద సంబోధించడం, అల్లుకుపోవడం మిత్రపక్షానికి ఇస్తున్న ప్రాధాన్యతను తెలియజేస్తుంది.నారా చంద్రబాబు నాయకుడు ప్రతీ విషయాన్ని దూరదృష్టితో ఆలోచిస్తారు. ఇప్పుడు లోకేశ్ కూడా తండ్రి బాటలోనే అడుగులు వేస్తున్నారు. మిత్రుల మనసులు ఆకట్టుకుంటున్నారు. ఏపీలోని కూటమి ప్రభుత్వంలో టీడీపీ పెద్ద పార్టీ. జనసేన, బీజేపీ అవసరం లేకుండానే ప్రభుత్వం నడపగలదు. కానీ,లోకేష్ అలా వ్యవహరించడం లేదు. మిత్రపక్షాలకు సముచిత గౌరవం ఇస్తున్నారు. మిత్ర ధర్మం పాటిస్తున్నారు. మిత్రులను దూరం చేసుకోవాలని టీడీపీ అనుకోవడం లేదు. మిత్రులను పల్లెతు మాట కూడా పడనివ్వడం లేదు. వారికి దెబ్బ తగిలితే తనకు తగిలినట్లు భావిస్తున్నారు. అందుకే పవన్, లోకేశ్ వ్యూహాలు అదుర్స్ అంటున్నారు టీడీపీ, జనసేన శ్రేణులు.

# నాగబాబుకు 50 లక్షలుపైగా అప్పులు



**ఏలూరు, మార్చి 10, పెన్ పవర్:** టాలీవుడ్ నటుడు నాగబాబు గురించి అందరికీ తెలిసే ఉంటుంది ఈయన ఒకప్పుడు సినిమాల్లో కీలకపాత్రలో నటించి ప్రేక్షకులను ఆకట్టుకున్నాడు. ఇటీవల రాజకీయాల్లో బిజీగా ఉంటున్నాడు. తన తమ్ముడు పవన్ కళ్యాణ్ స్థాపించిన జనసేన కార్యక్రమాల్లో బిజీగా ఉంటున్నాడు. తమ్ముడిని ఎవరైన ఏదైనా అంటే అస్సలు ఊరుకోడు. సోషల్ మీడియా వేదికగా కడిగిపడేస్తాడు. నిత్యం ఏదొక విషయం పై మాట్లాడుతూ వార్తల్లో హైలెట్ అవుతున్నాడు. తాజాగా ఈయన ఎమ్మెల్సీ ఎన్నికల బరిలో నిలిచాడు. ఈ సందర్భంగా ఆయన తన ఆస్తుల వివరాలను బయట. అయితే అందులో చిరంజీవికి పవన్ కళ్యాణ్ కి అప్పు ఉన్నట్లు ఆయన తెలిపారు ప్రస్తుతం ఇది చర్చనీయాంశంగా మారింది..ఆయన తనపై ఎటువంటి క్రిమినల్ కేసులు లేవని చెప్పాడు. ఎన్నికల సంఘానికి సమర్పించిన అఫిడవిట్ ప్రకారం, ఆయన వద్ద మ్యూచువల్ ఫండ్స్, బాండ్ల రూపంలో మొత్తం రూ. 55.37 కోట్ల పెట్టుబడులు ఉన్నాయి. నాగబాబు చేతిలో ప్రస్తుతం రూ. 21.81 లక్షల నగదు ఉండగా, బ్యాంకుల్లో రూ. 23.53 లక్షలు డిపాజిట్‌గా ఉన్నట్లు తెలిపారు. అలాగే, ఇతరులకు రూ. 1.03 కోట్లు అప్పుగా ఇచ్చినట్టు వెల్లడించారు. ఆయన వద్ద రూ. 67.28 లక్షల విలువైన బెంజ్ కారు, రూ. 11.04 లక్షల విలువైన హ్యుందాయ్ కారు ఉన్నాయని వివరించారు. నాగబాబు తన వద్ద రూ. 18.10 లక్షల విలువైన 226 గ్రాముల బంగారం, రూ. 16.50 లక్షల విలువైన 55 క్యారెట్ల వజ్రాలు ఉన్నట్లు పేర్కొన్నారు. అదేవిధంగా, ఆయన భార్య వద్ద రూ. 57.9 లక్షల విలువైన 724 గ్రాముల బంగారం, రూ. 21.40 లక్షల విలువైన 20 కేజీల వెండి ఉన్నాయని తెలిపారు. మొత్తం రూ. 59.12 కోట్ల చరాస్తులు ఉన్నాయని తెలిపారు..అదే విధంగా భూమి వివరాలు కూడా పొందుపరిచారు.. రంగారెడ్డి జిల్లాలో వేర్వేరు ప్రాంతాల్లో రూ. 3.55 కోట్ల విలువైన 2.39 ఎకరాల భూమి, మెదక్ జిల్లా నర్సాపూర్‌లో రూ. 32.80 లక్షల విలువైన 3.28 ఎకరాలు ఉన్నాయని తెలిపారు.. అలాగే మరో రూ. 50 లక్షల విలువైన 5 ఎకరాల భూమి, రంగారెడ్డి జిల్లా టేకులపల్లిలో రూ. 53.50 లక్షల విలువైన 1.07 ఎకరాల భూమి ఉన్నట్లు పేర్కొన్నారు.హైదరాబాద్ మణికొండలో రూ. 2.88 కోట్ల విలువైన 460 చదరపు అడుగుల రెసిడెన్షియల్ విల్లా కలిగి ఉన్నట్టు పేర్కొన్నాడు. వాటి విలువ 11 కోట్ల వరకు ఉంటుందని ఆయన అన్నారు. ఆస్తుల విషయంతో పాటుగా అప్పులు ఉన్నట్లు తెలిపాడు. చిరంజీవి నుంచి రూ. 28.48 లక్షలు, తమ్ముడు పవన్ కళ్యాణ్ నుంచి రూ. 6.9 లక్షల రుణం తీసుకున్నట్లు అఫిడవిట్‌లో పేర్కొన్నారు. బ్యాంకుల్లో కూడా అప్పులు ఉన్నట్లు తెలిపారు. ప్రస్తుతం ఇది హాట్ టాపిక్ అవుతుంది.. మరి ఈయన ఎన్నికల్లో పోటీ చేసి ఎలాంటి విజయాన్ని అందుకుంటాడో చూడాలి.. పవన్ కళ్యాణ్ ఏపీ డిప్యూటీ సీఎం గా బాధ్యతలు చేపట్టారు. ప్రస్తుతమైన రాజకీయాల్లో బిజీగా ఉన్నారు. ఇక నాగబాబు అన్న చిరంజీవి సినిమాల్లో బిజీగా ఉన్నారు.

# రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

**అళ్లగడ్డ: పెన్ పవర్:** ఆళ్లగడ్డ మండలంలోని చింతకొమ్మదిన్నె గ్రామం వద్ద ఆదివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో పిట్టల సుధాకర్ అనే యువకుడు దుర్మరణం చెందారు. కడపకు చెందిన ముగ్గురు వ్యక్తులు మహానంది దర్శనం కోసం వెళ్లి తిరిగి కార్లో వస్తుండగా చింతకొమ్మదిన్నె సమీపంలో వారు ప్రయాణిస్తున్న కారు మోరీ ని ఢీకొనింది. ఈ ఘటనలో కారు డ్రైవ్ చేస్తున్న సుధాకర్ మరణించగా వెంకటేశ్వర్లు మనీష్ కుమార్, రాహుల్ అనే వ్యక్తులు గాయపడినట్లు సమాచారం తెలియగానే ఆలాగడ్డ డిఎస్పి ప్రమోద్, రూరల్ సీఐ మురళీధర్ రెడ్డి హుటా హుటిన సంఘటన స్థలానికి చేరుకున్నారు గాయపడిన వారిని అసుపత్రికి తరలించినట్లు రూరల్ సీఐ మురళీధర్ రెడ్డి తెలిపారు.

# బోల్తా పడ్డ ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు.. ముగ్గురికి తీవ్ర గాయాలు

**ఏలూరు: పెన్ పవర్:** ఏలూరు దగ్గర ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు సోమవారం ఉదయం బోల్తా పడింది. ఈ ప్రమాద సమయంలో బస్సులో 40 మంది ప్రయాణికులు ఉన్నారు. ముగ్గురికి తీవ్ర గాయాలు కాగా.. మిగిలినవారికి స్వల్ప గాయాలయ్యాయి. వారిని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. విశాఖ నుంచి గుంటూరు వెళ్తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకుంది. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది సహాయక చర్యలు చేపడుతోంది. క్షతగాత్రులు గుంటూరు విశాఖపట్నం అనకాపల్లి ప్రాంతాల వారుగా గుర్తించారు

# పాకిస్థాన్‌లో ఫైనల్ జరిగితే ఇండియా గెలిచేదా.. వసీం అక్రమ్ ఏమన్నాడంటే..?



**హైదరాబాద్ పెన్ పవర్:** ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫిని భారత్ గెలుచుకుంది. టోర్నీ అంతటా అద్భుతంగా రాణించిన రోహిత్ సేన ఫైనల్లో కూడా అంచనాలను అందుకుంటూ మూడోసారి ఈ టైటిల్ ను తమ ఖాతాలో వేసుకుంది. భారత్ విజయంపై టోర్నీలో పాల్గొన్న ఇతర జట్లు సంతృప్తికరంగా లేవు. ఎందుకంటే దుబాయ్ లోనే ఇండియా మ్యాచ్ లు ఆడడం కలిసొచ్చిందని.. వారికి అది హోమ్ గ్రౌండ్ కింద మారిపోయిందని ఇతర జట్లు తమ నిరాశను వ్యక్తం చేశాయి. అయితే ఈ విషయంలో టీమిండియాకు పాక్ దిగ్గజ పేసర్ వసీం అక్రమ్ అండగా నిలిచాడు. దుబాయ్ లోనే కాకుండా ప్రపంచంలో భారత్ ఎక్కడైనా టైటిల్ గెలవగలదని వసీం అక్రమ్ అభిప్రాయపడ్డాడు. అక్రమ్ మాట్లాడుతూ.. " ప్రస్తుత భారత జట్టు ప్రపంచంలో ఎక్కడ టోర్నీ జరిగినా గెలవగలదు. భారత్ తమ మ్యాచ్ లన్నీ దుబాయ్ లో ఆడాలని నిర్ణయించుకుంది. ఒకవేళ ఇండియా పాకిస్తాన్‌లో ఆడి ఉంటే, వారు అక్కడ కూడా గెలిచి ఉండేవారు. 2024 టీ20 ప్రపంచ కప్‌లో ఒక్క మ్యాచ్ కూడా ఓడిపోకుండా టైటిల్ గెలిచారు. ఛాంపియన్స్ ట్రోఫీలోనూ ఒక్క మ్యాచ్ కూడా ఓడిపోకుండా గెలిచారు".అంతేకాదు న్యూజిలాండ్, ఆస్ట్రేలియాలతో జరిగిన టెస్ట్ సిరీస్ ఓటములను తట్టుకుని రోహిత్, గంభీర్ లకు అండగా నిలిచినందుకు బీసీసీఐని అక్రమ్ ప్రశంసించాడు. బీసీసీఐ,భారత ప్రభుత్వం ఛాంపియన్స్ ట్రోఫీ కోసం టీమిండియాను పాకిస్థాన్ పంపించడానికి గ్రీన్ సిగ్నల్ ఇవ్వలేదు. దీంతో పాకిస్థాన్ క్రికెట్ బోర్డు, ఐసీసీ, బీసీసీఐ హైబ్రిడ్ మోడల్‌ను నిర్ణయించాయి. సెమీ ఫైనల్ ఫైనల్ మ్యాచ్ తో సహా అన్ని మ్యాచ్ లను దుబాయ్ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలోనే నిర్వహించారు. టోర్నీ సాగుతున్న కొద్దీ చాలా వివాదాలకు దారి తీసింది. ఇతర దేశాలకు దుబాయ్ నుంచి పాకిస్థాన్ కు ప్రయాణించడం కష్టంగా అనిపించింది. సెమీ ఫైనల్ సమయంలోసౌతాఫ్రికా, న్యూజిలాండ్ జట్లు టోర్నీ షెడ్యూల్ పై తమ అసహనాన్ని చూపించాయి. దుబాయ్ ఇంటర్నేషనల్? క్రికెట్ స్టేడియంలో ఆదివారం జరిగిన ఫైనల్లో ఇండియా 4 వికెట్ల తేడాతో కివీస్ పై నెగ్గింది. మొదట బ్యాటింగ్ చేసిన న్యూజిలాండ్ నిర్ణీత 50 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 251 పరుగుల మోస్తరు స్కోర్ చేసింది. లక్ష్య ఛేదనలో భారత్ 49 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 254 పరుగులు చేసి గెలిచింది. భారత విజయంలో రోహిత్ శర్మ (76: 83 బంతుల్లో 7 ఫోర్లు, 3 సిక్సర్లు) హాఫ్ సెంచరీతో కీలక పాత్ర పోషించాడు. 48 పరుగులు చేసి అయ్యర్ రాణించాడు.


# ఎవరింటికి వాళ్ళే.. ఈ సారి బస్ పరేడ్ వేడుకలు లేవు.. కారణమిదే!

**హైదరాబాద్ పెన్ పవర్:** ఛాంపియన్స్ ట్రోఫీ గెలిచి ఫుల్ జోష్ మీదున్న టీమిండియా ఆటగాళ్ళు సోమవారం (మార్చి 10) ఇండియాకు బయలుదేరనున్నారు. భారత్ లో అడుగుపెట్టగానే ఎప్పటిలాగే ఈ సారి గ్రాండ్ వేడుకలు నిర్వహించడానికి బీసీసీఐ ఆసక్తి చూపించనట్టు సమాచారం. ఆదివారం దుబాయ్‌లో ఛాంపియన్స్ ట్రోఫీ విజయం తర్వాత భారత క్రికెట్ జట్టు వేర్వేరు నగరాలకు విడివిడిగా బయలుదేరనుంది. అనగా ఎవరి ఇంటికి వారు ప్రయాణమవుతారు. గత ఏడాది టీ20 ప్రపంచ కప్ గెలిచిన తర్వాత గ్రాండ్ గా టీమిండియా విజయోత్సవాన్ని పురస్కరించుకొని ఇండియాలో గ్రాండ్ గా పరేడ్ వేడుకలు నిర్వహించిన సంగతి తెలిసిందే.ఈ సారి మాత్రం ఆటగాళ్లకు రెస్ట్ కల్పించాలని బీసీసీఐ భావిస్తోందట. మార్చి 22న ఐపీఎల్ ప్రారంభం కావడంతో ఆటగాళ్లకు అలసిపోకుండా ఉండడానికి ఇండియాలో ఎలాంటి వేడుకలు నిర్వహించట్లేదట. ప్లేయర్లందరూ రెస్ట్ తీసుకొని ఆయా ఫ్రాంచైజీల దగ్గరకు చేరడానికి స్వల్ప విరామం అవసరమని బీసీసీఐ భావిస్తున్నట్టు సమాచారం. భారత ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ సోమవారం సాయంత్రం న్యూఢిల్లీలోని ఇందిరా గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకోనున్నాడు. గత ఏడాది జూలైలో భారత జట్టు ప్రధాన కోచ్ గా బాధ్యతలు స్వీకరించిన తర్వాత గంభీర్‌కు ఛాంపియన్స్ ట్రోఫీ తొలి ఐసీసీ టైటిల్. చాంపియన్స్ ట్రోఫీలో అజేయ, అద్భుతమైన ఆటను కొనసాగించిన టీమిండియా అనుకున్నది సాధించింది. ఛేజింగ్‌లో కెప్టెన్ రోహిత్ శర్మ (83 బాల్స్‌లో 7 ఫోర్లు, 3 సిక్సర్లతో 76) జట్టును ముందుండి



నడిపించడంతో ముచ్చటగా మూడోసారి విజేతగా నిలిచింది. దుబాయ్ వేదికగా ఆదివారం (మార్చి 9) జరిగిన మెగా ఫైనల్లో 4 వికెట్ల తేడాతో న్యూజిలాండ్‌ను ఓడించి పుష్కరకాలం తర్వాత మళ్లీ ట్రోఫీని అందుకుంది. కివీస్ పోటీ ఇచ్చినా భారత్ విజయాన్ని మాత్రం ఆపలేకపోయింది. ఇండియాకు ఇది మూడో ఛాంపియన్స్ ట్రోఫీ టైటిల్. అంతకముందు 2013 లో ధోనీ కెప్టెన్సీలో ఛాంపియన్స్ ట్రోఫీ టైటిల్ గెలిచింది. 2002లో గంగూలీ కెప్టెన్సీలో శ్రీలంకతో పాటు సంయుక్త విజేతగా నిలిచింది.

# చాహల్ రూమర్డ్ గర్ల్ ఫ్రెండ్... ఏమీలేదంటూనే సైలెంట్ గా మొదలెట్టారా..?



**హైదరాబాద్ పెన్ పవర్:** ఛాంపియన్స్ ట్రోఫీ 2025 ఫైనల్ ఆదివారం దుబాయ్ లోని దుబాయ్ ఇంటెర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో జరిగిన విషయం తెలిసిందే. ఈ మ్యాచ్ లో భారత్ 4 వికెట్ల తేడాతో గెలిచి రికార్డులు సృష్టించింది.. అయితే ఈ మ్యాచ్ చూడటానికి యంగ్ క్రికెటర్ చాహల్ తోపాటు ఆర్జే మహవాష్ కూడా వచ్చింది. దీంతో వీరిద్దరూ పక్కపక్కనే కూర్చుని మ్యాచ్ చూస్తుండగా కెమెరాకి చిక్కారు.. దీంతో వీరిద్దరి గురించి పలు వార్తలు, ఫోటోలు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి.. దాంతో నెటిజన్లు ఆర్జే మహవాష్ గురించి ఇంటర్ నెట్ లో తెగ వెతుకుతున్నారు..ఆర్జే మహవాష్ 1996లో ఉత్తరప్రదేశ్‌లో జన్మించింది.. చదువులు పూర్తయిన తర్వాత రేడియో జాకీగా పని చేస్తూ కెరీర్ మొదలుపెట్టింది.. అలాగే సోషల్ మీడియాలో కంటెంట్ క్రియేటర్ గా, ఇన్ఫ్లు యెన్సర్ గా కూడా పని చేస్తోంది. ప్రస్తుతం ఈ అమ్మడికి సోషల్ మీడియాలో దాదాపుగా 1.8 మిలియన్ల మంది ఫాలోవర్స్ ఉన్నారు.. అయితే గతంలోకూడా మహవాష్ చాహల్ తో కలసి పలు సందర్భాల్లో కనిపించింది.దీంతో ఆ సమయంలో వీరిద్దరిమధ్య ఏదో ఉందంటూ లవ్, డేటింగ్, పెళ్లి అంటూ పుకార్లు వినిపించాయి. కానీ మహవాష్ మాత్రం తామిద్దరూ మంచి ఫ్రెండ్స్ అని తమ మధ్య ఎలాంటి లవ్ రిలేషన్ లేదని క్లారిటీ ఇచ్చింది. అలాగే వ్యూస్ కోసం, పాపులర్ కావడం కోసం తన పేర్లు వాడద్దని హెచ్చరించింది.. ఈ ఇన్సిడెంట్ తర్వాత మళ్ళీ ఇద్దరూ దుబాయ్ లో కనిపించడంతో రూమర్స్ మరింత ఒప్పందుకున్నాయి. మరి ఈసారి ఎలా స్పందిస్తారో చూడాలి..

ఈ విషయం ఇలా ఉండగా క్రికెటర్ చాహల్ ఇటీవలే తన భార్య ధనశ్రీ వర్మతో విడాకులు తీసుకున్నాడు. ఈ క్రమంలో తన మాజీ భార్యకి పెద్ద మొత్తంలో భరణం కూడా చెల్లించినట్లు పలు వార్తలు బలంగా వినిపించాయి. కానీ ధనశ్రీ వర్మ పేరెంట్స్ మాత్రం ఈ విడాకుల అనంతరం తమ కూతురికి ఎలాంటి భరణం రాలేదని దయచేసి తప్పుడు వార్తలు ప్రచారం చెయ్యొద్దని కోరారు.

# తెలుగు లోగిళ్లలో భాగ్యం నాటి నాయికల్లా!

తెలుగు అమ్మాయే అయినా ఓన్ చేసుకోవడానికి మాత్రం ఐశ్వర్యా రాజేష్ విషయంలో చాలా సమయం పట్టింది అన్నది వాస్తవం. -భా - అంటూ భాగ్యం ఒక్క డైలాగుతో తెలుగు అమ్మాయి పెర్ఫార్మెన్స్ అంటే ఇలా ఉంటుంది? అని నిరూపించింది. -సంక్రాంతికి వస్తున్నాం - చిత్రంలో విక్టరీ వెంకటేష్ కి భార్య పాత్రలో నటించిన ఐశ్వర్యా రాజేష్ కిప్పుడు తెలుగు ఆడియన్స్ నీరాజనాలు పడుతోన్న సంగతి తెలిసిందే.ఆమెకంటూ ప్రత్యేకమైన అభిమమానులు ఏర్పడ్డారు. ఫ్యామిలీ ఆడియన్స్ లో ఓ ప్రత్యేక నటిగా గొప్ప స్థానాన్ని సంపాదించింది. ఒకప్పుడు ఇలాంటి ఇల్లాలి పాత్రలు పోషించాలంటే? సౌందర్య, ఆమని, రమ్యకృష్ణ లాంటి నటులు మాత్రమే సరితూగేవారు. అప్పట్లో వాళ్ల నటనకు మాత్రమే అలాంటి ఆడియన్స్ ఉండేవారు. మళ్లీ చాలా కాలానికి అలాంటి అభిమానుల్ని ఐశ్వర్యా రాజేష్ ఒక్క సినిమాతో సంపాదించుకుంది. అయితే ఈ సక్సెస్ ఐశ్వర్యకు అంత తేలిగ్గా రాలేదు. తెలుగు అమ్మాయి అయినా ఐశ్వర్యకు తెలుగు వాళ్లు అవకాలివ్వలేదు. చిన్నప్పుడు రాజేంద్ర ప్రసాద్ నటించిన - రాంబంటు -లో చైల్డ్ ఆర్టిస్ట్ గా నటించింది. కానీ హీరోయిన్ గా మాత్రం కోలీవుడ్ అవకాశిలిచ్చింది. అక్కడ నిరూపించుకున్న తర్వాత టాలీవుడ్ లో ప్రయాణం మొదలు పెట్టింది. ఆరేళ్ల క్రితమే -కౌసల్య కృష్ణమూర్తి - సినిమాలో నటించింది.ఆ తర్వాత -మిస్ మ్యాచ్ -వరల్డ్ ఫేమస్ లవర్ - రిపబ్లిక్ -లాంటి చిత్రాల్లో నటించింది. ఇవేవి కూడా ఐశ్వర్యని టాలీవుడ్ లో బిజీ నటిగా మార్చలేకపోయాయి. దీంతో కోలీవుడ్ లో కొనసాగుతూనే ఇక్కడ ప్రయత్నాలు చేస్తోంది. ఈ క్రమంలో దర్శకుడు అనీల్ రావిపూడిలో ఆమె లో కొత్త యాంగిల్ చూసాడు. అలా -సంక్రాంతికి వస్తున్నాం - లో వెంకీ భార్య పాత్రకు అవకాశం వచ్చింది. ఈ సినిమా సక్సెస్ తో ఐశ్వర్యకు అవకాశాలు క్యూ కడుతున్నాయని సమాచారం.



సిజ్లింగ్ సోనాల్ యొక్క అద్భుతమైన చిత్రాలు





అమేజింగ్ అషు రెడ్డి ఎరుపు రంగులో మెరిసిపోయాడు: ఆమె అద్భుతమైన చిత్రాలను చూడండి!

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com